
ఆంధ్రసచిత్రవారపత్రిక

14-10-77
75 పైసలు




కదలండి, ఆనందాన్ని
ఆవిష్కరించుకోండి
పైనాపిల్, ఆరెంజ్, లైమ్,
స్ట్రాబెర్రీ మరియు మాంగో
లిక్కరులు...మరెన్నో
ఆనందము కలిగించే వాటి
విం ను కూడా
మిఠాయిలు మరియు టాఫీలు
ప్యారిస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్





ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]

శుక్రవారం : 14–10–'77
పింగళనామ సం. ఆశ్వయుజ శు. విదియ
సంపుటము 71　సంచిక 4

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాలచందా రు. 20–80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ'
నటి జయప్రద
(ఫోటో: వే. వి.)

తాజా కాలమ్

ఏడుకొండలవాడా...

రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తిరుపతికి వెళ్ళి, కానుకలు, మొక్కు చెల్లించుకున్న తర్వాత- ఆయన అమెరికా ఆరోగ్యయాత్ర సానుకూలమైంది.



ఆరోగ్యంగా ఉల్లాసంగా తిరిగి వచ్చినారు. ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయిగారు సెప్టెంబరు 22న తిరుమలలో- స్వామివారి అభిషేకాన్ని, నేత్ర దర్శనాన్ని తెల్లారగట్ల 2 గంటలనుండి 4 గంటల దాకా చూసి స్వామిని కొలుచుకున్నాడు- దేశాధినేతలైన యీ యిరువురు- ఏడుకొండలవాని సందర్శనార్థం రావడంమీద 'సెక్యులర్' వాదులు దుమారం లేవదీయక పోవడం మంచిది అని విజ్ఞుల భావన... 'కలరా తీవ్రంగా వుంది అనక వద్దురుగాని' అన్నా ప్రధానిగారు వినలేదు. స్వామిని దర్శించి మధుర మీనాక్షమ్మని చూడటానికి వెళ్ళారు... ఇదంటే జ్ఞాపకం వస్తోంది- లోగడ ఆంధ్ర ఎన్నికల పర్యటన మాజీ ప్రధాని శ్రీమతి గాంధీ తిరుపతి నుంచే ప్రారంభించారు. కాని ఆమెకు స్వామివారిని కొండ ఎక్కి చూడాలన్న "యాదస్తు" లేదు... ఒక యిల్లాలు బెజవాడ సభలో గొణుక్కుంది కూడా "ఎందుకమ్మా! తిరుపతిలో స్వామిని చూడకుండా వచ్చేశావు" అని-... అదిసరే రాష్ట్రపతి తిరిగి వచ్చేశారు- ఆ వేళకి మొరార్జీ ఢిల్లీలో లేరు !!

'నాకు భయంలేదు' ఇందిరమ్మ

మాజీ ప్రధాని ఇందిరాగాంధీని అరెస్టు చెయ్యాలా? వద్దా? అన్న తర్జన భర్జనలు- వ్యాఖ్యలు- వ్యాఖ్యానాలు కొనసాగుతూనే వున్నాయి ఆమె మాత్రం "నేను రాజకీయాలనుంచి విరమించను" అని శ్రీనగర్‌లో ప్రకటించింది.



ఆమెయు పిలో పర్యటించింది "ధరల" జెండా ప్రస్తుతం ఆమె ధ్వజం. 19 ధరలకివ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్నది - కాశ్మీర్‌కు ఎగిరి వెళ్ళింది. 'భయం' అన్నమాట నాకు తెలియదు - నేను దేశం వదిలి పారిపోను - నాకు ప్యాస్‌పోర్టు యిస్తే పారిపోతాననుకోడం పొరపాటు అని ఆమె చెప్పింది- ఆమె పార్టీలోనే ఆమెకున్న 'బలం' 'బలగం' యు పి. లో, కర్ణాటక రాష్ట్రంలో, ఆంధ్రాలో రోజు రోజుకూ పెరుగుతూండటంతో కాంగ్రెసులో చీలిక వస్తుందా? ఇందిరమ్మ వర్గంలో అతి మామ్మ వర్గం రాజీ పడుతుందా? అన్న సంశయం దగ్గరే పరిశీలకులు ఆగి యోచిస్తున్నారు- "పూలమ్మినచోట కట్టెలమ్మడం" ఇందిరమ్మకి కష్టంగా లేదు- సామెతలు కూడా యీమె మొండితనం ముందు సిలవ వంటున్నాయి !

[వీరాజీ]

నందిని సత్పతి 'గతి' ఏమి?

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి సి. యఫ్. డి. వ్యవస్థాపకులలో ముఖ్యురాలు - జనతా జాతీయ కార్యవర్గ సభ్యురాలు యిట్లా చెబుతూ పుల్లి ఏంటీ క్షయిమాక్సుకి వస్తే- సెప్టెంబర్ 17 వుదయం - విదేశాలనుంచి తిరిగివచ్చి యింట అడుగు పెట్టగానే అవినీతి నేరాలక్రింద అరెస్టయిన నందిని సత్పతిగారి పేరు వస్తుంది - పోలీసులు శ్రీమతి నందినిగారు 3 లక్షల రూపాయలకన్నా ఎక్కువే దొంగడబ్బు సంపాదించారు



"ముందు గతి ఏమి?"

ఆరోపిస్తున్న దేమిటంటే 1974కి 76కి మధ్య ఒక కంపెనీనుంచి 50 వేల రూపాయలు లంచం తీసుకున్నారు అధికార దుర్వినియోగం చేసి - నల్లధనాన్ని సంపాదించి 1974 ఎన్నికల్లో విపరీతంగా ఖర్చు చేశారు వగైరా ఆరోపణలు వున్నాయి! అయితే శ్రీమతి నందిని విదేశాలలో వుండగానే ముందుగానే జామీను యేర్పాటు కూడా యిక్కడ చేసి మరీ యీమెను పట్టుకుని తిరిగి వదిలి పెట్టారు - మొరార్జీ గారె మా యోచించి యోచించి ఒరిస్సా గవర్నమెంట్ యీమెని అరెస్టు చేయడానికి తన పెర్మిషను తీసుకోనక్కరలేదు అన్నారు. "బాబూజీ", "బహుగుణ" ఏమీ మాట్లాడలేదు- పైగా ఇందిరమ్మని అరెస్టు చేయమని అలా అరుస్తూనే వుండే శ్రీ రాజ్‌నారాయణ్ కూడా ఏ వ్యాఖ్యానం చేయలేదు చంద్రశేఖర్‌గారు "రాజకీయ కక్షతో అరెస్టు చేస్తే మాత్రం మంచిదికాద"న్నాడు... అంటే అర్థమైందిగా... నందినిగారికి దేశంలో తాను లేకుండా యిన్నమీద దాడి చేయడంమీద మరీ కోపం వచ్చింది! జనతా ఎం. పీ. లు చాలామందికి ఆమెని పార్టీనుంచి తొలగించితీరాలన్న పట్టుదల ఎక్కువైంది - యీలోగా శ్రీమతి నందిని, మాజీ ప్రధానమంత్రి 'భయం' లేని ఇందిరమ్మని 'భయం' లేకుండా వెళ్ళి కలుసుకుంది - దీంతో ఒరిస్సాలో శ్రీమతి నందినికి వున్న 'బలం' బలగం ఎంత అన్న అన్వేషణ జనతావారికి సహజంగానే అవసరమైంది ...

హాస్య వల్లరి

విఘ్నపతి ముఖచిత్రంతో, రాగబంధం సీరియల్ ప్రారంభంతో, హాస్యనటుల హాస్యవల్లరితో హాస్యనటులను గూర్చిన శ్రీనివాస్‌గారి అభిప్రాయాలతో వెలువడిన 23—9—77 నాటి జన్మదిన సంచిక అయిన మా పత్రిక నిజంగ కళవుట్టిపడిందనడంలో అతిశయోక్తి లేదు. ఎప్పటివలె మా పత్రిక చిరంజీవిగ వర్ధిల్లాలని ఆశిస్తున్నాను.

—డి. రమణ్‌రావ్, [విశాఖపట్నం]


* * *

23—9—1977 వినాయకుని ముఖచిత్రముతో వెలువడిన సంచిక చూడముచ్చటగా నున్నది. శాంతితీరం సీరియల్ మంచి ఉత్సాహంగా నడుస్తున్నది. రాగబంధం సీరియల్ మొదటిభాగంలోనే మమ్మల్ని ఎంతో ఆకర్షించినది. సామాన్యుని సణుగుడు శీర్షికలో హిందీని జాతీయం చేయండి — బాగుంది. సిరాజ్‌గారికి మా అభినందనలు.

ఎం.ఎస్.ఎస్.ప్రసాద్, [టి.బి.డాం కర్నాటక]

సమంజసమా??

23—9—77 ఆంధ్రపత్రిక లోని శ్రీనివాస్ గారి వ్యాసం రేలంగి నుంచి....... శీర్షిక



సమంజసంగాలేదు. వ్యాసంలోని విషయంలో ఎన్నో పొరపాట్లున్నాయి. ముఖ్యంగా కొన్నింటిని పేర్కొంటున్నాము. అనాటి మేటి హాస్యజంటలు రేలంగి—రమణారెడ్డి, రేలంగి—గిరిజలలో రమణారెడ్డి, గిరిజ శ్రీనివాస్ గారి దృష్టికి ఆనదా? వీరు హాస్యానికి చేకూర్చిన విశిష్టత ఆయనకు తెలీదా? చిన్నచిన్న హాస్యపాత్రలలో తమకుతామే సాటి అనిపించుకున్న బొడ్డపాటి, చదలవాడ, మోదుకూరిసత్యం ఆయనకు గుర్తుకు రాలేదా? అలాగే పేకేటి, నాగభూషణం గార్లను పేర్కొనకపోవడంలో ఆయన ఉద్దేశ్యం ఏమిటో? ఇప్పుడున్నవారిలో సున్నితమయిన హాస్యాన్ని అందిస్తూ తనకో ప్రత్యేకస్టైలిని ఏర్పరచుకున్న సాక్షిరంగారావ్ గారిని ఆయన మరచిపోయారా?

హాస్యరాజా గారు నేడందిస్తున్న హాస్యంస్థాయిని గురించి ఏలాటి విమర్శా చేయకపోవడం కూడ గమనించదగిన విషయం. అసలు సద్విమర్శకు తావివ్వక తనకిష్టమైన వారిని అగ్ర.... లుగా, పేర్కొంటూ పోవడం కూడా నటునాస్థాయి పడిపోవడానికి ఒక కారణం.

చివరిగా నాగేశ్వరరావ్ గారిని హాస్యనటులుగా పేర్కొని రామారావుగారిని వదిలేయడంలో అర్థం? ఎవరూ ఏమి అనుకోమంటే ఒకమాట. అసలు రామారావ్ గారిని మించిన హాస్యనటులెవరండీ తెలుగు సినీలోకంలో?

—వి.వి.బాలకృష్ణ,

వి.వి.చిత్రరేఖ, ఆర్. అమృత, [తిరుపతి]

వినాయక చవితి సంచిక

సెలయేరులా పుట్టి, జలపాతంలా విజృంభించి జీవనదిలా ప్రవహించి, శాఖోపశాఖలుగా విస్తరిల్లే మా అభిమాన ఆంధ్రసచిత్రవారపత్రిక వినాయక చవితి సంచికను చూసినతరువాత మా అభిమాన ఆంధ్రసచిత్రవారపత్రికకి ఈ ఉత్తరాన్ని రాయలేకుండా ఉండలే పోయాము.

అన్ని రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేయు పవిత్రదినం అయిన ఈ వినాయక చవితి

నాడే మా [మీ] పత్రిక పుట్టడం చాల గొప్ప విషయము.

మంగళదాయకం, శుభదాయకమైన ఈ పరమ పవిత్రరోజున ఆంధ్రసచిత్రవారపత్రిక పుట్టడము వేలాది పాఠకుల అభిమాన పత్రికగా కావడం మాకు చాల గర్వకారణంగా ఉంది.

ఈ సంవత్సరం వినాయకచవితి పండుగంతా వినాయక చవితిసంచిక లోనే కనిపించింది. నిజంగా హాస్యసంచికనిపించుకుంది. 23—9—77నాటి సంచిక.

నిండుపున్నమి చంద్రునివెన్నెల అనంతకోటి కాంతులతో వెలుగుతున్నట్లుగా వినాయకుడు ముఖచిత్రం వెలుగొందుచున్నాడు. ఈ ముఖచిత్రాన్ని ఎంతసేపు చూసినా ఇంకా చూడాలనే అనిపిస్తోంది. వినాయకుడు ముఖచిత్రం మాకన్నులకు మిరిమిట్లు గొలిపేలా వుంది. ఇంతచక్కని ముఖ, చిత్రాన్ని తన హస్తంనుండి తీర్చిదిద్దిన చిత్రకారుడు వేజండ్ల సత్యనారాయణరావు గారికి మా [మీ] పత్రికముఖంగా అభినందనలు తెల్పుకుంటున్నాము.

సినిమాశీర్షిక అంతా సుప్రసిద్ధ హాస్యనటుల రచనలతో నిండిఉండడం సంచికకో కొత్త అందం సంతరించుకుంది. మేమాసించే దానికన్నా మిన్నగా అందచందాలతో అలంకరించుకుని మా హస్తాలకు చేరిన మా [మీ] పత్రికకు అభినందనలు తెలుపుకుంటున్నాము.

—న్యాయపతి రమేష్‌బాబు, [బరంపురం]

అభినందనలు


వినాయకుడు ముఖచిత్రంతో వెలువడిన 23—9—77 నాటి [మీ] మా అభిమాన ఆంధ్రసచిత్రవారపత్రిక సన్నెంతగానో ఆకట్టుకుంది. చిత్రకారునికి నా ప్రత్యేక అభినందనలు. ప్రచురించిన జోకులు, కార్టూన్లు మా కుటుంబ సభ్యులందర్ని కడుపుబ్బ నవ్వించాయి. అదే [వినాయక చవితి] సంచికలో ఉత్తరాల శీర్షికలో ఇచ్ఛాపురం పాఠకులగు చిన్నతంబి, శంకర్‌రెడ్డి మరియు కర్నూలు పాఠకులగు ఆర్వేటిజగదీశ్‌గుప్త గార్ల విమర్శలేఖలను చదివిననేను వారిని అభినందించ లేకుండా ఉండలేకపోతున్నాను.

కె.కమలారెడ్డి, (బెర్హాంపూర్)

కథలు

23—9—77 నాటి పత్రికపై వున్న వినాయకుని చిత్రం చాలా బావుంది. ఏమిటంటే ఏమిచెప్పను కథ చిన్నదయినా ఎంతో బాగుంది. సినీనటుల సినిమాహాస్యవల్లరి ఎంతగానో నవ్వించింది.

బి. ప్రభాకర్ (నరసన్నపేట)



కాంగ్రెసు నిధుల కైంకర్యపు కుంభకోణం

కాంగ్రెసుపార్టీ నిధుల కైంకర్యం కుంభకోణంలో పేరుమోసిన పార్టీ పెద్దలను అరెస్టుచేయడం, ఈ సందర్భంలో వారి కార్యాలయాలపై దాడులు జరగడం— వీటిని గూర్చి ఆ పార్టీ వర్గాల్లో పెద్ద, పెద్ద కేకలు వినవస్తున్నాయి. వారంతా ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. రాజకీయ పక్షాలపై ఈ విధమైన దాడులవల్ల ప్రజాస్వామ్యమే మంటగలసి పోతూవున్నదని పెడబొబ్బలు పెడుతున్నారు. వీటి ఔచిత్యా— అనౌచిత్యాలను గూర్చి విచారించబోయే ముందు, ఆ కుంభకోణం వివరాలను పరిశీలించడం, అవసరం. కేంద్ర నేరపరిశోధకశాఖ, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. సి. శర్మ దాఖలు చేసిన ప్రాథమిక సమాచార నివేదిక ఈ సందర్భంలో ఏమిచెబుతూవున్నదో చూద్దాం.

1. శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా వున్న రోజుల్లో, ఆమె కార్యదర్శి శ్రీ ఆర్. కె. ధవన్, కేంద్రవాణిజ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎన్. కె. సింగ్ రాష్ట్రపతి సెక్రెటేరియట్‌లోనున్న శ్రీ కె. ఎన్. ధవన్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ సేథి మరి కొందరు ఏ ముఠాగాపోగై, వారి అధికార ప్రతిపత్తిని, యంత్రాంగాన్ని దుర్వినియోగపరిచి లంచగొండితనం, తదితర చట్ట విరుద్ధ పద్ధతులకు పాల్పడ్డారు.

2. శ్రీ ఆర్. కె. ధవన్, ప్రధానివద్ద పని చేస్తున్నరీత్యా, కాంగ్రెసు పార్టీ నిధులతగాడికందుబాటులో నుండడంతో, తన తండ్రి, సోదరుడు శ్రీ ఎం. ఆర్. ధవన్, కె. ఎన్. ధవన్‌లకు ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో ఆర్థిక సంబంధాలున్న వ్యాపార సంస్థల్లోకి నిధులను పెద్దమొత్తంలో తరలించడం జరిగింది. ఈ సంస్థల్లో పెక్కు శ్రీ ఆర్. కె. ధవన్ నడుపుతూవున్న బినామీ సంస్థలే.

3. ఈ రకంగా 1975—76, 1976—77 సంవత్సరాలలో శ్రీ ఆర్. కె. ధవన్ తరలించిన నిధులు :

[అ] అజంతా ట్రేడింగ్ కంపెనీ 2—13అన్సారీ రోడ్డు, ఢిల్లీ—రూ. 1,90,000.

[ఆ] అడవ్ (ప్రొడక్ట్స్), 75 సుందర్‌నగర్, ఢిల్లీ—రూ. 3,00,000.

[ఇ] నీరజ ఎంటర్ ప్రైజెస్ 17—ఎ 37, కరోల్‌బాగ్ ఢిల్లీ—రూ. 53,36,525.

[ఈ] యు. ఎస్. టెక్నికల్ ఫోటోలితోగ్రాఫ్స్ 10—1 బి. బిల్ మిల్ ఇండస్ట్రియల్ ఏరియా, కేంద్ర కార్యాలయం—4759—11, ప్రతాప్‌వీధి ఢిల్లీ—రూ 9,04,707.


[ఉ] ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్, 12వ అంతస్థు, హిందూస్థాన్‌టైమ్స్, కస్తూర్బామార్గ్, ఢిల్లీ—రూ. 5,00,000.

[ఊ] రోమికా ఎంటర్ ప్రైజెస్, 10 ఏషియా హౌస్, ఢిల్లీ—రూ. 63,09,147.

[ఋ] తేజాప్రెస్, 8—బి బహదూర్‌షా జఫర్ మార్గ్, ఢిల్లీ—రూ. 9,01,557.

[ౠ] అనిల్ ఏజన్సీస్ రూ. 2,75,144.

3. పార్లమెంట్ సభ్యుడైన శ్రీ యశ్‌పాల్ కపూర్ పండారావీధిలో 8—ఏ. బి. ఇంట్లో నివాసం. అధికార కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల ప్రచార సంఘం పేర బ్యాంకులో ఖాతానడుపుతూండేవాడు. అతగాడు శ్రీఆర్. కె. ధవన్‌తో మిలాఖతై ఆబ్యాంకు



‘‘అవ యశ్‌పాల్’’

ఖాతానుండి పెద్ద మొత్తాల్లో పైకాన్ని వారు, తదితరులు నడిపే వ్యాపార సంస్థలకు తరలించి, కాజేసారు. బి—46 కొత్తఢిల్లీ ఎక్స్‌టెన్షన్‌లో నడపబడే ఎల్లీడ్ ఎంటర్‌ప్రైజెస్ అటువంటి వాటిలో ఒకటి. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఖాతానడిపే మాజీ కేంద్రమంత్రి శ్రీ పి. సి. సేథీ మొత్తం మూడు కోట్ల రూపాయలను తీసుకొని, ఉత్తరోత్తరా ఎవరెవరికో సర్దినట్లుగా దొంగ లెక్కలు వ్రాశారు. ఆ మొత్తమంతా శ్రీ ఆర్. కె. ధవన్ యశ్‌పాల్ కపూర్ పి. సి. సేథి వారి దగ్గిరి అనుయాయుల డబ్బు జాగ్రత్త చేసే బినామీదార్ల చేతుల్లోకి పోయింది.

5. 1977 జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాలలో రూ 34 లక్షలు కొన్ని అచ్చు పనులకు వినియోగించినట్లు వ్రాశారు. అవన్నీ శ్రీయుతులు ఆర్. కె. ధవన్ యశపాల్‌కపూర్ వారి అనుయాయులు నడిపే ప్రెస్‌లకే యిచ్చారు. వాటిలో కొన్ని ప్రెస్‌లు వాస్తవానికి కనలు లేనేలేవు.

6. రిష్మైర్డ్ కెప్టెన్ శ్రీ సురేష్ వాహుదేవ శ్రీ ఆర్. కె. ధవన్‌కు దగ్గర అనుయాయి. నిధుల కైంకర్యంలో చేదోడు. యితడి నివాసం, డి—9 సౌత్ ఎక్స్‌టెన్షన్‌లో 1—8, కస్తూర్బా మార్గం, న్యూఢిల్లీలోని హిందూస్థాన్ టైమ్స్ హౌస్ 12వ అంతస్థులో వున్న ఫూల్ కూంబర్స్‌లో ఉద్యోగి. 1977 ఫిబ్రవరి 9వ కాంగ్రెస్ సావనీర్ కమిటీ నుండి రూ 5 లక్షలు ఈ సంస్థకు చెల్లించబడినట్లుగా చూపబడింది. అదే ప్రాంగణంలోనున్న ఇండియన్ ఫైబర్స్ అనే సంస్థతో కూడా శ్రీ వాసుదేవకు సంబంధమున్నది. ఇతగాడికి సౌత్ ఎక్స్‌టెన్షన్‌లో రెండు ఇళ్ళు ఉన్నాయి. ఆ యిండ్లలో ఢిల్లీ నగర పాలనాధికారులు ప్రధాని సెక్రటేరియట్, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు శ్రీ ఆర్. కె. ధవన్ చట్ట విరుద్ధ, లంచగొండి కార్యకలాపాలలో పాలుపంచుకొనే వారంతా సమావేశాలు జరిపి, కుంభకోణం నడిపేవారు.

7. 1976 ఆగస్టు, 77 మార్చిలమధ్య కాంగ్రెసు నిధుల నుండి రూ. 63 లక్షలు రోమికా ఎంటర్‌ప్రైజెస్‌కు జమకట్టినట్లుగా చూపారు. దాన్ని నడిపే శ్రీ కె.ఎల్.భాటియా రోమిక్యా ... ట్రావెల్స్‌ను కూడా నడుపుతారు. అంతేగాక నెం.1, కృష్ణామార్కెట్, ఢిల్లీ—19లో ఓ క్రోకరీ, కరెంటుసామానుల దుకాణం కూడా వున్నది. వాస్తవానికా దుకాణం కాంగ్రెస్ కాకస్‌కు చెందిన శ్రీయుతులు సంజయ్‌గాంధి, దేవకాంతబారువా, పి. సి. సేథి, వి.సి.శుక్లా, యశపాల్‌కపూర్, ఆర్.కె. ధవన్ వంటివారి రహస్య సమావేశ స్థలం. పార్లమెంటు వీధి కెనరాబ్యాంకులో శ్రీ భాటియా తన రోమికా ఎంటర్‌ప్రైజెస్ [ఎలక్ట్రికల్] పేర '77 జనవరిలో ఓ ఖాతా తెరిచాడు. దాన్లో ఓ ఆర్నెల్ల లోపల రూ. 1,04,00,000 — నిల్వ వేసాడు.

8. శ్రీ కె.ఎల్.ప్రెస్‌కు చెందిన ఎస్.యు.టెక్నికల్ ఫోటో లితో గ్రాఫర్స్‌కురూ. 9,04,704.00 ముట్టాయి. శ్రీ ప్రెస్ శ్రీ ఆర్.కె.ధవన్ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు చేదోడు. శ్రీ యశపాల్ కపూర్ అల్లుడయిన శ్రీ సుదీర్‌శరీన్ ఈ సంస్థకు దగ్గరవాడు. అతగాడు శ్రీ ఆర్.కె.ధవన్ అవినీతి కార్యకలాపాలకు తోడ్పడుతూ, తప్పుడు మార్గాల ద్వారా సంపాదించిన మొత్తాలను దాచుకొనడానికై పరదేశాల్లో కూడా తరచుగా పర్యటిస్తూంటాడు. శ్రీ సుదీర్‌శరీన్‌కు సంబంధమున్న కొన్ని సంస్థలు :

అ] శ్రీ సుధీర్ ఎంటర్‌ప్రైజెస్, 17—ఎ హిమాలయహౌస్, కస్తూర్బాగాంధిమార్గ్, ఢిల్లీ.

ఆ] ఇండియన్ సెంట్రల్ ప్రొడక్ట్స్, 16—2. మధురరోడ్డు, ఫరీదాబాద్.

ఇ] ఇన్స్ ఆటోలిమిటెడ్, హిమాలయహౌస్, కస్తూర్బాగాంధిమార్గ్, న్యూఢిల్లీ.

డాక్టరు యలమంచిలి శివాజీ

అతగాడి నివాసం : బి—28, మహారాణిబాగ్, ఢిల్లీ.

10. కేంద్రవాణిజ్యమంత్రి వద్ద ప్రత్యేక కార్యదర్శిగా పనిచేసే శ్రీ ఎస్.కె.సింగ్, శ్రీ ఆర్.కె.ధవన్ పెక్కు ప్రభుత్వ టావా—దేవీల్లో పెద్ద మొత్తాలను కైంకర్యం చేయడానికి పనికొచ్చినవాడు అటువంటి అవినీతి—లంచగొండి కార్యకలాపాలవల్ల తన వసర్లకువిుంచి, పెక్కురెట్లలో సంపదను కూడగట్టి, దాన్లోకొంత భాగాన్ని పరదేశాల్లో కూడా భద్రపర్చాడు.

11. శ్రీ ఆర్.కె.ధవన్ తండ్రి శ్రీయం.ఆర్.ధవన్, శ్రీ యశపాల కపూర్, సుదర్శరీన్, శ్రీ కె.ఎల్.ప్రాప్ తదితరులు శ్రీయుతులు ఆర్.కె.ధవన్, ఎస్.కె.సింగ్, కె.ఎల్.ధవన్, పి.సి.సేథిలను అధికారదుర్వినియోగానికి, అవినీతికీ, అక్రమ సంపాదనకు ప్రోద్బలపర్చారు. పెద్దమొత్తంలో కైంకర్యం కావించారు. పన్ను లెగ్గొట్టారు.

12. పై సత్యాలు భారతీయ శిక్షాస్మృతి 120–బి - సెక్షను 5[2], సెక్షను 5[1][డి], లంచగొండి నిరోధకచట్టం క్రింద సెక్షన్5 [2], 5[1][డి], 5[1][ఇ] క్రింద కేసు నమోదుచేసి, పరిశోధనలకు పూనుకోవటమైనది.

కొత్తఢిల్లీ—16కు చెందిన కేంద్ర పరిశోధన శాఖకు చెందిన పోలీసుసూపరింటెండెంట్ గతనెల 14న ఇచ్చిన నివేదిక.

''చేసుకున్నవారిక చేసుకున్నంత మహాదేవా...''

ఈ పై నివేదిక ఆధారంగా, పై పెత్తందార్లను గత స్వతంత్ర్యదినాన అరెస్టుచేయడం సబబో, కాదో పాఠకులే నిర్ణయించుకోగలరు. అత్యవసర పరిస్థితి కాలంలో ఎన్ని ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడి జరిగిందో, ఎన్నిటికి తాళాలు వేసి సీల్లుపడింది గుర్తు తెచ్చుకోవాలి. అంతేకాదు లక్షలాది మందిని నిర్బంధించి, నిర్బంధంలోనున్న డిటెన్యూల ఇళ్ళమీద సోదాజరిపించారో! వారి ఉత్తరప్రత్యుత్తరాల ఆధారంగా విషయాలను గ్రహించి, ఎంతటి హేళనికంగా ప్రవర్తించారో. ఈ రచయిత నిర్బంధంలో నున్న రోజుల్లో డిటెన్యూల ఇళ్లపై కొన్నిచోట్ల సోదాలు జరిపించింది, దొరతనం. కొందరు డిటెన్యూలు నడిపే ట్యుటోరియల్ కాలేజీలను మూసివేయించారు. ఈ రచయిత ఇంట్లోనున్న పార్టీ సాహిత్యాన్ని జాగ్రత్త పర్చమని ఇంటికి కబురుపంపే అవకాశం కూడా లేదు. ఉత్తరాలు సెన్సారు, వార్త ఇంటికి చేరదు సరికదా, సోదా మాత్రం ఖాయమని—ఏదో ఆస్పత్రిలోచేరి, ఆవార్త అలా—అలా ఇంటికి చేరవేసి, —ఆ కాగితాలను జాగ్రత్త చెయ్యవలసి వచ్చింది.

ఇవన్నీ ఇప్పుడు కేకలు పెడుతున్న కాంగ్రెసు పెత్తందార్లకు తెలియనివా: అందుకనే చేసుకొన్న వారికి చేసుకొన్నంత మహాదేవ! —అన్నారు. ●

షాలామని డైరీ

సింహగర్జనకు ప్రసవాలు !

పూనాలోని జింఖానా మైదానంలో వో సర్కసు కంపెనీ వారు విడిది చేశారట. వారి సర్కసు జంతువుల్లో ఆఫ్రికా అడవులలోంచి కొత్తగా పట్టి తెచ్చిన వో సింహం కూడా వున్నదట. ఆ సింహానికి పూనా నచ్చక,బోను అసలే నచ్చక రాత్రిళ్లు గర్జించ నారంభించిందట. ఈ సర్కసు గుడారానికూత వేటు దూరంలో వున్న వో ప్రసూతి ఆసుపత్రిలోని నిండు నెలల గర్భిణులు ఆ గర్జనకుగమున్న ప్రసవించేశారట. అలా ప్రసవించిన వారిలో వో పున్నతాధికారి భార్య వుండడంతో ఆ సర్కస్ మీద పోలీసులు కేసు నమోదు చేసుకుని తగిన చర్య తీసుకుంటామన్నారట

శాక్రిన్‌వల్ల కాన్సర్ !

పంచదారకు బదులు శాక్రిన్ వుపయోగించ రాదని అమెరికా ఆహారశాఖ అన్నదట. ఈ విధంగా చక్కెరకు బదులు శాక్రిన్ వుపయోగించడం వల్ల మూత్ర నాళములలో కాన్సరు రావడానికి అవకాశమున్నదని వారు అభిప్రాయపడ్డారట.

ఇరుగు పొరుగు ఆగ్రహం !

ఆదోనిలో వో మహా ఇల్లాలిని ఆమె భర్త, అత్తగారే గాక, బావగారు కూడా బాధలు పెట్టే వాడట. అప్పుడప్పుడా పీచుడుఆమెను కొట్టేవాడట కూడాను. రాన్రానూ ఆ బాధలు ఎక్కువయి ఆమె సహించినా, ఇరుగుపొరుగూ సహించలేనంత అయ్యాయట. ఒకనాడామె బావగారామెకు ఎర్రగా కాల్చిన ఇనుప చువ్వతో వాతలు పెట్టేసరికిహిది చూడలేక ఇరుగూ పొరుగూ ఆ బావగారిని పెడ రెక్కలు విరిచి కట్టి, మెడలో చెప్పుల దండవేసి చీపురుతో పంస్కరించి వీధుల వెంటవూరేగించారట.

భారీ యంత్రాలతో రు. 5 లక్షల క్యాంటీన్ !

బెంగుళూరు ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ వారు ఇటీవల క్రొత్తగాకట్టిన క్యాంటీనుకు అయిదు లక్షల రూపాయలు ఖర్చయినదట. పదివేల యార్డ్ల ఎనిమిది చతురస్ర అడుగుల విస్తీర్ణమున్నటువంటి. తొమ్మిది వందల మంది ఒకేసారి కూర్చుని భోజనం చేయవచ్చునట. వలకై నిమిషాలలో మూటయార్డ్ల కిలోల బియ్యాన్ని వుడికించి అన్నం చేసే ఆవిరి పరికరాలున్నాయట.అంతే గాక పన్నెండు వందల లీటర్ల సాంబారు, రసం, పదమూడువేల కప్పుల కాఫీ, తొమ్మిదివేల కప్పుల టీ ఒకేసారి తయారయ్యే, చిటికెలో తయారయ్యే అధునాతన సరంజామా, యంత్రాంగం వుందట. ప్రతి 7 నిముషాలకు రెండొందల యార్డ్లఆరు ఇడ్లీలు తయారవుతాయట. ఈ వంటశాలలో 225 మంది పని చేస్తున్నారట.

ట్రాక్టర్లకు టెలివిజన్ !

అమెరికాలోని వ్యవసాయదారులు ఇటీవల తమ ట్రాక్టర్లకు టెలివిజను సెట్లు పెట్టించుకుంటున్నారట. ●



రేపటిభయం

వాణిశ్రీ



ఇంట్లోకి అడుగు పెట్టబోయిన వాడల్లా వరండాలోనే ఆగిపోయాడు. లోపల నుంచి మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి. చెవులు రిక్కించి వినసాగాడు కృష్ణారావు.

"ఏవండోయ్."

"ఏమిటే."

"బియ్యం ఎక్కడ తెచ్చారు ?"

"సూపర్ బజార్లో."

"మీ తెలివి తెల్లారినట్లే వుంది. బియ్యం సూపర్ బజార్లో తెస్తారా ఎవరైనా ?"

"ఏం జరిగిందే ?"

"నా బొంద జరిగింది. సగానికి సగం నూకలు. మట్టిగడ్డలూ మన్నూ మశానం. బొత్తిగా పాలిష్‌లేదు. అన్నం వుడుకుతుంటే ఒకటే వాసన, ఎన్నేళ్ళ గోడౌన్లో నిలవున్నాయోగాని."

"పాత బియ్యం లేవే."

"రుచీ పచీ లేవు ముదనష్టపు బియ్యం. తీసికెళ్ళి వాళ్ళ ముఖాన కొట్టండి."

"వాళ్ళు వాపస్ తీసుకోరే."

"అయితే నెల్లాళ్ళూ ఈ కంపు బియ్యం తినాల్సిందే నన్నమాట."

"ఎలాగో సర్దుకో."

"ఏవండోయ్."

"ఏమిటే ?"

"కిష్టిగాడికి వుత్తరం ముక్క రాశారూ ?"

"ఆఁ. ఆఁ..."

"ఆఁ. ఆ. అనడమేనా. నిజంగా రాశారా ?"

"అబ్బ రాశానే బాబూ. నా మాట నమ్మి చావవేం ?"

"మరి రాస్తే వాడింకా రాలేదేం ? రేపేగదా పండగ"

"ఏమో? ఎందుకు రాలేదో? ఆఫీసులో సెలవుగాని ఇవ్వలేదేమో ?"

"అడ్రసు సరిగా రాశారా."

"అబ్బబ్బ ఏమిటే నీ గొడవ. ఆఖరికి అడ్రసు రాయడంగూడా రాదని తేల్చేశావన్న మాట. నెలకు ఎనిమిదొందలు ఇచ్చి గవర్నమెంటు వాళ్ళు అడ్రసు రాయడం రాని వాడిని పెట్టుకున్నారన్న మాట. నీ మొగుణ్ణిగదా అనీ మరీ అంత తీసి పారెయ్యకు."

"వూఁ... అంత తెలివి తేటలుండబట్టే ఇంత వైభోగంగా వెలిగిపోతోంది ఇల్లు. ప్రక్క వీధిలో సుబ్బారావు మీ ఆఫీసులోనేగా పని చేసేది. ఏభైవేలు పారేసి డాక్టర్ని అల్లుడిగా తెచ్చుకున్నాడు."

"అబ్బ చాల్లేవే నీ గొడవ. ఆ సుబ్బారావులా సంపాదించడం నావల్ల కాదు,"

"అది చేతనైతే నేను ఇట్లా ఎందుకుంటానూ ? ఒక్కగానొక్క పిల్ల పెద్దమనిషై ఆరేళ్ళు దాటిపోతున్నా, అది పందెపు గుర్రంలా ఎదిగిపోతున్నా పెళ్ళి మాటెత్తుతున్నారూ ?—అవ్వ చెప్పుకుంటే సిగ్గుచేటు."

"నువ్వేగదే మా కిష్టిగాడు ... మా కిష్టిగాడికివ్వాలని ఎగిరి పడుతున్నావు. పరాయి సంబంధాలు చూస్తే నువ్వు వురేసుకుంటానని ఏడుపులూ పెడబొబ్బలూ మొదలుపెట్టే దానివికాదూ."

"చాల్లెండి మీ నిర్వాకం. ఎవరైనా వింటే నవ్విపోతారు, తమ్ముడ్ని అల్లుడు చేసుకోవాలని ఎవరికుండదు గనక."

"మరింక ఆ సాధింపు ఎందుకేం?"

"ఏవండోయ్ !"

"మళ్లీ ఏమొచ్చిందే! నన్ను కాస్త పేపరుగూడా చదువుకోనివ్వవా ఏం? ఇంటి కంటే ఆఫీసే సుఖంగా వుంది నా ప్రాణానికి."

"వుంటుంది ... వుంటుంది. ఆ సైపిస్టు టక్కులాడి ఎదురుగా కూర్చుని టక్కు... టక్కు... లాడిస్తుంటే మీరు దేభ్యంమొఖం వేసుకుని చూస్తుంటే సుఖంగా వుండదూ!... అవ్వ పెళ్లిగాని పిల్లని ఇంట్లో..."

"ఛీ... ఛీ... ఏమిటే నీ అర్థం పర్థం లేని వాగుడు."

"వున్న మాటంటే... అంత వులుకెందుకూ? నాకు తెలియదా మీ ఆఫీసు భాగోతం. అన్నట్టు రేపు ఆఫీసుకెళ్లేటప్పుడు మొన్న తెచ్చిన చీర వాపస్ ఇచ్చెయ్యండి."

"ఏం?"

"అమ్మాయికి నచ్చలేదంట."

"అదేమిటే మొన్నెప్పుడో కట్టుకుందిగా?"

"కట్టుకుంటే కట్టుకుందిలే. కాసేపు కట్టుకుంటే అరిగిపోయ్యిందా కరిగిపొయ్యిందా. దాని స్నేహితురాలెవరో బాగా లేదని అన్నదట."

"అందుకని కట్టుకున్న చీర వాపస్ ఇవ్వనా? తెచ్చి పది రోజులైతే వాళ్లిప్పుడు తీసుకుంటారా?"

"ఏం? ఎందుకు తీసుకోర్లూ? డబ్బులు వూరకే రాలా."

"అదిగాదే. కట్టుకున్న చీరని ఆ కొట్టువాళ్లు గుర్తుపడితే."

"వాడి బొంద గుర్తుపడతాడు? అమ్మాయి శుభ్రంగా ఇస్త్రీ చేసిందిగా?"


"హరి దేవుడా?... నేనేం పాపం చేశానని ఈ జన్మలో ఈ రాక్షసిని కట్టబెట్టావు?"

"ఏమిటండీ మీ గొణుగుడు?"

"ఏం లేదులేవే?... పెద్దగాడిద ఇంకా బడినుంచి రాలేదా?"

"వాడెక్కడ పెత్తనాలు చేస్తున్నాడో. వాడికి అన్నీ మీ తమ్ముడి బుద్ధులేనండీ. ఎప్పుడూ బలాదూర్ తిరుగుతుంటాడు. ఖర్మ... వంశాని కొకడైనా ఇటువంటి వాళ్లు పుడుతుంటారు..."

"ఇప్పుడు వంశానికేమొచ్చిందే? కాఫీ



ఏమైనా ఇస్తావా లేదా?"

"అయ్యో రామా! మీకింకా కాఫీ ఇవ్వనే లేదా? నా మతి మండిపోనూ. వుండండి పొద్దుటి కాఫీ మిగిలి పోయాయి వెచ్చబెట్టి ఇస్తాను."

"... ... ..."

"ఎవరక్కడా?... ఆ... నువ్వంటరా! ఎంతసేపైంది వచ్చి... ఏవండోయ్!... మా తమ్ముడు వచ్చాడండీ!. ఏరా మీ బావ రాసిన వుత్తరం అందిందా?"

"ఆ...అందింది అక్కా!"

"ఏమిటోయ్. అక్కడే నిల్చున్నావ్?"

"ఏం లేదు. మీరేదో మాట్లాడు

ఏమిటి పాడేది?

ఏమిటి పాడేది — నేనెన్నని పాడేది
పూవునైతే పదముల వ్రాలి
తీవెనైతే అల్లుకుపోయి
ఏదీకాక ఏమీరాక
నవ్వునైతే పెదవులపైని
నావనైతే నదములపైని
ఏదీకాక దారే కానక
పసిడినైతే కొలిమిని కాలి
పగడమైతే పసిడినిచేరి
ఏదీకాక ఏదీ తేలక
మంచులాగ కరిగిపోయి
అడివిగాచిన వెన్నెలనై — ఈ
మూగవోయిన గొంతుకతో
ఏమిటి పాడేది? నేనెన్నని పాడేది.

— స నా రా

కుంటుంటే, వింటున్నా."

"అమ్మాయ్!... చిట్టీ... మావయ్య వచ్చాడే కాళ్ళకు నీళ్ళివ్వు."

* * *

"ఏవోయ్! శ్రావణ మాసంలో ముహూర్తం పెట్టించ మంటావా?... హోటల్ కూడు ఎన్నాళ్ళు తింటావు?"

"ఆ మాట వాడిని అడగాలటండీ! మీదంతా మరీ విడ్డూరం కాకపోతేనూ! వాడికి ఎవరున్నారూ! పెద్దదిక్కు మీరేగా."

"నేను వెళ్ళి లెటర్ రాస్తాగా."

* * *

మహారాజశ్రీ బావగారికి నమస్కారం—

నేను మీఇంటికి రాక పూర్వం పెళ్ళి చేసుకోవాలని అభిప్రాయం వుండేది. కాని మొన్నపండగకి వచ్చి మీఇంట్లో నాలుగు రోజులు వుండి మీ దాంపత్యం చూశాక నాకు పెళ్లి వైరాగ్యం కలిగింది. పెళ్ళిచేసుకోకుండా బ్రహ్మచారిగా వుంటేనే సుఖంగా వుంటుంది. మా అమ్మ నోట్లో మంచి పూడి పడింది మాఅక్కయ్యా. మా అమ్మ గయ్యాళి తనం భరించలేక మా నాన్న సన్యాసుల్లో కలసిపోయి కాశీలో చచిపోయిన సంగతి అందరికీ తెలిసిందే గదా! ఇక మాఅక్కయ్యా పోలికలు మీ అమ్మాయికి వచ్చి వుంటే నా గతేంకాను? సన్యాసం పుచ్చుకోవడం నా కిష్టంలేదు. నామీద ఆశ పెట్టుకోకండి మీ అమ్మాయికి వేరే సంబంధం చూసుకోండి.

ఇట్లు
మీ బావమరది
కృష్ణారావు.

సీరియల్

శాంతి తీరం



చక్కిలం. విజయలక్ష్మి

మాధవి ఎందుకో రెండు రోజులుగా ఇటు కేసిరాలేదు. ఈవారంరోజుల్లో కుమార్ నవల కొంతవరకు ముందుకు సాగింది. దాన్ని చూపుదామంటే మాధవి రావటంలేదు. అదీగాక కుమార్ వూరికి వెళ్ళే వుద్దేశంలో కూడా వున్నాడు. ఒక్కవిషయం ఆలోచించి బయలుదేరాడు.

తలంటు కుందేమో, విరబోసుకున్న కురులతో కాంపౌండులోని మొక్కల మధ్య కుర్చీ వేసుకు కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటోంది మాధవి.

సన్నటి సరిగంచు నీలినేత చీరెలో మబ్బులమధ్య మెరుపు తీగెలా వుంది. మరుక్షణం ఆ మెరుపు మాయ మౌవుతుందేమో అన్నంత ఆతృతగా ముగ్ధుడై చూశాడు కుమార్. మరుక్షణం మాధవి తలఎత్తి చూడనే చూసింది. మధురంగా నవ్వుతూ "రండి" అంటూ లేచి వెళ్ళి వరండాలోని మరో కుర్చీ తెచ్చి వేసింది.

పొడిపొడిగా అందమైన వంపులతో నీలి రంగు లీనుతూ ముఖానికి వింత శోభ నిస్తోంది ఒత్తైన జుట్టు! నీలి అలలమధ్య

(గత సంచిక తరువాయి)

వయ్యారంగా తేలియాడుతూన్న తెల్లకలువలా ముఖం!! కలువ పూవు నలంకరించుకున్న పొడవైన శంఖంలా మెడ!!!

ఒక్క క్షణం సభ్యత మరచి చూశాడు కుమార్.

"ఉండండి. వస్తాను" అంటూ పూలతీగెలా లోపలికి నడిచింది మాధవి వెనుక పెద్ద తుమ్మెదల గుంపు. ఏమి వేణీభరం!

టీ కప్పులతో వచ్చింది మాధవి. ఈసారి ఆమె జుట్టంతా నడి వీపుమీద ముడిలో దాచుకుంది.

టీ కప్పు అందుకుంటూ నవ్వాడు కుమార్.

"పనిష్మెంట్‌లా అనుకుంటున్నారా?" అంది మాధవి నవ్వుతూ.

"కొన్ని పనిష్మెంట్స్ తీయగా వుంటాయి"

"బాగుంది! టీ తియ్యగా వుండక చేదుగా వుంటుందా?"

"అఫ్‌కోర్స్..."

నవ్వుకుంది మాధవి.

జరిగినకథ 7: గమ్యం తెలియకుండా ప్రయాణిస్తూ రైల్లో తారసిల్లిన మాధవిని తనతోపాటు తీసుకొస్తాడు శ్రీనాధ్. మాధవి, శ్రీనాధ్ భార్య వసంత స్నేహితులు. పెళ్ళి కాకుండానే గర్భవతయిన మాధవి వసంత ఇంట్లోనే వుండిపోతుంది. బిడ్డనుకన్న మాధవి కాలక్షేపంకోసం అంటూ పట్టుపట్టి వుద్యోగంలో చేరుతుంది. వేరే ఇల్లు తీసుకుని వెళ్ళిపోతుంది మాధవి. వసంత పట్టుదలమీద తన జీవితంలో చీకటిని వదలిపోయిన సంఘటనలను గురించి చెప్పటం ప్రారంభిస్తుంది మాధవి. బి. యి. చదువుతున్న నరేంద్రతో పరిచయమవౌతుంది మాధవికి. నరేంద్రకు ప్రేమభిక్ష పెడుతుంది మాధవి. మాధవి నరేంద్రలు రిజిష్టర్ మ్యారేజ్ చేసుకుంటారు. స్నేహితుడి పెళ్ళికంటూవెళ్ళిన నరేంద్ర జీప్ ప్రమాదంలో మరణిస్తాడు ... ... శ్రీనాధ్ మేనత్తకొడుకు కుమార్ వస్తాడు. మాధవి విధవ అని తెలిసి బాధపడ్డాడు కుమార్.

"నవల పూర్తి చేశారా?"

"ఇంకాలేదు. దాదాపు పూర్తి అయినట్టే అనుకోండి. అవసరమైన విషయాలన్నీ తెలుసుకున్నాను. ఆఁ, మీరేమిటి రెండ్రోజులుగా కనిపించడమే మానేశారు?"

"పేపర్లు దిద్దుతూ వుండిపోయాను. ఈరోజు రావాలనే అనుకున్నాను"

"మీరు రాకపోతే వసంత ముఖం చిన్నబోతుంది."

"పిచ్చిది" నవ్వింది మాధవి.

"నవ్వుతున్నారా! మీ కోసం పిచ్చివాళ్ళైన వాళ్ళను చూసి మీరు నిలా నవ్వగలరు!?"

"అనవసరంగా పిచ్చి పెంచుకునేవాళ్ళను చూసి నవ్వక ఏడవమన్నారా?"

"ప్రేమ 'పిచ్చి' అవుతుందా?"

"ముదిరితే... మరేమవుతుంది?" ఎదురు ప్రశ్నించింది మాధవి, నవ్వుతూ.

ఎందుకో కుమార్ ముఖం చిన్నబోయింది. కొన్ని క్షణాల వరకూ ఎటో చూస్తూ మౌనంగా వుండిపోయాడు.

అతని మౌనం చూసి అలా అన్నందుకు బాధపడింది మాధవి.

"తమాషా కంటే అంత ఫీలవుతున్నారే" అంది.

"అబ్బే" అన్నాడు నవ్వు తెచ్చుకుంటూ

"మీకు చెప్పలేదు కదూ? నేను వూరికి వెళ్ళిపోవాలనుకుంటున్నాను." అన్నాడు కాసేపు మౌనం తర్వాత.

"అదేం అప్పుడేనా? మీ నవల యింకా పూర్తి కాలేదుగా?"

"పూర్తి అయినట్టే, ఇక ముగింపు మాత్రం మిగిలివుంది. ముగింపు కూడా పూర్తిచేసే వెళ్ళామని వుంది. కానీ అమ్మా నాన్నా రమ్మంటూ ఉత్తరాలు రాస్తున్నారు వాళ్ళదో గొడవ. అయినా సీమంతం అయ్యాక వెళ్ళమని వసంత చెబుతోంది"

ఏమీ అనలేదు మాధవి,

ఏమిటన్నట్లు చూసింది.

"వివాహ విషయంలో నాఅభిప్రాయాలు మీకు తెలుసుగదా?"

తెల్లబోయి చూసింది మాధవి.

"నాఅభిప్రాయాలమీద మీఅభిప్రాయాలు నాకు తెలుసు. వసంత చెప్పింది. మీమాత్రమైనా ఆ విషయంలో నన్నెవరూ అర్థం చేసుకోలేదు." బాధగా అన్నాడు కుమార్.



క్రొత్తది!
అమృతాంజన్
లిమిటెడ్‌వారి
విశిష్టమైన
ఆముదము
శుద్ధిచేసినది.
వాసనలేనిది.
అమృతాంజన్ ఆముదము
సుప్రసిద్ధ అమృతాంజన్ కంపెనీ వారి
మరో విశిష్టమైన ఉత్పత్తి.
అమృతాంజన్ ఆముదము
AMRUTANJAN
LTD'S
SPECIAL GRADE
CASTOR
OIL
SUPERIOR
PURE REFINED
AND ODOURLESS
NET CONT. 200 ML LOT No.
Manufactured by
AMRUTANJAN LTD.
UPPAL — HYDERABAD
MADE IN INDIA
మూడు
సైజులలో
లభిస్తుంది:
50 మిలి
100 మిలి
200 మిలి
OBM 3270 TG

శాంతితీరం

"ఒకరికి ఎంతో విలువైన విషయం మరొకరికి నవ్వులాటగా వుండడం సహజమే ఇందులో బాధపడవలసిందేమీ లేదు" అంది మాధవి.

"నిజమే. కేవలం నవ్వులాటగా వుంటే మనం లెక్కచేయక్కర్లేదు. కానీ బాధ పడ్తూంటే చూడటం కష్టంగా వుంటుంది."

"మీ అభిప్రాయాలు ఎవరినబ్బా అంతగా బాధించేది!? కొంపదీసి ఎవర్నైనాఅమ్మాయి మిమ్మల్ని...?" పూర్తి చేయకుండానే నవ్వింది మాధవి.

కుమార్ కూడా నవ్వుతూ "అదేం లేదు లెండి. నా పెళ్లికోసం మా వాళ్ళు మహ తొందర పడ్తున్నారు. నా అభిప్రాయాలు, ఆశలు వాళ్ళనే బాధించేది" అన్నాడు.

"వాళ్ళ బాధనుచూసి మీరు సహించ లేకుంటే వాళ్ళ సంతోషం కోసం మీ పట్టు దలను త్యాగమైనా చేయాలి. లేదా మీ అభిప్రాయాలు నిలబెట్టుకోవాలంటే వాళ్ళ బాధకు లెక్కచేయనట్టుండి పోవాలి, ఇంత కంటే మరో మార్గం ఏమీ లేదు కదా?" అన్నది మాధవి.

"కావచ్చు. కానీ రెండూ కష్టమే అడ కత్తెరలో పోక చెక్కలా వుంది నా పని. మనసు చంపుకుని ఎవరినో పెళ్ళాడలేను. ఒక్కగా నొక్క కొడుకునై వాళ్ళను సంతోషపెట్టవలసిందిపోయి బాధ పెట్టనూ లేను."

"నన్ను ఒక్కటి చెప్పమన్నారా?"

"తప్పకుండా" ఆసక్తిగా అన్నాడు కుమార్.

"ఒక మనిషిని ప్రేమిస్తే, వారికోసం హృదయాన్నీ, జీవితాన్నిపణంగా పెడ్తే అర్థముంది. ప్రేమ రాహిత్యంతో మనుగడ సాగించటం కష్టసాధ్యమన్నది అందరికీ తెలుసు. కానీ రూపమైనా లేని వూహా మూర్తికోసం వ్యర్థమైన నిరీక్షణ ఏం ప్రయోజనాన్ని సాధిస్తుంది? కనీసం మీ కైనా తృప్తిగా వుంటుందంటే నేనునమ్మ లేను. అలాంటప్పుడు వృద్ధులైన తల్లి దండ్రులను కష్టపెట్టడమెందుకు? మీరు వూహించుకుంటూన్న రూపం కాకపోయినా కనీసం ఆ దరిదాపుల్లో వున్న యువతులు



దొరక్కపోరు. అలాంటి మీకు నచ్చిన ఒక యువతితో మీరు తృప్తి పడగలిగితే మీకూ వాళ్ళకూ అందరికీ బాగుంటుంది.''

''మీరు చెప్పింది బాగానే వుంది. కానీ అలాంటి యువతి తారసపడినా నన్ను ఇష్టపడాలి కదా!''

''ఎందు కిష్టపడదు?''

''ఏమో! మరోసారి నా అదృష్టాన్ని లాటరీ వేయవలసి వుంటుంది''

''మీరు అనవసరంగా భయపడుతున్నారేమో. అలాంటి యువతి మీకు తారసపడి వుంటే అడిగి చూడండి మీతో ఏ మాత్రం పరిచయమున్నా అంగీకరిస్తుందనే నా నమ్మకం.'' కుమార్ మాధవి కళ్ళలోకి లోతుగా చూస్తూ అన్నాడు 'ప్రయత్నిస్తాను'

*　　*　　*

వసూ!

అనుకోకుండా ఎక్స్‌కర్షన్ వెళ్ళవలసి వచ్చింది. నీ సీమంతానికి వుండలేకపోతున్నందుకు చాలా బాధగా వుంది. కానీ పరిస్థితి అలాంటిది. నేను తిరిగి వచ్చేసరికి దాదాపు వారం రోజులు కావచ్చు. నీవు వూరికి వెళ్ళడం జరిగితే త్వరగా వచ్చేందుకు ప్రయత్నించు. ఆరోగ్యం జాగ్రత్త. దగ్గర అన్నయ్యకూడా వుండరుమరి.

బాబునుకూడా వెంట తీసికెళ్తున్నాను.

నీ

మధు.

లక్ష్మి తెచ్చియిచ్చిన ఉత్తరం చదివి నిట్టూర్చింది వసంత. తనకు తెలుసు. మాధవి కావాలని వెళ్ళిపోయింది. సరిగ్గా ఇప్పుడే ఎక్స్‌కర్షన్ ప్రోగ్రాం వుండడం కాకతాళీయమే అయినా మాధవి మాత్రం కావాలనే పోయింది. మాధవి అనుకుని వుంటే తప్పక మానుకోగలిగేది. అయినా వాళ్ళనుండి ఎన్నాళ్ళీ దాగుడుమూతలు? బయట పడిననాడు, దగ్గర వుంచుకుని కూడా నాటక మాడినందుకు మాధవి తల్లి

దం(డులు తనను నిందించరా ? అయినా నిందలకు తను వెరవదు. మాధవి సంతోషం కోసం, మాధవి మనశ్శాంతికోసం తానెన్ని నిందలైనా భరిస్తుంది. కానీ ఇందులో ఏం సుఖం వుంది ? ఏం శాంతి వుంది ? అయినవాళ్ళనుండీ, ఆత్మీయుల నుండీ, వారి వాత్సల్య సానుభూతుల నుండీ దూరంగా ... ఏముందీ బ్రతుకులో ? మాధవి సామీప్యం తనకు అంతులేని ఆనందాన్నే కల్గించినా ఆమె మంచి గురించిన ఆలోచనల్లో మాధవి తనవాళ్ళ దగ్గరకు వెళ్ళడమే మంచిదనిపిస్తుంది. మాధవికోసం కాకపోయినా కనీసం బాబుకోసమైనా మాధవి తనవాళ్ళను కలుసుకోవాలి. ఆ పసివాడి భవిష్యత్తేమవుతుంది. ఇక్కడే వుండిపోతే ? ఆస్తిపాస్తులూ, ఆత్మీయుల ఆదరణా వాడికి అవసరమే కదా? అంతమంది బంధువర్గాన్ని వుంచుకుని కూడా ఎవరూ లేని అనాథల్లా ఎందుకీ అజ్ఞాత జీవితం ? నరేంద్రను కోల్పోయిన వైరాగ్యంలో, విరక్తిలో మాధవి కేమీ అక్కర్లే కపోవచ్చు. కానీ నూరేళ్ళ జీవితమూ, కొండంత భవిష్యత్తూ ముందున్న బాబుకు అన్నీ అవసరమే. అయినా మాధవి వయసు మాత్రం ఎంతని? మనవణ్ణి పోగొట్టుకున్నా మనవడి కుమారుణ్ణి, తమ వంశాంకురాన్ని చూస్తే నరేంద్ర తాతగారు ఎంత సంతోషిస్తారు ! వాళ్ళ వంశ రత్నాన్ని వాళ్ళ కప్పగించడం మాధవి బాధ్యత కాదా ? కానీ మాధవి ఏమీ చెవినివేసుకోదు. ఈ విషయాలన్నీ తానెంతో వరకు చెప్పి చూసింది; చిరాకు పడింది; ప్రాధేయపడింది. ఒక్క మాటగా "నాకూ తెలుసు" అంటుంది మాధవి. అంతే.

ఆలోచనల్లో మునిగిన వసంత తల్లి గొంతు వినిపించటంతో తాత్కాలికంగా బాధను మరచిపోయి లేచి వచ్చింది.

17

సీమంతమైతే ఏదో తప్పనిసరి అన్నట్లు జరిగిపోయింది గానీ వూరికి వెళ్ళట మన్నది వసంతకూ, శ్రీనాథ్‌కూ కూడా ఇష్టంలేక పోవడంతో వసంత తల్లి బాధ పడుతూనే వెళ్ళిపోయింది.

తొమ్మిదోనాడు మధ్యాహ్నానికి మాధవి తిరిగి వచ్చింది. వసంత వూరు వెళ్ళి వుంటుందని తెలుసు. అయినా వోసారి శ్రీనాథ్‌ను చూసివద్దామని కాసేపు రెస్టు తీసుకుని, స్నానంచేసి బయలుదేరింది.

వరండాలోనే లక్ష్మి ఎదురు పడింది. మాధవిని చూసి సంతోషంగా నవ్వుతూ "ఎప్పుడొచ్చారమ్మగారూ ?" అంది.

"మధ్యాహ్నం"

"ఏదీ, బుల్లి అబ్బాయి గార్ని లా ఇవ్వండి." అంటూ బాబును అందుకుని ముద్దు చేయసాగింది.

"వసంత వూరికి ఎప్పుడు వెళ్ళింది ?"

"లేదండమ్మగారూ. అయ్యగారు ససేమిరా అన్నారు. పైనున్నారు ఎళ్ళండి" అంది లక్ష్మి.

మాధవి సంతోషంగా మేడమెట్లవైపు పరుగులు తీసింది.

"నీకు మతిగాని పోలేదు కదా! మాధవి విధవ. ఒక బిడ్డకూడా వున్నాడు. ఇంటా వంటాలేని అప్రాచ్యపు పనులుచేసి ఇంటి గౌరవం రచ్చకీడ్చకు" కోపంగా అంటోంది. వసంత.

మాధవి దిగ్భ్రమ చెందింది. ఎలా మాట్లాడుతోంది వసంత.

"ఏం? విధవ మనిషి కాదా? ఆమెకు మనసుండదా? నీవు ఇంట్లో వుంచుకుని అన్ని పరిచర్యలూ చేసేందుకులేని అభ్యంతరం నేను పెళ్ళి చేసుకుంటానంటే వుంటుందా? అయినా నీ స్నేహాన్నే చెప్పాలిలే చెప్పకచెప్పక. ప్రాణ స్నేహితురాలనైనా చూడకుండా విధవ అనీ, వెలివేయ తగ్గదనీ నీచంగా మాట్లాడు తున్నావు" వెటకారంగా అన్నాడు కుమార్.

వింటూన్న మాధవి స్థాణువైంది.

కుమార్... తనను... పెళ్ళి...!!!

"స్నేహితురాలైనంత మాత్రాన విధవ ముత్తయిదువవుతుందా? లోకంలో ఇంత మంది ఆడపిల్లలుండగా నీకు ఆ..."

"వసంతా! ఇక నీవు మాట్లాడకు. లోకంలో ఎంతోమంది వుండవచ్చు. కానీ అందరూ మాధవి అవుతారా? మాధవి ఎంత సౌందర్యవతి! ఆ సౌందర్యంలో ఎంత నైర్మల్యం! ఆమె మనసు నీ వెరుగనిదా ? ఎంత స్వచ్ఛమైంది! ఆమె వ్యక్తిత్వంలోని గాంభీర్యం ఎంత మందిలో వుంటుంది ? నూటికి ఒక్కరైనా అలాంటి స్త్రీ

పాండ్స్ వానిషింగ్ క్రీమ్

చక్కని నున్నని ముఖవర్చస్సుకి మాటనిస్తుంది...మీరు ఎల్లావాడినాసరే



ఫేస్‌పౌడర్‌కి వాడండి
(ఫేస్ పౌడర్‌కి మంచి ఆధారము)

ప్రత్యేకంగా దానికదే వాడండి.
(కంటికి అగపించని ఒకరకం సింగారము)



ఫేస్ పౌడర్‌కి ఆధారంగా వాడవచ్చు. ఫేస్ పౌడర్‌ని అతిమృదువుగా సరిసమంగా అద్దజేసి మీ సింగారాన్ని గంటలకొద్దీ చెక్కు చెదరకుండా వుంచుతుంది.
లేదా దానికదే ప్రత్యేకంగా వాడవచ్చు. మీకో రకమైన ముఖవర్చస్సునిస్తుంది. రోజంతా మృదువైన ఛాయతో సుఖములు మెత్తదనాన్ని ఇస్తుంది... ఎందుకంటే ఇది చెమటపట్టనీయదు.
ఇంతకంటే ఏం కావాలి. మీ ముఖానికి మంచి చక్కదనాన్ని తాజాకాంతిని ఇస్తుంది... విష్కళంకం చేస్తుంది ముఖాన్ని.

Pond's

పాండ్స్ వానిషింగ్ క్రీమ్
రోజంతా అందంగా వుంచే రక్ష

CP-1500

శాంతితీరం

వుంటారా? మాధవి విధవే కావచ్చు. అది ఆమె అపరాధమా? దేవుడు విధించినశిక్షకు ఆమె బాధ్యురాలెలా అవుతుంది? ఆమె జీవితమంతా అలా ఏ అనుభూతికీ నోచుకోకుండా..."

"అయితే మాధవిమీద జాలిపడి..."

"కాదుకాదు. ఆమే నామీద జాలిపడి చేసుకోవాలి. నే నామెను ప్రేమిస్తున్నాను.. మనస్ఫూర్తిగా. వూపిరి పోసుకున్న నా వూహా సుందరి మాధవి. మూర్తిమంతమైన నా జీవితాశ ఆమె. నేను వూరి నుండి రాగానే మొట్ట మొదటిసారిగా చూసినప్పుడే నా మనసు నాకు తెలీకుండానే ఆమె రూపాన్ని ముద్ర వేసుకుంది. వివాహిత అనీ, బిడ్డ వున్నాడని తెలిశాక నిరాశ పడిపోయాను. అయినా ఎందుకో నా వూహలు, ఆలోచనలు ఆమె చుట్టే పరిభ్రమించేవి. చివరకు ఆమె విడో అని తెలిశాక..."

"ఇక చెప్పను. నీవు చెప్పి, నేను విని ప్రయోజనం లేదు. అన్నయ్యా, ఇందాక నేను అలా అన్నది ఎలాగూ ఇది జరిగేదని కాదు. కనీసం అలా అంటేనయినా నీవు మనసు మార్చుకుంటావేమోనని మాత్రమే. అన్నయ్యా, మాధవి ఎవరు? నా ప్రాణం. నిజంగామాధవే ఈ పెళ్ళికి ఒప్పుకుంటే నాకంటే ఎక్కువగా ఆనందించేవారు ఈ ప్రపంచంలో మరొకరుండరు. ఆమె జీవితం ఏదోవిధంగా చక్కబడాలన్నదే నా కోరిక. కానీ మాధవి మనసు నాకు తెలుసు. తను నరేంద్రను ప్రాణాధికంగా ప్రేమించింది. ఆ ప్రేమ ఇప్పటికీ తన హృదయంలో సచ్ఛగా, పవిత్రంగా వుంది. నరేంద్ర బ్రతికి వున్నపుడు మాధవి ప్రేమ, లతలా తీగలుసాగి పూలు పూచిందేమో. అతని మరణానంతరం ఆ ప్రేమలత మహావృక్షమై వూడలు దిగి పోయింది. దాన్ని పెకళించి వేయటం ఎవరి తరమూ కాదు."

"అలా ఎందుకనుకోవాలి? నేను ప్రయత్నిస్తాను. భర్తను ప్రేమించటం స్త్రీకి సహజం. అంత మాత్రాన..."

"అన్నయ్యా! మాధవి సంగతి నీకు తెలీదు. ఆమె ఇక్కడెందుకున్న దనుకున్నావు? కలిమినీ, కన్నవారినీ దూరం చేసుకుని ఇలా అజ్ఞాతంగా ఎందుకున్న దనుకున్నావు?

మాధవి జీవితం నరేంద్రకు అంకితం! అతని స్మృతి మందిరంగా హృదయాన్ని మార్చుకుని ఆ జ్ఞాపకాలలో గడిపివేస్తోంది. ఆ విశ్రాలానందాన్నుంచి, నరేంద్ర జ్ఞాపకాల తెరలలోంచి విడివడటం మాధవి కిష్టం లేదు. ఆమె మనోమందిరంలో నరేంద్ర ఇప్పటికీ జీవించి వున్నాడు. మానసికంగా మాధవి అతనితో కాపురం చేస్తూనేవుంది. దాంపత్య జీవితంలోని మాధుర్యాన్ని గ్రోలుతూనే వుంది. ఆ సమాధి స్థితిలోంచి వెలువడటం, తన పవిత్ర స్వప్నంలోంచి భగ్నం కావడం మాధవి సహించలేదు. అందుకే తన వారికి దూరంగా, మిగతా ప్రపంచాన్నుంచి విడివడి అజ్ఞాతంగా బ్రతుకుతోంది. ఈ అజ్ఞాత ఏకాంత జీవితంలోనే ఆమెకు మనశ్శాంతి లభిస్తోంది. మాధవి ప్రశాంత జీవితంలో రాళ్ళు వేసి అలలు రేపకు"

తేలికగా నవ్వాడు కుమార్ "నీవన్నీ పిచ్చి మాటలు. మాధవి వుద్దేశం నేను చూచాయగా తెలుసుకున్నాను"

"హు! అది నీ భ్రమ."

"అలాగే అనుకుంటూ వుండు. నా ప్రయత్నం సఫలమైననాడు..."

"ప్రయత్నించు, ప్రయత్నించు. నీ ప్రయత్నం విఫలమైన నాడు నీవే అనుకుంటావు. అయితే నీవు అవమాన పడ్తావనీ, నిరాశ నెదుర్కొంటావనీ నాకు బాధ లేదు. ఎందుకంటే ఆ విషయం చెబుతున్నా నీవు వినటంలేదు. నా బాధంతా నీ పిచ్చి కోరిక విని మాధవి ఎంత బాధ పడుతుందోననే ఈ సంఘటన మాధవి జీవితాన్ని మరే భయంకరమైన మలుపు తిప్పుతుందోననీ" వసంత బాధగా అంది.

కుమార్ దానికేదో అంటున్నాడు.

ఇక వినలేక పోయింది మాధవి. ఆమెకు గుండె దడదడ లాడుతోంది ఒళ్ళంతా ముచ్చెమటలు పోశాయి. వినలేక, నిలబడ లేక తలుపు దగ్గర్నించి గిరున వెనుదిరిగి పరుగు తీసింది

18

ఇది జరిగిన మూడవనాడు రాఖీ పండగ. ఈ రెండ్రోజులూ మాధవి వసంత ఇంటి కెపి వెళ్ళనేలేదు. కుమార్ ఏమైనా

(38వ పేజీ చూడండి)

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

వి. వి. ఆర్. — కదిరి

నేను ఎవరేనా చిన్ని మాట అంటే ఏడ్చేస్తాను. అందరూ నన్ను ఎగతాళి చేస్తారు

★ సానుభూతి సంపాదించడానికిదో అడ్డదారి — చాలామందికి! నేనూ యిలా చాలామందిని చూశాను చిన్నమెత్తు విమర్శ సహృదయంతో తీసుకోరుగాని ఎదుటివారిని ఎంతమాటేనా అనేస్తారు — అక్కడికి తామంతటి 'మహా'నుభావులం అని.

ఎస్. కె ఆర్ — విజయవాడ

మహాకవి శ్రీశ్రీ ఒక పత్రికలో మీవారిపై చాలా చౌకబారుగా రాశారు. చదివారా? చదివితే మీ అభిప్రాయం ఏమిటి?

★ నేను అలాంటి చౌకబారు రాతలు పట్టించుకోను! మనిషి ముఖంలో 'చాటేది' — యెప్పుడూ — మనసులో 'మెరిగేది' కానక్కర లేదని మహాకవి మరోసారి నిరూపించుకున్నారంతే అనుకుంటాను

ఎ జె ఆర్ — సిద్దిపేట

అసలు మీరేం సాధిద్దామనుకుంటున్నారు?

★ ఏం లేదే!

బి ఏ ఆర్. — వట్టిఖమ్మంపహడ్

అసలు కట్నాలుపోతే అమ్మాయిలందరూ డబ్బున్న యువకులనే పెళ్ళాడుతారుకదా, అప్పుడు పేద యువకుడి గతేమిటి?

★ ఐతంపూడి ఉద్యోగం అయితే గియితే, ఆవుని కొంటే గింటె — ఆ పాలు మీవాళ్ళకా? మా వాళ్ళకా? అని మొగుడూ పెళ్ళాలు కొట్టుకోవడం ప్రారంభించారట! అలా వుంది మీ బాధ! చూడండి పెళ్ళికి ప్రధానం డబ్బు కాదు — మనుషులు కాస్త తిండికీ బట్టకీ లోటులేనిచోట పిల్లని నివ్వాలనుకోవడం ద్రోహం కాదు భార్యకి అన్నం పెట్టలేనివాడికి — సంసారం బరువు కూడా యెందుకు?

అ. న. రా. — ఖర్గపూరు

సుఖపడ్డ జీవితం కష్టపడలేదంటారు నిజమేనా?

★ నిజమే. కష్టపడ్డాక సుఖం విలువ తెలుస్తుందేమోగాని, సుఖపడ్డ ప్రాణానికి కష్టం భరింపరానిదిగా తోస్తుంది.

బి. ఎస్. వి. — కావలి

పెళ్లాం వచ్చేదాకానే మన కొడుకు. పెళ్ళాం వచ్చాకకాదు. కూతురు యెప్పటికీ కూతురుగానే వుంటుంది అంటూనే కొడుకులపై కోర్కెలు పెంచుకుని కూతుళ్లను చిన్నచూపు చూస్తారేం?

★ తరతరాలుగా ఈ ఆధ్యాత్మిక దేశంలో కొడుకే కొరివిపెట్టతగ్గవాడని ఓ నమ్మకం జీర్ణించుకుపోయింది. అదొక కారణం. ఇంకొకటి: పుట్టినదగ్గిరనుంచీ — ఆడపిల్ల యెప్పటికేనా పరాయిపిల్ల అన్న ధోరణిలో పెంచడం ఇలా కాకుండా—కడుపున పుట్టిన పిల్లలు ఆడైతేనేం? మొగ అయితేనేం? అంతా సమానం అని పెంచి పెద్దచేస్తే ఈ బాధ తప్పతుంది 'తోళతాండినా తోళన్' అని తమిళ సామెత నిజమే. బుజం దాటితే స్వంత కొడుకైనా — స్నేహితుడిగా చూడాలి.

కె. జి. ఆర్. — తిరువానూరు

ఆడవాళ్లకి సమానహక్కులు కావాలంటారు కదా! మరి ఆడవారే తమ పిల్లలను సమానంగా చూడరేం? ఆడవారికన్నా మగసంతానంపై అధికమైన ప్రేమ చూపుతూవుంటారు

★ పిల్లనాడిని కనని తల్లి తల్లి కానట్టేకద మనవాళ్ళకి! కొడుకుల్లేకపోతే పున్నామ నరకం ప్రాప్తిస్తుందనికద మన బాధ!

వి. ఎస్. ఆర్ — సికింద్రాబాదు

కొందరెందుకు ఉట్టినే భట్రాజుల్లాగా పొగుడుతారు?

★ అప్పు కావలసిన అవసరం లేనివాడూ, చాలా గొప్పవాడూ అయితే — తప్పించి — పొగడక తప్పదు — అవసరాలకి!

కె సి. హెచ్ — గన్నేరువరం

కె. రా గారూ స్త్రీని పురుషుడు బలవంతం చేస్తే అత్యాచారం అంటారు మరి స్త్రీయే పురుషుణ్ణి బలాత్కరిస్తే?

★ దురాచారం అనండి. లేదా — సమానత్వం ఆమోదించబడిన చట్టం కనుక — బలాత్కారమే అనండి!

ఎస్. వి ఆర్ జె కె — భీమవరం

మన పవిత్ర భారతదేశంలో ఒంటరిగా స్త్రీ అర్ధరాత్రయినాసరే స్వేచ్ఛగా తిరిగేటంతవరకూ మనకు స్వాతంత్ర్యం రానట్లే అన్నారు జాతిపిత

★ పాపం గాంధీతాత! మన కెప్పటికీ స్వతంత్రం రాదని ఊహించలేదు...అర్ధరాత్రిపూట సంగతి దేవుడెరుగు, అపరాహ్నం వేళన్నా ఒంటరిగా వెళ్ళకల్గొందా ఆడది — 'ఏ కామెంట్లూ వినకుండా, ఏ తోపుళ్ళూ పడకుండా'నని!

వంటలు — పనసగింజలతో హల్వా — పరిమి లీలాకుమారి

కావలసిన సామాన్లు. - పనసగింజలనించి తీసిన పాలు 1 శేరు, పంచదార 1 కిలో, నెయ్యిగాని డాల్డాగాని 1 కిలో, జీడిపప్పు 50 గ్రాములు, ఎసెన్సు (రోజ్‌గాని పైనాపిల్‌గాని), 2 చుక్కలు, మిఠాయిరంగు చిటికెడు

పనస గింజలను రెండు బద్దలుగా చేసి ఒక గంట నీళ్ళల్లో నానబెట్టాలి. నానిన తర్వాత వాటిమీద వుండే ఎర్రపొట్టు తీసేసి శుభ్రంగా తెల్లగా వచ్చేలా కడగాలి (బద్దలుచేసి నానబెట్టిన పనసగింజల పొట్టు తీసెయ్యటం సులభం;) శుభ్రంగా కడిగిన రోటిలో ఈ గింజలనువేసి మెత్తగా రుబ్బాలి రుబ్బినదాన్ని శుభ్రంగా వున్న పల్చని తెల్లగుడ్డలోకి తీసుకుని పిండితే పాలవంటి ద్రవం వస్తుంది ఆ పనసగింజల పాలలో పంచదారపోసి, పొయ్యిమీద పెట్టి నెయ్యిగాని డాల్డాగాని పోస్తూ మామూలు హల్వాకుమాదిరిగా తిప్పుతూవుండాలి. కొంచెం గట్టిపడిన తర్వాత ఎసెన్సు, దోరగా వేయించిన జీడిపప్పు, మిఠాయిరంగు వేసి, గట్టిపడిన తర్వాత దించి నెయ్యి రాసిన పళ్ళెంలోకి తోడుకుని ఇష్టంవచ్చిన సైజులలో కోసుకోవాలి పనసపళ్ళ కాలంలో పనసగింజలను వృధాగా పోనివ్వకుండా ఇది ఒక వెరైటీగా చేసుకోవచ్చు.

వంటకాలలో పనసగింజలు

పనసగింజలను రకరకాల వంటకాలలో గూడా ఉపయోగించవచ్చు. చిక్కుడుకాయ కూర, వంకాయకూర, బంగాళాదుంపల (పొటాటో) కూర, పులుసు మొదలైనవాటిల్లో పనసగింజలను గూడా వేస్తే ఆ వంటకాలకు మంచి రుచిని కలిగిస్తాయి. పనసగింజలను ఏ వంటకంలో ఉపయోగించినా, వాటిపైన వుండే ఎర్రపొట్టు తీసెయ్యటం ముఖ్యం లేకపోతే చేదు వస్తుంది. పొట్టు సులభంగా తీసెయ్యటానికి పైన హల్వాలో చెప్పిన పద్ధతిని అనుసరించవచ్చు.

చిక్కుడుకాయకూర, వంకాయ కూరలలో తిరగమోత వేసేటప్పుడు ఎర్రపొట్టు తీసేసి చిన్న చిన్న ముక్కలుగా కోసిన పనసగింజలను వేసి, తగినన్ని నీళ్ళుపోసి మూతపెట్టి కొంచెంసేపు మగ్గనివ్వాలి తర్వాత తగినంత ఉప్పు, కచ్చాపచ్చాగా నూరిన అల్లం పచ్చిమిరపకాయలు వేసి కలియబెట్టి కొంచెంసేపు తర్వాత దింపాలి. ఉల్లిపాయలు వేసి కొనేవాళ్లు పనసగింజల ముక్కలను వేసేటప్పుడే సన్నగా తరిగిన ఉల్లిపాయముక్కలను గూడా వేసుకోవచ్చు. బంగాళాదుంపల కూరలో మాత్రం పద్ధతి కొంచెం మారుతుంది ఎర్రపొట్టు తీసిన పనస గింజలనూ బంగాళా దుంపలను నీళ్ళల్లో ఉడకబెట్టాలి ఉడికిన తర్వాత మామూలుగా బంగాళాదుంపలకూర చేసినట్లే చేసుకోవచ్చు.

ముక్కల పులుసు, సాంబారు, పప్పుచారు మొదలైనవాటిల్లో ఎర్రపొట్టు తీసిన పనస గింజలను ముక్కలుగాచేసి తక్కిన కూరగాయ ముక్కలతోపాటు వేసుకోవచ్చు.

ఉప్మాలోగూడా తిరగమోతలో జీడిపప్పు వేసేటప్పుడు తక్కినవాటితోపాటు ఎర్రపొట్టు తీసిన పనసగింజలను సన్న సన్న ముక్కలుగా కోసివేస్తే రుచిగా వుంటుంది ★


అమ్మా,
వాళ్ళ
బాత్‌రూమునుండి
అంత చెడ్డ
వాసన వస్తుందేం,
మనదాంట్లో మంచి
వాసనేస్తుండగా?


odonil jasmine
odonil jasmine
odonil jasmine
odonil jasmine
ODONIL
AIR PURIFIER

సీరియల్

రాగబంధం

యార్లగడ్డ సరోజినీదేవి

(గత సంచిక తరువాయి)

అప్పటికే తెల్లవారుతుంటే అవస్తుంటే మామగారిని వెళ్లి పడుకోమని చెప్పి తను వెళ్లి దొడ్డి తలుపులు తీసుకుని బైటికి చూసింది. అర్ధరాత్రి అవటంవల్ల ఊరి ప్రజలంతా హరికథ పందిరిలో వున్నారు. గోడవారగా నిలబడివున్న సుబ్బయ్య మాష్టారు రామనాధాన్ని ఆ క్రీనీడలోనే వుండమని చెప్పి తను జానకి దగ్గిరకు వెళ్లి చెప్పాడు —

"వీధి చివర వంతెన దగ్గిర జట్కా ఆపి వుంచాం అన్నీ సర్దివుంచితే వెంటనే పార్వతిని ఎంపటం మంచిదని!" హెచ్చరించాడు.

వెంటనే జానకి లోపలికి వెళ్లి డబ్బు నగలు బట్టలున్న పెట్టెను, పార్వతిని తీసుకుని బైటికి వచ్చింది పెట్టెని సుబ్బయ్య మాష్టారుకి యిచ్చి లోపలికి వెళ్లి రెండు పాత కంబళ్ళు తెచ్చి ఇద్దర్నీ ఎండా కప్పుకుని తొందరగా వెళ్లిపోతే యెవరూ గుర్తుపట్టరని తొందరచేసింది.

సుబ్బయ్య మాష్టారు రామనాధాన్ని దగ్గిరకు పిలిచి పార్వతి చేతిని అతని చేతిలో పెట్టాడు. జానకి పెట్టె తాళం తీసి మూత తెరిచిపట్టి సుబ్బయ్య మాష్టారుకి,రామనాధానికి చూపించింది.

తాను పుట్టి పెరిగిన తరువాత అంత బంగారాన్నిగాని డబ్బు కట్టలనుగాని చూసి ఎరుగని రామనాధం ఆశ్చర్యపడ్డాడు. ఇంత సిరిసంపదలతో పార్వతి తనింటికి వస్తుందని అనుకోలేదు. ఏ ఇంటికోడలు తనదనుకున్న ఆస్తిని తన ఆడబిడ్డకు పెట్టి పంపుతుంది? జానకి విశాల హృదయం రామనాధానికి మరెంతో వున్నతంగా ఆ క్షణంలో కనిపించింది. అప్రయత్నంగానే చేతులు జోడించి నిండుమనసుతో నమస్కరించాడు.

"పార్వతిని జాగ్రత్తగా చూసుకునే భారం నాది అక్కగారూ! నావల్ల నాకు తెలియకుండా ఏదయినా పొరపాటు అంటూ జరిగితే తమ్ముడుగా ఎన్ను మందలించి చేరదియ్యాలి అక్కగారూ!" అన్నాడు కృతజ్ఞతగా!

"అలాగే బాబూ! నువ్వు నాకంటే వయస్సులో పెద్దవాడివయినా బాంధవ్యంలో నేను నీకంటే పెద్దదాన్ని. కాని నీకు నమస్కరించాలని వున్నా నా పెద్దరికంతో నిన్ను ఆశీర్వదించు తున్నాను. మీ ఇద్దరూ అన్యోన్య దాంపత్యం గడుపుతూ ఇతరులకు ఆదర్శప్రాయం కావాలి!" అంది జానకి ఒకప్రక్క సంతోషం మరోప్రక్క బాధతోను!

సుబ్బయ్య మాష్టారి హెచ్చరికతో జానక్కి తుదిసారిగా పార్వతి రామనాధం వంగుని ఆమె పాదాలకు నమస్కరించారు. అంతవరకూ ఎలాగో ఆపుకున్న దుఃఖం యింక ఆగలేదు పార్వతికి జానక్కి. కాలయాపన చెయ్యటానికి యిది సమయం కాదని వెళ్లిపొమ్మనమని కళ్లు తుడుచు కుంటూనే హెచ్చరిక చేసింది. ఎడమ చేతితో ట్రంకుపెట్టె పట్టుకుని కుడిచేత్తో పార్వతిని పట్టుకుని కంబళి నిండుగా ఆ ఇద్దరికీ సుబ్బయ్య మాష్టారు కప్పి వారిద్దరినీ తన వెనుక రమ్మనమని తొందరగా నడవసాగాడు సుబ్బయ్య మాష్టారు.

వాళ్లిద్దర్నీ కనుమరుగయ్యే వరకూ చూసి ఆ తరువాత లోపలికి వచ్చి తలుపులు గెడ వెయ్యబోయి ఆగిపోయింది. తలుపులను కొంచెం బార్లా తెరిచిపెట్టి తిరిగి లోపలికి వెళ్లిపోయింది జానకి నిశ్చింతగా తేలికయిన మనసుతో!

4

జానకి లోపలికి వచ్చి గదిలో మంచంమీద పడుకున్నదేగాని గుండెలు దడ దడ లాడిపోతున్నవి. పార్వతి యింట్లో చీకటి గదిలో కూర్చుని కుమిలి పోతుంటే ఎలాగో అలా ఓ మార్గం అన్వేషించాలని ప్రతినబూనిన జానక్కి; ఆ ఏదో ఒకటి చేసిన తరువాత భయం కలిగింది. రేపటి నుంచి లోకులు ఏమనుకుంటారు? ఇందులో తన పాత్ర వుందని ఏమాత్రం సందేహం కలిగినా జీవితాంతం తన నొక రాక్షసిగా పరిగణించుతారు. అసలు పార్వతి వెళ్లిపోయిన సంగతే తెలియనట్టు నటించాలంటే ఏదో ఒక ఉపాయం అవసరం! అదెలాంటిదయినా సరే ఆచరించాలి! అని ఆలోచిస్తుండగా బైట నుంచి మామగారి దగ్గు వినిపించి నెమ్మదిగా లేచి బైటికి వచ్చి మామగారిని పలుకరించింది.

"అమ్మా జానకీ!" పరంధామయ్య అడుగుల సవ్వడితో కోడలేనని గుర్తుపట్టి పలుకరించాడు

"ష్!!... నెమ్మదిగా మాట్లాడండి మామయ్యా! అర్ధరాత్రి మంతనాలేమిటని ఎవరయినా అనుకోగలరు!"

"పార్వతి వెళ్లిపోయిందా తల్లీ!..."

"ఆఁ.. వెళ్లింది!..." అంతకంటే నెమ్మదిగా చెప్పింది.

"ఎవరూ చూడలేదుగా?."

"ఉహూఁ... తెల్లవారుతూనే ఊరంతా నిముషంలో ప్రచారమయిపోతుంది. దాగే విషయం కాదు! అంటునా పల్లెటూరు అన్ని విషయాలూ వాళ్లకే కావాలి!... ఈ విషయంలో మన మొక చిన్న నాటకం ఆడాలి మామయ్యా! మనం ఆడే నాటకం మనస్ఫూర్తిగా మాత్రం కాదు ఎందు కంటారా? పార్వతి బంగారు వస్తువులతో పాటు యింటిలోని డబ్బు కూడా కావాలని మనమే యిచ్చాం మనం చేసినదంతా చెయ్యలేదని, పార్వతే తెగించి వెళ్లిపోయిందని అనటం! అదికూడా మనస్ఫూర్తిగా మాత్రం కాదు మనం చేసిన ఏర్పాటు మరుగుపడటానికి!..."

"ఎంత చక్కని ఊహ తల్లీ! నీ ఋణం ఎన్ని జన్మలకూ తీర్చుకోలేను నువ్వేం చేసినా? ఎలా మాట్లాడినా నాకు సంతోషమే తల్లీ!..."

"ఇహ మీరు నిశ్చింతగా గుండెలమీద చెయ్యి వేసుకుని నిద్రపొండి. పార్వతిని గురించిన బెంగ మీరేమీ పెట్టుకోవద్దు!"

అని లోపలికి వచ్చి అప్పుడప్పుడు ఇనపపెట్టె తాళాలు దేవుని గూటిలో పెడతారు. ఆ తాళం చేతులు తీసుకొచ్చి ఇనపపెట్టెకు తగిలించి తమకూడా గది తలుపులు దగ్గిరకు చేర్లవేసి పడుకుందిగాని నిద్ర రాలేదు పార్వతీ రామనాధంల దాంపత్య జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా చెయ్యమని దేవుడిని మనసులోనే వేడుకుంది జానకి.

తొలి కోడి కూతతోనే పాలేర్లను లేపి వాళ్లకి పనులు పురమాయించి గానుగపుల్ల విరుచుకుని నములుతూ మధ్య మధ్య పళ్లు తోముకుంటూ యింటికి వచ్చిన జగన్నాధం వరండా అరుగుమీద గురకలుతీస్తున్న తండ్రిగాని భార్యగాని మరదలు గాని లేచి పనులు చేసుకుంటున్న చప్పుడు వినిపించకపోయేసరికి నడవ సింహద్వారం తట్టి భార్యని పేరుపెట్టి పిలిచాడు. ఆ కేకలకి పరంధామయ్యకి మెలుకువవచ్చి కూడా అలాగే పడుకున్నాడు.

జరిగిన కథ 3. ముప్పయ్యేళ్లతర్వాత పుట్టింటికి కెళ్లిన పార్వతమ్మ వదిన జానకి చనిపోవటంతో చిన్ననాడే తండ్రిని, ఇప్పుడు తల్లిని కోల్పోయిన విజయని తనతో తీసుకు వస్తుంది. తన ఈ ఉన్నత స్థితికి కారణం భార్య పార్వతమ్మే నని రామనాధం నమ్మకం. పార్వతమ్మ పెద్దకొడుకు భాస్కరం. అతని భార్యసుందరి.సుందరికి నల్గురితో కలసిమెలసి తిరగటం గిట్టదు. చిన్నకొడుకు శ్రీనివాస్‌కి దుడుకు తనం ఎక్కువ. పాతికేళ్ల క్రితం.. పరంధామయ్యగారి కొడుకులు జగన్నాధం, గోపాలంల భార్యలు సుభద్ర, జానకిలు. కాపురానికి వెళ్లకుండానే వైధవ్యం పొందిన ఆడబిడ్డ పార్వతికి వివాహం చేయటానికి మామగారి అనుమతి తీసుకుంటుంది జానకి. సుబ్బయ్య మాష్టారి శిష్యుడు రామనాధంతో పార్వతి వివాహం జరిపిస్తుంది జానకి.

బద్ధకంగా విసుగ్గా లేచి వచ్చి తలుపు తీసింది సుభద్ర. జానకి ఇంకా లేవకపోవటంతో ఆడబిడ్డను లేపుదామని ఆ గదిలోకి అడుగుపెట్టిన సుభద్రకి పార్వతి పడుకునే మంచం కాళీగా వుండేసరికి తనకంటే ముందే లేచి పెరటిలోకి వెళ్ళిందేమో ననుకుంది. కాసేపు చూసి యెంతకీ పెరటిలో నుంచి రావటంలేదని ఒకడుగు పెరటిలో వేసి అక్కడ లేదని నిర్ధారించుకున్నది.

"ఇదేమిటి ? ఇనప్పెట్టె తాళంచేతులను నేను దేవుడి గూటిలో పెడితే అవి వచ్చి ఇనప్పెట్టెను వున్నవేమిటి ?" ఆశ్చర్యంగా అంటూనే ఇనప్పెట్టె దగ్గిరకు వెళ్ళాడు జగిన్నాథం.

"పార్వతి కనిపించటంలేదండీ ? నాకేదో అనుమానంగా వున్నది !!' భర్త మాటలు విన్న సుభద్ర తొందరగా అక్కడికి వచ్చి అంది—

"ఛా! ... కనిపించకపోవటం ఏమిటే ? బావి దగ్గర వున్నదేమో ?"

సుభద్రను కసురుకుంటూనే ఇనప్పెట్టె తెరిచి చూశాడు. ధాన్యంకుప్ప నూర్పిడికాగానే తోలుతానని మిల్లువారి నుంచి నాలుగు వేలు తీసుకువచ్చి ఇనప్పెట్టెలో దాచాడు. అంతకు ముందు వరో మూడువేలున్నాయి. మొత్తం డబ్బు కనిపించలేదు. పైగా పార్వతి నగల అర కాళీగా వెలవెలబోతూ కనిపించింది. పార్వతి కనిపించటం లేదన్న సుభద్ర మాటలు నిజమేననిపించింది. తొందరగా వెళ్ళి గదులు పెరటిదొడ్డి బావి దగ్గర చూశాడు. దొడ్డివైపు తలుపులు తీసేవున్నవి. పార్వతి యెక్కడా కనిపించకపోయేసరికి అనుమానం నిర్ధారించుకున్న తరువాత తండ్రిని లేపాడు. సంగతి జగన్నాథం వివరించి చెప్పతుంటే పరంధామయ్య బిత్తరపోయాడు.

సుభద్ర శాపనార్థాలు పెడుతోంది. అది విన్న జానకి చిన్నగా నవ్వుకుంది.

"ఇకనుంచి యీ ఇంటిలో దివమూ మేలుకొలుపు యెవరో ఒకరు పాడుతుంటారింక!"

అనుకుంది. ఆ వెనువెంటనే బాధలాంటి బరువు ఏర్పడి ఆమె కర్తవ్యం ఏమిటో గుర్తుకు తెచ్చింది. తనూ ఏమీ ఎరుగనట్టే నిద్ర మంచం మీద నుంచి అప్పుడే లేచివస్తున్నట్లుగా కళ్ళు నులుముకుంటూ హాల్లోకి వచ్చిన జానకి బావగారిని చూసి పమిటచెంగుని బుజంమీదకి లాక్కుని తం వంచుకుని వంట యింట్లోకి వెళ్ళి తన కెదురుగా వున్న పరంధామయ్యకి చాటునుంచే సైగ చేసింది.

"మీరేమీ భయపడవద్దు ! నేనున్నాను !" అంటూ తనను చూపించింది.

"చూశావా జానకీ! పార్వతి ఇంట్లోని డబ్బు; తన బంగారం మూట కట్టుకుని ఎవరితోనో లేచిపోయింది." సుభద్ర అక్కసుగా అంది.

ఈ గొడవకి గోపాలానికి కూడా మెలుకువ వచ్చింది. లేచి హాలులోకి వచ్చేసరికి అందరూ సభ తీర్చివుంటం ! ఇనప్పెట్టె బార్లా తీసి వుంటం; అందరి ముఖాలు విషాదంగా వుంటం గమనించాడు. ఎవరిని ఏమని అడగకుండానే పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాడు. అది గ్రహించిన జానకి నెమ్మదిగా ప్రారంభించింది సుభద్రను ఉద్దేశించి —

"నేను ఎంతగానో మీ మరిదిగారికీ మావ గారికి చెప్పిచూశాను. పెళ్ళి చేద్దామంటే పరువు



మర్యాద! అంటూ పళ్ళు బిగపెట్టి మరీ ఉపన్యాసం యిచ్చేవాళ్ళక్కా! యివ్వాళ పార్వతి అలా వెళ్ళిపోతే ఏమయింది వీళ్ళ పరువు మర్యాదాను??" ఈసడింపుగా భర్తవంక చూస్తూ అంగి జానకి.

"అసలేమయిందన్నయ్యా!..." జగన్నాథం దగ్గిరకు వచ్చి అడిగాడు.

"ఏముంది?? జరుగవలసినదంతా జరిగిపోయింది. కలలోనయినా ఊహించని పని చేసింది పార్వతి!" బాధగా జవాబిచ్చాడు జగన్నాథం.

"అంటే??..." అర్థం కాక గోపాలం అడిగాడు.

"ఏమున్నది? పార్వతి తన దారి తను వెతుక్కుంది..."

"మీ పరువుప్రతిష్టలు యింకేమున్నాయిలెండి. మేనత్త విధవ అయికూడా లేచి వెళ్ళిపోయిందంటే ఎంత అప్రతిష్ట?... నేనప్పుడే అనుకున్నాను జానకీ!... ఎప్పుడు చూసినా పుస్తకం చదువుతూవుండేది. దినమూ మంచి చీర కట్టేది. రెండు పూటలా స్నానం చేసి తల దువ్వుకోవటం; ఈమధ్య అన్నలను అడిగి గుడికి షికార్లుకి బయలుదేరేది!... నీకు తెలియదుగాని ఎన్నెన్ని వేషాలు వేసేదని!! ఏమీ తెలియనట్టే వుండేది. ఎంత పని చేసిందో??... మొగుడు చచ్చినదానికి మరలా మొగుడు కావలసివచ్చాడా?" సుభద్ర విసురుగా అంది.

గోపాలానికి పరిస్థితంతా అర్థమయింది తండ్రి ఎందుకు మౌనం వహించాడో గ్రహించాడు ఎవరో బలవంతంగా లాక్కువెళ్ళి అగాధంలోకి తోటు వేసినంతగా బాధపడుతూ బైటికి వెళ్ళిపోయాడు. జగన్నాథం ఇనప్పెట్టె తాళం వేసి తాళాల గుత్తిని విసురుగా దేవుని గూటిలోకి విసిరి ముఖం కడుక్కునేందుకు బావి దగ్గిరకు వెళ్ళిపోయాడు మగవాళ్ళిద్దరూ అలా వెళ్ళిపోవటంతో సుభద్రకి మరింత స్వేచ్ఛ కలిగింది ఇంక ఆమె నోటికి హద్దూ పద్దూ అంటూ యిదివరకే లేదు. ఇప్పుడెలా వుంటుంది??...

రాగబంధం

"తల్లి లేని బిడ్డకదా! అని అపురూపంగా; స్వంత బిడ్డకంటే ఎక్కువగా చూసుకున్నాం. ఇట్లా లేచి వెళ్ళిపోవటం ఏమన్నా బాగుందా? ఒకడిని చేసుకుని అలా సాగనంపింది. లేచివెళ్ళి యిప్పుడెంత సుఖపడుతుందో చూద్దాం. వీధి ముఖం చూడనివ్వకుండా చేసింది. ఏ రోగమో వచ్చి చచ్చినా యింత బాధపడి వుండేవాళ్ళం కాదు...!" మామగారివంక చూస్తూ మెటికలు విరిచింది.

సుభద్ర అలా పార్వతిని శాపనార్థాలు పెడుతుంటే జానకి కళ్ళు చెమర్చినవి. పరంధామయ్య ముఖం వెలవెలా పోయింది. సుభద్ర తిట్లు వింటుంటే వెన్నులో పోటులాంటిది బైలుదేరింది బాధతో, తోటికోడలు ఇక్కడ శాపనార్థాలు పెడుతుంటే అక్కడ రామనాథంతో తనదంటూ వున్న ఇంటిలోకి కోటి కోర్కెలతో అడుగుపెట్టి వుంటుంది. ఆ తిట్లు పార్వతికి శుభాకాంక్షలు కావాలని జానకి కోరుకుంది. ఈసరికి తనతోపాటే లేచి ఇంటి పనులన్నీ చకచక చేసేసేది. అలాంటి పార్వతి లేకపోయేసరికి కుడిచెయ్యి విరిగిపోయినట్లుగానే వున్నది జానక్కి.

"అనండమ్మా! ఇంకా అనండి! తొందరగా నేనుకూడా చావాలని శపించండి! నే ఛస్తే మీకింకే బాధ వుండదు. దానితోపాటు నేనూ చచ్చాననుకోండి!"

విసురుగా పరంధామయ్య బైటికి వెళ్ళిపోయాడు. పైపంచతో కళ్ళు తుడుచుకుని ఓ ప్రక్కగా అరుగుమీద కూర్చున్నాడు. పార్వతి తనకి దూరమయిందన్న బాధకంటే సుభద్ర తిట్టేతిట్లు ఆయనకు శూలాలు పెట్టి పొడిచినట్లుగా వున్నది. రోజూ చీకటితోనే పార్వతి వచ్చి లేపేవరకూ తను లేచేవాడుకాదు. బావిలో నుంచి నీళ్ళు తోడి పెద్ద చెంబునిండా నీళ్ళు నింపి అందులో జానెడు వేపపుల్ల చెంబులో వేసివుంచి అరుగు చివర పెట్టి మరీ లేపేది వేడి వేడి అన్నం, గడ్డపెరుగు; అల్లంపచ్చడి; రెండు కూరలతో ముందుగా తనకే వడ్డించేది పొద్దుగూకగానే పెద్ద బిందెనిండా వేడి వేడి నీళ్ళు వుంచేది. ఇప్పుడు యివన్నీ తన కెవరు చేస్తారు? ఎవరు ఆప్యాయంగా దగ్గిర కూర్చుని కొసరి కొసరి తినిపించుతారు? మాతల్లి! యెవరూ తెలియని కొత్తచోటు! అతను అనురాగంగా చూసుకుంటాడో లేదో? రెండు చేతుల మధ్యా తల పెట్టుకుని అరుగుమీద చతికిలపడిపోయాడు ఆందోళనగా!

"మామయ్యా! మీరు ముఖం కడుక్కోండి!"

అంటూ పెద్ద చెంబునిండా నీళ్ళు వేపపుల్లతోసహా తీసుకువచ్చి పక్కన పెట్టిన జానకిని చూస్తుంటే పార్వతి గుర్తుకువచ్చి కళ్ళు చెమర్చాయి.

"అమ్మా! నా పనులు నేను చేసుకోగలను యికనుంచి! నా గురించి నీవు అట్టే శ్రమపడకమ్మా! నీ పనులే నీకు క్షణం విశ్రాంతిని యివ్వటంలేదయ్యే?"

"అదేమిటి మామయ్యా! మీరలా అంటారు? మీ పనులు చేస్తేనే శ్రమ అనుకునే దాన్నయితే ఈ కుటుంబానికి యింత దగ్గిరగా వచ్చివుండేదాన్ని కాదేమో? నేనూ పార్వతిలాంటి దాన్నని మీరనుకుంటే చాలు! అయినా వయస్సు పండినవారంతా పసిబిడ్డలతో సమానమంటారు నాకెలాగూ బిడ్డలు లేరు మీరే నా బిడ్డనుకుంటాను!"

అంటూ జవాబుకయినా ఎదురుచూడకుండా నవ్వుకుంటూ లోపకి వెళ్ళిపోయింది జానకి.

ఆ మధ్యాహ్నానికే ఊరంతా తెలిసిపోయింది పార్వతి లేచి వెళ్ళిపోయిందని! తలోక రకంగా వ్యాఖ్యానించుకున్నారు ఎన్నడూ యింత ఘోరం జరిగివుండనంత వింతగా విడ్డూరంగా చెప్పుకోసాగారు. చాటుగా జానకీ పరంధామయ్య ఎంతగానో సంతోషించారు ఏ చిన్న వంక దొరికినా మామగారిని; భర్తని మరిదిని సూటీపోటీ మాటలతో సుభద్ర సాధించుతునేవున్నది అలా సాధించుతుంటే జానక్కి ఎంతో బాధగా వుండేది తోటికోడలిని ఎలాగయినా ఆ ధోరణినుంచి తప్పించాలని మరో ప్రసంగంమీదకి మరల్చేది ఆ సంభాషణ! నితంతువుగా తన ఆడబిడ్డ! తనకంటే చిన్నది తన కళ్ళముందే ఉసూరుమంటూ వుంటుంటే సహించలేక సంఘం చేతిలో కీలుబొమ్మగా కాక; ఆ సంఘాన్నే తన చాతుర్యంతో ఎదిరించి సాహసమయిన పని దిగ్విజయంగా నిర్వహించినందుకు ఆనందంగా వున్నది

ఆ రాత్రి మామగారికి అన్నం వడ్డించి అక్కడ సుభద్ర లేదని గ్రహించి చాలా నెమ్మదిగా అడిగింది జానకి —

"నన్ను క్షమించండి మామయ్యా!"

"నువ్వు చేసిన అపకారం ఏమున్నదమ్మా క్షమించటానికి??"

"పార్వతిని అనరాని మాటలు అన్నాను నేను చేసిన పనికి పార్వతిని బాధ్యురాలినిగా చేసి

[3[illegible]వ పేజీ చూడండి]

ఆకాశం ఏడుస్తోంది!

— ప్రియబాంధవి

ఆకాశం ఏడుస్తోంది!
టప — టప కన్నీరుకార్చి
కనుకొలకుల నీటితో కాదు!
కన్నుల మిరుమిట్లుగొలిపే
మెరుపుతీగల మిడిసిపాటుతో
పెళఫెళార్భాటాలతో
గుండెలు బ్రద్దలయేలా
భోరున ఏడుస్తోంది.
ఎలా ఏడుస్తోందని కాదు—
ఎందుకలా ఏడుస్తోందని?
పంటలు పండలేదనికాదు—
నోటి కందటంలేదని!
పాలలో నీటి కల్తీకి కాదు—
నీళ్లలో ఏమి కల్తీయోనని!
సిటీలో ఇళ్ళు లేవనికాదు—
ఉండటానికే చోటు లేదని!
బస్సు రూట్లు లేవనికాదు—
కాలు పెట్టే సందు లేదని!
ఉద్యోగాలు లేవని కాదు—
మనదాకా రావటంలేదని!
కన్నెపిల్లల్ని కన్నందుకు కాదు—
కట్నాలు ఇచ్చుకోలేక!
కన్నె చెర విడిపించలేక!
మన దేశం బీదది కాదు!
మనం మాత్రమే బీదలం!!
అందుకే భాయ్—
ఆకాశం ఏడుస్తోంది!
భోరున ఏడుస్తోంది!

సినిమా రంగం పరిస్థితి

విడుదలయ్యే చిత్రాలు అంతగా ఆర్థిక విజయం సాధించలేకపోతూన్నా, మరోవంక పన్నుల భారం పరిశ్రమను కృంగదీస్తూన్నా — ఈ క్రింద పేర్కొనబడిన చిత్రాల సంఖ్య పరిశీలిస్తే, ఎవరికైనా ఆశ్చర్యం కల్గకమానదు :

త్వరలో విడుదల కానున్న చిత్రాలు

యమగోల, చిల్లరకొట్టు చిట్టెమ్మ, అదృష్టవంతురాలు, గడుసుపిల్లోడు, భలే అల్లుడు, అనుగ్రహం, మార్పు, గంగ యమున సరస్వతి, ఇంద్రధనుస్సు, కన్నవారిల్లు, చిరంజీవి రాంబాబు, ప్రయాణంలో పదనిసలు, గడుసు అమ్మాయి, లవ్ మేరేజ్, తల్లే చల్లని దైవం, పెళ్లికాని పెళ్లి, వస్తాడే మా బావ, తరం మారింది.

ప్రారంభింపబడిన చిత్రాలు

దేవదాసు మళ్లీ పుట్టాడు, మంచి బాబాయి, గోరంత దీపం, తుఫాన్ మెయిల్, సంఘం చెక్కిన శిల్పాలు, మేలుకొలుపు, యుగపురుషుడు, ఇంకా తిరుపతి ప్రొడక్షన్స్, యువచిత్ర, జయలక్ష్మి మూవీస్, బాబ్ అండ్ బాబ్ ఆర్ట్ పిక్చర్స్, లక్ష్మి నరసింహస్వామి ప్రొడక్షన్స్, అరుణ ప్రసాద్ పిక్చర్స్, ఆదర్శ చిత్ర, గోపీకృష్ణ ఇంటర్నేషనల్, డి. వి. ఎస్ ప్రొడక్షన్స్, అన్నపూర్ణ స్టూడియోస్ వారి "కీర్తి కిరీటాలు", రాజ్యం పిక్చర్స్ "ద్రౌపది". శ్రీ సత్యం ఎంటర్‌ప్రైసెస్ "కలియుగ మహాభారతం".

టైటిల్స్ రిజిష్టర్ చేయబడిన చిత్రాలు

జగపతి ఆర్ట్ పిక్చర్స్ "సుందోప సుందులు", "ముద్దుల కొడుకు", సత్యచిత్ర "బంగారు పూను", మారుతీ కంబైన్స్ "బస్తీమే సవాల్", వాణి కళాజ్యోతి ఫిలిమ్స్ "దేశానికి వారసులు", తిరుపతి ప్రొడక్షన్స్ "కంచు కాగడా", లోకమాతా ఆర్ట్ పిక్చర్స్ "ఆడదాన్ని బ్రతకనివ్వండి", ఓం ఇంటర్నేషనల్ ఫిలిమ్ సెంటర్ "గర్ల్ గైడ్", "రాజ నర్తకి", శ్రీ పట్టాభిరామ ఆర్ట్స్ "ఇందిర లేచిపోయింది", "పొద్దు పొడిచింది", చైతన్య పిక్చర్స్ "గయ్యాళి గంగమ్మ", శశి మూవీస్ "కొత్త కోడలు", శ్రీ గణేశ్‌కుమార్ ఫిలిమ్స్ "సత్యమే దైవం", శ్రీ పద్మజ ఎంటర్‌ప్రైసెస్ "త్రివేణి", రసన ఆర్ట్స్ "ఉద్యోగ విజయాలు", ప్రశాంతి సినీ సిండికేట్ "వీర పతాకం".

మద్రాసులో తయారౌతున్న చిత్రాలు

మనుషులు చేసిన దొంగలు పట్నవాసం, మల్లెపూవు, నాయుడు బావ, సుజాత, ఖైదీ నెంబర్ 77, నా ప్రాణంలో ప్రాణం, సతీసావిత్రి, పంతులమ్మ, చరిత్రహీనులు, దేవతలారా దీవించండి, దేవుడిచ్చిన వరాలు, ముత్తయిదువు, కరుణామయుడు, గోపాలరావుగారి అమ్మాయి, లంబాడోళ్ల రాముదాసు, మంచిని పెంచాలి, దేవుడున్నాడు జాగ్రత్త, కాలం చెప్పిన కథ, ఒణిముత్యాలు, శ్రీ విజయలక్ష్మి మూవీ క్రియేషన్స్, భగవాన్ ప్రొడక్షన్స్ వారి చిత్రాలు, "నవ్వుతూ బ్రతకాలి" వగైరా.

హైదరాబాద్‌లో నిర్మాణంలో ఉన్నవి

శ్రీరామ పట్టాభిషేకం, అనార్కలి, చిలిపి కృష్ణుడు, మొరటోడు, అర్థాంగి, విచిత్రజీవితం, సూర్యచంద్రులు, చల్ మోహనరంగ, గాలివాన, పగడాల పడవ, డూడూ బసవన్న, విజయమాధవి పిక్చర్స్ వారి చిత్రం, సుధాబిందువులు వగైరా.

గోరంత దీపలో గోరుముద్దలు

"తాగుచుండ, బుడ్డి
తరుగుచుండె కొద్ది
మెదడు మేయును గడ్డి — ఓ కూనలమ్మా!"
"పెరిగె ఇన్‌కమ్ టాక్స్
పెరిగె సూపర్ టాక్స్
టాక్స్ లేనిది సెక్స్ — ఓ కూనలమ్మా!"
"చీర మార్చి బొట్టు తీర్చి
చిన్న బుగ్గన చుక్క చేర్చి
నిన్ను నీవే చూసుకుంటే
నేను చూసేదెప్పుడు..."

ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. బి. శ్రీనివాస్ పాడిన ఈ గోరుముద్దలను కథానాయిక వాణిశ్రీని చూసి కథానాయకుడు శ్రీధర్, రొమాంటిక్ విలన్ మోహన్‌బాబులు ప్రేమమైకంలో మెలికలు తిరిగిపోతూ పాడుతున్నట్టు చిత్రీకరిస్తారు. చిత్ర కల్పన ఫిలిమ్స్ "గోరంత దీపం" చిత్రంలో బాపు దర్శకత్వంలో ముళ్లపూడి వెంకటరమణ నిర్మించే ఈ చిత్రంలో పై ముగ్గురు నటీనటులతో బాటు రావుగోపాలరావు, సూర్యకాంతం, అల్లు రామలింగయ్య, హలం, సాక్షి రంగారావు, ముక్కామల, జయవిజయ, ఝాన్సి, కల్పన, గెస్టులుగా కాంతారావు, జి. వరలక్ష్మి, రాధాకుమారి పాల్గొంటారు. కథ : నేరేళ్ల రామలక్ష్మి. మాటలు : ముళ్లపూడి వెంకటరమణ, సంగీతం : కె. వి. మహదేవన్. గీతాలు . ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, దాశరథి. ఛాయ · ఇషాన్‌ఆర్య శిల్పం : భాస్కరరాజు కూర్పు · ఎం. రామచంద్రయ్య. సహాయ దర్శకత్వం . కె లక్ష్మినారాయణ. ప్రొడక్షన్ ఎస్ ఎస్ శర్మ

'గడుసు పిల్లాడు'లో జయమాలిని



మరోసారి ఇన్‌స్పెక్టర్‌గా ఎన్ టి ఆర్

"రామారావుగారు తొలి చిత్రం 'మన దేశం'లో ఇన్‌స్పెక్టర్‌గా నటించారు ఆ తర్వాత 'నిప్పులాంటి మనిషి' వగైరా చిత్రాలలోనూ పోలీసు అధికారిగా ప్రశంసలు అందుకున్నారు కాని, మా 'మేలుకొలుపు' చిత్రంలో వారు నిర్వహించే ఇన్‌స్పెక్టర్ పాత్ర విభిన్నంగా, వినూత్నంగా, విశిష్టంగా వుంటుంది" అన్నారు నిర్మాత అట్లూరి పుండరీకాక్షయ్య. పూర్తిగా ఔట్‌డోర్‌లో తయారయ్యే ఈ చిత్రానికి బి. వి ప్రసాద్ దర్శకుడు నాగభూషణం, ప్రభాకరరెడ్డి, కె. ఆర్ విజయ, హలం ఇతర పాత్రధారులు మాటలు గొల్లపూడి సంగీతం వేణు ఛాయ : ఎం. ఎ రహమాన్. శిల్పం తోట కూర్పు కందస్వామి నిర్మాణ నిర్వహణ ఎ. బి. ఎన్. ప్రసాద్ ఒక సరికొత్త నటి ఈ చిత్రంలో ప్రముఖ భూమిక ధరించబోతోంది

అజానుబాహులు — మరుగుజ్జులు !

"రామారావుగారితో కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో మేం నిర్మించే శృంగార హాస్యరస ప్రధాన జానపద సినిమాస్కోప్ వర్ణ చిత్రంలో ఆరడుగుల ఎత్తున్న మూడువందలమంది భారీ దృఢకాయులు, 50 మంది మరుగుజ్జులు నటించడం ఒక విశేషం" అంటారు నిర్మాత డి. రంగరాజు తిరుపతి ప్రొడక్షన్స్ వారి ఈ చిత్రానికి డి. వి. నరసరాజు రచయిత, ఎం. ఎస్ విశ్వనాథన్ సంగీత దర్శకుడు, కన్నప్ప ఛాయాగ్రాహకుడు, భాస్కరరాజు శిల్ప దర్శకుడు, జి. సత్తిరాజు ప్రొడక్షన్ కంట్రోలర్, ఆర్. విజయరామరాజు, డి. బలరామరాజు నిర్మాణ నిర్వాహకులు.

సుందర పల్లెసీమలలో స్వర్గసీమ

"సత్యవేడు తాలూకాలోని ఉరుపూరి పేటలో నిర్మాత జగదీశ్‌చంద్రప్రసాద్ (లలితా మూవీస్) గారి తండ్రి జి. సుబ్బానాయుడు (పంచాయితి సమితి ఉపాధ్యక్షులు) గారింట్లో స్వాతంత్ర్యోత్సవ శుభఘడియలలో మా 'స్వర్గసీమ' ప్రారంభోత్సవం జరిగింది. ఆ తర్వాత అరుణా నది ప్రాజెక్ట్, కైలాస్‌నాథ్ కోన వగైరా గ్రామీణ వాతావరణానికి ప్రతిబింబాలయిన సుందర పల్లెసీమలలో మొదటి షెడ్యూల్‌లోనే 9 రీళ్లకు పైగా తయారైంది" అన్నారు డైరెక్టర్ పి చంద్రశేఖరరెడ్డి. కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే రాశారు శ్రీధర్, ప్రభ, నరసింహరాజు, అల్లురామలింగయ్య, పండరీబాయి, రాధికాకిరణ్, పద్మాంజలి, లక్ష్మీకాంతమ్మ, బేబీరాణి పాత్రధారులు. నిర్మాత · పి. కొండారెడ్డి. మాటలు · అప్పలాచార్య సంగీతం . కె వి. మహదేవన్ ఛాయ : లక్ష్మణ్‌గోరే. శిల్పం · పేకేటి రంగ. ప్రొడక్షన్ వి. వి. కుమార్. స్టిల్స్. మోహన్‌జీజగన్. అసోసియేట్ డైరెక్టర్ · మన్నె రాధాకృష్ణ నిర్మాణ పర్యవేక్షణ · పి. బలరామరెడ్డి ★

సంగీతనిధి సాలు

అందరినీ ఆనందపరిచేది, ఎందరినో తన్మయత్వంలో పరవశింపచేసేది, మరెందరినో పులకరింపచేసేది ఏది అని ప్రశ్నిస్తే? సంగీతం. సంగీతం...సంగీతం అని సమాధానం వస్తుంది

''సంగీత సమ్రాట్'', ''సంగీత సార్వభౌమ'', ''సంగీత రత్నాకర'', ''స్వరబ్రహ్మ'' అనెడి సముచిత సమంజస బిరుదులచే సత్కరించబడ్డ మహా మేధావి శ్రీ సాలూరు రాజేశ్వరరావుతో జరిపిన భేటీ సారాంశం యిది

పుట్టినది ఎక్కడ ?

సంగీతం ఎక్కడ పుట్టింది అనెడి ప్రశ్నకు, బ్రహ్మలోకంలో సరస్వతీదేవి నుంచి, ద్వాపర యుగంలో కృష్ణపరమాత్ముడి మురళి నుంచి, కైలాసంలో నందీశ్వరుడి మృదంగం, పరమేశ్వరుడి శివతాండవం నుంచి, నారద తుంబురుల నుంచి పుట్టి, అది ప్రపంచ వ్యాప్తమైంది, అన్నారు శ్రీ సాలూరి

''సరిగమపదనిసల'' విభజన ప్రయోజనం ఏమిటని అడిగాను విద్వత్తు అభివృద్ధి కావడానికి, స్వరాలు సులభంగా అలవాటుపడడానికి అయ్యుంటుంది అని చెప్పి, సప్తస్వరాల్లోనే దాదాపు 6 వేల రాగాలు యిమిడివున్నట్లు,



'యమగోల'లో జయప్రద

ప్రత్యగాత్మ కొత్తది

ద్వారకా ఆర్ట్ పిక్చర్స్‌వారి ''గడుసు అమ్మాయి'', అంజలీ పిక్చర్స్‌వారి ''కన్నవారిల్లు'' చిత్రాలను, ప్రత్యేక శోభతో రూపొందించారు, దర్శకుడు ప్రత్యగాత్మ

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, లక్కినేనిగారితో కొత్త సంవత్సరంలో తీసే చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు అని పాఠకులకు తెలుసు

సెప్టెంబర్‌లో ప్రత్యగాత్మగారి కొత్త చిత్రం ప్రారంభం కాబోతూంది

నిర్మాత శ్రీ కొసరాజు భానుప్రసాద్ తలపెట్టిన నవలా చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడుగా పదవీస్వీకారం చేసి, నెల రోజులయ్యింది

ఈ నవలా చిత్రంలో మురళీమోహన్, జయప్రద ప్రధాన జంటగా నటించగలరని తెలుస్తూంది.

సెప్టెంబర్‌తో పూర్తి

సెప్టెంబర్‌లో జరిగే పాటల చిత్రీకరణతో విజయ... మాధవీ పిక్చర్స్‌వారి వర్ణచిత్రం షూటింగు పూర్తవుతుంది అనెడి ఆధారపూర్వకమైన వార్త, నిర్మాత వడ్డె శోభనాద్రిగారు చెప్పారు


జనాకర్షణీయమైన అంశాలన్నీ వున్న విజయ మాధవీ పిక్చర్స్‌వారి వర్ణచిత్రానికి నిత్యానంద్ కలం, రాఘవులు సంగీతం, సెల్వరాజ్ ఛాయాగ్రహణం, జి జి. కృష్ణారావు కూర్పు సమాన బలాన్ని చేకూర్చాయి.

సెట్ల నిర్మాణానికి కళాదర్శకుడు జి వి సుబ్బారావుగారు భారీగా ఖర్చుపెట్టిన నిజం చిత్రంలో కనిపిస్తుంది

విజయ ... మాధవీ పిక్చర్స్ వారి వర్ణచిత్రంలో అక్కినేనితో కొత్త నాయిక జయచిత్ర నటించడంకూడా మేలుచేసే అంశంగా పరిగణించవచ్చు

ఈ చిత్రంలో సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, రాజబాబు, మోహన్‌బాబు, జయమాలిని, హలం, ఛాయాదేవి, మాధవి, వై. విజయ ప్రధాన పాత్రలను పోషించారు.

''ఆలుమగలు'' చిత్ర దర్శకుడు శ్రీ తాతినేనికి విజయ...మాధవీ పిక్చర్స్ కూడా అంతే ఆనందాన్ని అందివ్వగల అర్హతను బడసియున్నదని చెప్పడానికి కారణం ... బలమైన కథాబలం, మధుర సంగీతం వుండడమే.



విజయమాధవీ పిక్చర్స్‌లో ఒక దృశ్యం

రు రాజేశ్వరరావుతో ఇష్టాగోష్ఠి

అయితే 100 రాగాలు మాత్రమే ప్రచారంలో వున్నట్లు రాజేశ్వరరావుగారు వివరించారు.

ఆరవయేటనే ప్రవేశం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అంటారు. అదేవిధంగా రాజేశ్వరరావుగారికి సంగీతంపై అభిలాష ఆయన ఆరవయేటనే ఏర్పడింది. ద్వారం వెంకటస్వామినాయుడు, పాపనాశం శివం, సైగల్, షంషుజాఖాన్ వంటి విద్వాంసులు తనను ఉద్రేకపరిచి, సంగీతంపట్ల మెండైన మోజును ఏర్పరచారు అని తన సంగీత ప్రవేశం గూర్చి, సాలూరువారు విశదం చేశారు పైగా, తండ్రి శ్రీ సన్యాసిరాజు విజయనగర ఆస్థాన పండితులుగా, సంగీతబ్రహ్మగా పేరందడం, తనయుడు రాజేశ్వరరావుకు సంగీతంపై మరింత మక్కువ ఏర్పడడానికి దోహదపడింది

కృష్ణ పాత్రధారి

రాజేశ్వరరావుగారిని, ఆయన 19వ ఏటనే హెచ్ ఎమ్ వి. కంపెనీవాళ్ళు సంగీత దర్శకుడుగా ఎంపికచేసి, ఆయనచేత మంచి మంచి రాగాలను సృష్టింపగలిగారు రామబ్రహ్మంగారు 1934 లో "శ్రీకృష్ణలీలలు" చిత్రంలో, రాజేశ్వరరావుగారిచేత కృష్ణుడి వేషం వేయించారు ఆయన ఆ చిత్రంలో పాడిన పద్యాలు పాటలు యిప్పటికీ, ఎప్పటికీ ప్రజల్లో మధురానుభూతిని కలిగిస్తున్నందుకు, ఆయన యెంతగానో మురిసి పోతారు. శ్రోతలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. "జయప్రద, ఇల్లాలు ... బాలనాగమ్మ" చిత్రాలలో రాజేశ్వరరావుగారు వేషాలు వేశారు

రాజేశ్వరరావుగారు మాష్టరీ చేసిన వాయిద్యాలు — సితార్, హార్మోనియం, పియానో, తబలా, వీణ, సారంగి మున్నగు వాయిద్యాలు

నాలుగు భాషల్లో పాటలు

ఇరవై గ్రామఫోను రికార్డులు, 131 తెలుగు, తమిళ పాటలు, 6 హిందీ, 5 కన్నడ పాటలను రాజేశ్వరరావుగారు గానం చేశారు. ఆయన పాడిన ("చల్లగాలిలో, తుమ్మెదా ఒకసారి") పాటలు ఎన్నిసార్లు విన్నా తనివితీరదు)

"పాశ్చాత్య సంగీత ప్రభావ ఫలితంగా, పాప్ మ్యూజిక్ ప్రాబల్య ఫలితంగా, క్లబ్బు డ్యాన్సుల ఉధృత ఫలితంగా. కర్ణాటక సంగీతానికి నేడు అంతగా ఆదరణ లభించడంలేదు" అన్నారు రాజేశ్వరరావు. మళ్లీ పాత బాణీలకు పాపులారిటీ రాగలదన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తపరచారు.



ఎస్. రాజేశ్వరరావు



అసాధ్యము

స్వర్గీయ ఘంటసాలగారివలె పాడగల సమర్థులు రావడం అసాధ్యమని అంగీకరిస్తూ, యిప్పుడు వస్తున్నవాళ్లలో తపన, దీక్ష, కృషి లోపిస్తున్న నిజాన్ని రాజేశ్వరరావుగారు ధృవపరచారు

ఒక చిత్ర విజయానికి సంగీత శాఖ 25 శాతం వుపకరించడం ఎంత నిజమో, సంగీతం బాగులేక దెబ్బతినడంకూడా వాస్తవమే నన్నారు, దర్శక .. గాయకుడు రాజేశ్వరరావు

సమిష్టి కృషి

"దేవదాసు మళ్లీ పుట్టాడు" చిత్రానికి ప్రముఖ దర్శకుడు దాసరి, కవి నారాయణరెడ్డి, గాయకుడు రామకృష్ణ, తను టీమ్ స్పిరిట్‌తో పని చేస్తున్నట్లు, ఆనాటి "మల్లీశ్వరి విప్రనారాయణ" చిత్రాల స్థాయి సంగీతాన్ని సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నట్లు, శ్రీ రాజేశ్వరరావు స్పష్టం చేశారు.

ఆనాటి "దేవదాసు" చిత్రంలోని పాటలను గాని, సంగీతాన్ని గాని మరిపించడం దుస్సాధ్యమే అవుతుంది. మా శక్తిమేరకు మంచి బాణీలను సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నాం, అన్నారు శ్రీ సాలూరి

రాజేశ్వరరావుగారి చిత్రాలు

ప్రస్తుతం "దేవదాసు మళ్లీ పుట్టాడు, పచ్చబొట్టు, లంబాడోళ్ల రాందాసు, అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రం, బాలయ్యగారి చిత్రం, సాకేత ఆర్ట్స్ చిత్రాలకు రాజేశ్వరరావు సంగీత సారథ్యం వహిస్తున్నారు. ★

సినిమా

తమిళ చిత్రంలో రాజబాబు

తెలుగు చిత్ర రంగంలో అగ్ర హాస్యనటుడుగా పేరందిన శ్రీ రాజబాబు, శరవణ ఫిలింస్ అధినేత ఎన్. వేలుమణిగారు నిర్మిస్తున్న తమిళ చిత్రంలో విదూషక పాత్రను పోషిస్తున్నారు.

రాజబాబును వలచి వరించిన యువతిగా తమిళ హాస్యనటి మనోరమ నటిస్తోంది.

తెలుగు పండితుడి వేషం రాజబాబుదయితే, తమిళ పంతులమ్మ వేషం మనోరమది.

ఇద్దరు ఆలుమగలయ్యారు ఒకరు చెప్పేది మరొకరికి అర్థంకాదు మొదటిరాత్రి సంభాషణానికి కూడా, ఒక అనువాదకుడు మంచం క్రింద పడుకుని, భార్యాభర్తల సంవాద సంభాషణాన్ని తర్జుమా చేస్తాడు. ఈ గమ్మత్తయిన దాంపత్యానికిగాను, దర్శకుడు దుర్గై ఒక యుగళగీతాన్ని కూడా పెట్టారు.

కృష్ణ ప్రదల కొత్త చిత్రం

"జీవనతీరాలు" చిత్రం, దర్శకుడు జి. సి. శేఖర్‌కు మంచి పేరు సాధించిపెట్టింది. మారుతీ కంబైన్స్ అధినేత శ్రీ గోపాలకృష్ణ తన రెండో వర్ణచిత్రాన్ని, ఆగస్టు 19న, వారి ఆఫీసులో ప్రారంభించి, రెండో రోజు కూడా అక్కడే జరిపారు.

"కృష్ణ... జయప్రద" ప్రధాన జంటగా, అంజలీదేవి, రావు గోపాలరావు, రాజబాబు, జయమాలిని సహాయ పాత్రధారులుగా, మారుతీ కంబైన్స్ ప్రారంభించిన రెండో చిత్రం నవంబర్ కల్లా పూర్తి అవుతుందని, దర్శకుడు శేఖర్ చెప్పారు.

ఈ చిత్రానికి సత్యానంద్ సంభాషణలను, చక్రవర్తి సంగీతాన్ని, రాజేంద్రకుమార్ కళను, స్వామి ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు.

డిశంబర్‌లో యీ కొత్త చిత్రం విడుదల కాగలదు, అన్నారు సమర్పకుడు ఏ. ఎల్. కుమార్

విశ్వనాథ్ కొత్త చిత్రం

"వేల్యూబుల్ విశ్వనాథ్" గారి దర్శకత్వంలో యువ చిత్ర వారి కొత్త చిత్రం, సెప్టెంబర్ 11న రాయలసీమలో ప్రారంభమై, వరుసగా ఎక్కంరోజులు అక్కడి పరిసర ప్రాంతాలలో పూర్తి అయ్యేవిధంగా, షెడ్యూలు వేశారు, నిర్మాత మురారి. శ్రీ విశ్వనాథ్ యీ చిత్రం ద్వారా కొత్త పుత్తేజాన్ని అందివ్వబోతున్నారు. ఈ చిత్రం ద్వారా తాళ్ళూరి రామేశ్వరి అనెడి ప్రతిభావంతు రాలిని, కథానాయికగా పరిచయం చేస్తున్నారు కథానాయకుడుగా చంద్రమోహన్‌కు మరొక మలుపునిచ్చే పాత్రను, విశ్వనాథ్ గారు సృష్టించారు సహాయ పాత్రలను అల్లురామలింగయ్య, ఈశ్వర రావు, వంకాయల సత్యనారాయణ, జి ఎస్ ఆర్. మూర్తి, పల్లవి, సుధ, జానకి, పి. ఎల్. నారాయణ, కృష్ణజీ పోషిస్తున్నారు.

యువ చిత్ర నిర్మిస్తున్న చిత్రానికి జంధ్యాల రచన్ను, మహదేవన్ సంగీతాన్ని, రాజగోపాల్ ఛాయాగ్రహణాన్ని, తోట శిల్పాన్ని, విజయ్. జయకుమార్ సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.



'మనుషులుచేసిన దొంగలు'లో కృష్ణ, మంజుల

శ్రీ దేవులపల్లి వ్రాసిన "మావి చిగురు తినగానే, కోయిల పలికేనా" అనెడి బాలు... సుశీల పాడిన యుగళగీతంతో, యువ చిత్ర వారి కొత్త చిత్రం ప్రారంభమైంది

ఈ చిత్రంలోని పాటలను దేవులపల్లి, వేటూరి సుందరరామ్మూర్తి వ్రాశారు. "సిరిసిరిమువ్వ" చిత్రంలోవలె, యీ చిత్రంలోని పాటలను కూడా ప్రతిష్టాత్మకంగా సృష్టించేందుకు, దర్శకుడు విశ్వనాథ్, సంగీత దర్శకుడు మహదేవన్ తీవ్ర కృషి చేస్తున్నారు

'శెభాష్ నెం 77'లో దీప, మురళీమోహన్



అక్బర్ అనార్కలి సలీం

"బంగారు నాయకుడు" శ్రీ ఎన్టీఆర్ దర్శకత్వంలో మధుర మనోహర మనోజ్ఞ చిత్ర కావ్యంగా రూపొందనున్న "అనార్కలి"కి, బొంబాయిలో సి. రామచంద్రగారు అయిదు పాటలకు ధ్వనిముద్రణ గావించారు

"విఖ్యాత గాయకద్వయం" మహ్మద్‌రఫీ.. సుశీలగార్లు "నువ్వా నేనా" అని పోటీపడి పాడి, అక్కడివాళ్లను ఆశ్చర్యచకితుల్ని చేశారు

ఆ పాటలను, ఎన్టీఆర్‌గారి యింట యీ విలేఖరి విన్నాడు. గంధర్వగానం అంటారే . అదే ధ్వనించింది మహ్మద్‌రఫీగారి "దమ్ము" అన్యులకు అసాధ్యమే అనిపించింది తెలుగు ఉచ్చారణ సలక్షణంగా వుంది

అక్బర్‌గా నటరత్న, సలీంగా బాలకృష్ణ, అనార్కలిగా దీప, జోదీబాయిగా జమున, తాన్‌సేన్‌గా గుమ్మడి నటిస్తున్నారు డాక్టర్ నారాయణరెడ్డిగారు "అనార్కలి" చిత్రానికి మాటలు వ్రాయడం ప్రత్యేకత.

ఎన్టీఆర్‌గారి నాలుగు పాత్రలు

"ప్రపంచ మహానటుడు" మన ఎన్టీఆర్ అని, అక్కినేని ఎన్నోమార్లు, ఎన్నో సభల్లో ప్రకటించారు అక్కినేని చెప్పినది అక్షరాలా నిజమే, మరి. "దాన... వీర... శూర... కర్ణ" చిత్రంలో మూడు క్లిష్టమైన పాత్రలను, ప్రజలు యిష్టపడేవిధంగా పోషించారు, ఎన్టీఆర్.

వచ్చే సంవత్సరం, మరో నూతన ప్రయోగాన్ని, ఎన్టీఆర్ నిర్ణయించారు. దర్శకత్వం నిర్వహిస్తూ, నాలుగు పాత్రలను పోషించడం

"విరాటపర్వం" చిత్రంలో కృష్ణ... కీచక, దుర్యోధన, బృహన్నల పాత్రలను నందమూరి పోషించబూనడం... శుభావహం. ప్రపంచ చలన చిత్ర రంగంలో ఎన్టీఆర్ అగ్రగణ్యుడు అని నిరూపించే మరొక నిదర్శనమే చతుర్ పాత్రాభినయం.



'అర్ధాంగి'లో ఒక సన్నివేశం

సినిమా

దేవదాసులా సావిత్రి

అగ్రదర్శకుడు శ్రీ దాసరి రూపొందిస్తున్న ఎనికొత్త "దేవదాసు" వర్ణ చిత్రంలో ఆనాటి పార్వతి పాత్రధారిణి సావిత్రి, ఒక ముఖ్య పాత్రను పోషించడం, శుభావహం

శరత్ అపూర్వ సృష్టి "దేవదాసు" "ఆ చిత్రానికి పనిచేసిన వారందరు నిష్ణాతులు ఆ చిత్రంలోని సంగీతాన్ని, సంభాషణాన్ని యీ చిత్రం మరిపిస్తుంది అని అంటే .. అది ఆత్మవంచనే అవుతుంది. మా శక్తిమేరకు మంచి ఫలితాన్ని యివ్వడానికి ప్రయత్నిస్తాం."

ఆ "దేవదాసు" తర్వాతే ఏ దేవదాసయినా అని దాసరిగారు అనడం...ఆయన విశాల హృదయానికి, విధేయతా లక్షణానికి నిదర్శనం.

"దేవదాసు మళ్లీ పుట్టాడు" చిత్రం గూర్చి చిత్ర నాయకుడు రెండు ప్రశంసావాక్యాలు నుడివారు "దాసరిగారి పాత్రల అల్లిక, కథ సంవిధానం చక్కగా వుంది."

దేవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ రంగుల్లో నిర్మిస్తున్న "దేవదాసు మళ్లీ పుట్టాడు" చిత్రానికి కొత్త టెక్నికల్ యూనిట్ పని చెయ్యడం కూడా శుభసూచకమే

అక్కినేనిగారి చిత్రానికి కె. ఎస్. మణి, బాలు, భాస్కరరాజు పని చెయ్యడం దీంతోనే ప్రారంభం అలాగే రాజేశ్వరరావుగారు సంగీతం సమకూర్చి కూడా మూడేండ్లు దాటింది

"అక్కినేని దాసరి . వాణిశ్రీ" గార్ల మొదటి చిత్రం కూడా యిదే ఈ చిత్రంలో సుమ్మడి, "షావుకారు" జానకి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య సహాయ పాత్రధారులు

సెప్టెంబర్ 20 న ప్రారంభమయ్యే యీ చిత్రం డిశంబర్‌కల్లా పూర్తి అవుతుందని, నిర్మాతలు శ్రీనివాసులు పాండురంగప్ప తెలిపారు



'నా ప్రాణంలో ప్రాణం'లో
శోభన్‌బాబు, జయచిత్ర

పద్మనాభం తీసే కామెడీ క్రైమ్

"దేవత శ్రీరామ కథ. మర్యాదరామన్న. కుమ్మరిమొల్ల . పొట్టిప్లీడరు" వంటి చిత్రాలను అందించిన దర్శక . . విదూషక నటుడు శ్రీ పద్మనాభంకు కొత్త ఆలోచన మొలకెత్తింది అదేమిటన

నవంబర్ ... డిశంబర్ మాసాలలో "కామెడీ క్రైమ్" కథను సృష్టించి, కొత్త సంవత్సరంలో వినూత్న సంవిధానంతో కూడిన "కామెడీ క్రైమ్"ను, తన దర్శకత్వంలో నిర్మించాలని నిర్ణయించారు

ఇంతవరకు కామెడీలో క్రైమ్‌ను యెవ్వరూ తలపెట్టలేదు గనక, పద్మనాభంగారి కొత్త ఆలోచన సత్ఫలితాన్ని యిచ్చే అవకాశం వుంది.

మాడా ఎంత పెరిగాడు

"అంతా వాడి లీల" అంటారు, నేటి అగ్రశ్రేణి హాస్యనటుడు మాడా.

ఇంజనీరుగా ఉద్యోగం చేస్తూ, జర్నలిస్టుగా పిచ్చాపాటీ వ్రాసుకుంటూ, జీవితాన్ని సాగించ దలచిన మాడా ఏమిటి ? తెలుగు చిత్రరంగంలో హాస్యనటుడుగా స్థిరపడడం ఏమిటి ?

"అదే విధి లిఖితం. మనందరం ఆ జగన్నాటక సూత్రధారి గీచిన బొమ్మలం." అని మాడా అన్నప్పుడు, అతని కళ్లంట నీళ్లు రాలాయి.

ఎందుకండీ ఆ కన్నీళ్లు అని అడిగాను.

"నా గురుదేవులు స్వర్గీయ ఆదుర్తి బ్రతికివుంటే, నేటి నాయీ స్థానాన్నిచూచి యెంత గర్వించేవారో" అన్నారు నమ్రత, వాత్సల్యంతో మాడా.

వీనస్ పిక్చర్స్ చిత్రం ఎప్పుడు ?

"సుమంగళి, పవిత్రబంధం, మంచివాడు" వంటి శతదినోత్సవ చిత్రాలను అందించిన, నిర్మాత గోవిందరాజన్‌గారిని, యిటీవల విజయా గార్డెన్‌లో కలిశాను.

మీ కొత్త చిత్రం ఎప్పుడు అని ప్రశ్నించాను "హైద్రాబాదులో నిర్మించే వుద్దేశ్యం వుంది వి. మధుసూదనరావుగారు దర్శకుడు" అని వీనస్ పిక్చర్స్ అధినేత అన్నారు.

మూడు హిట్ చిత్రాలకు కారకుడుగా వున్న కథానాయకుడే, గోవిందరాజన్‌గారి కొత్త చిత్ర నాయకుడుగా వుండే అవకాశం వుంది కదూ!

ప్రస్తుతం కథల చర్చ జరుగుతున్నట్టు, శ్రీ గోవిందరాజన్ చెప్పారు

అదృష్టవంతుల రెండో కలయిక

"అడవిరాముడు" చిత్ర విజయానికి కారణ కర్తలయిన "నటరత్న" శ్రీ ఎన్టీరామారావు, దర్శకుడు రాఘవేంద్రరావుగార్లు రెండోసారి కలిసి పని చేస్తున్న నిజం పాఠకులకు ఆనందదాయకమైన విషయమేగా !

వీరరసం . శృంగారరసం . . కరుణరసం . . హాస్యరసం సమపాళ్లలో వున్న స్వారస్యమైన కథను శ్రీ డి వి. నరసరాజు వ్రాసి, ఆ కథకు ఆయనే సంభాషణలు వ్రాసే పనిని కూడా చేపట్టారు

చాలా సంవత్సరాల తరువాత శ్రీ ఎన్టీఆర్-



'వస్తాడే మా బావ'లో హలం, గిరిబాబు

"కత్తివీరుడు"గా జానపద స్కోప్ కలర్ చిత్రంలో నటించడం, గమనించదగ్గ విషయం


అదృష్టాన్ని నూరుశాతం తమదిగా చేసుకున్న యిద్దరు ప్రతిభావంతులు (ఎన్టీఆర్... కె. ఆర్. ఆర్.) కలిసిన చిత్రాన్ని (కలర్ స్కోప్) డాక్టర్ డి వి. ఎస్ రాజు తంపెట్టారు. కొత్తతరహా జానపదాన్ని నిర్మించడానికి నిర్మాత రంగరాజుగారి ప్రయత్నానికి, ఆర్ విజయ రామరాజు, బలరామరాజు నిర్మాతలుగా వుంటారు

తిరుపతి ప్రొడక్షన్స్ వారి ఈ చిత్రానికి విశ్వనాధన్ సంగీతాన్ని, భాస్కరరాజు శిల్పాన్ని, కన్నప్ప ఛాయాగ్రహణాన్ని, సత్తిరాజు ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు

"ఎన్టీఆర్... కె. ఆర్ ఆర్" గార్లతో యీ రెండో కలయిక వినూత్నమైన వసూళ్ళ విజయాన్ని సాధించుగాక!

'తల్లే చల్లని దైవం'లో ప్రభ, అంజలీదేవి





శ్రీమతి సావిత్రి అభినందన సంఘం (మద్రాసు) వారు సెప్టెంబరు 15న నటి శిరోమణి సావిత్రిని సన్మానించారు. సభకు అధ్యక్షత వహించిన ఆం.ప్ర. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నటి సావిత్రికి వెండిదీపపు సెమ్మెని బహూకరిస్తూ "కొత్త జీవితానికి కొత్త వెలుగు" అన్నారు సంఘం తరఫున కన్వీనర్ శ్రీ టి.వి.కె. శాస్త్రి శ్రీమతి సావిత్రికి బంగారు నెక్లెస్‌ని బహూకరించారు. నటీమణులు కుమారి వాణిశ్రీ, కుమారి జయప్రదలను కూడా చిత్రంలో చూడవచ్చు.

ఎన్టీఆర్‌ది పవిత్రహృదయం

ఎన్టీఆర్‌గారిది దొడ్డమనసు. తన పట్ల ప్రేమాభిమానం ప్రదర్శించే వ్యక్తులకు, ఆయన ఎన్నోవిధాలుగా సహాయాన్ని అందిస్తూవుంటారు

రామారావుగారిని ఆత్మీయుడుగా, గురువుగా, దైవంగా కూడా భావించే వ్యక్తి ఒకరున్నారు. ఆయన పేరు సి. ఎస్. రాజు. లోగడ ఎన్టీఆర్ గారితో రెండు చిత్రాలు నిర్మించారు

దెబ్బతిన్న సి. ఎస్ రాజుకు, ఎన్టీఆర్‌గారి

సినిమా

అభయం, ఆశీర్వాదం లభించాయి.

జయలక్ష్మి మూవీస్ పేరిట యార్లగడ్డ నాయుడమ్మ, లక్ష్మయ్యచౌదరిగార్లు తలపెట్టిన ఎన్టీఆర్‌గారి చిత్రానికి సి. ఎస్. రాజు నిర్మాత "యాక్షన్ చిత్రాల దర్శకుడు" శ్రీ ఎస్. డి లాల్ ... "సూపర్ స్టార్" శ్రీ ఎన్టీఆర్‌గార్ల కాంబినేషన్‌లో ఒక విమాత్న చిత్రాన్ని సి ఎస్ రాజు అందివ్వడానికి పూనుకున్నారు.

భేష్, నాగేష్

నిర్మాత రామానాయుడుగారు ధైర్యంచేసి, హాస్యనటుడు శ్రీ నాగేష్‌కు దర్శకత్వాన్ని (మొరటోడు) అప్పగించినందుకు, అతగాడు తన అధిక్యతను ప్రూవ్ చేసుకొంటున్నట్టు తెలిసింది

సారథీ స్టుడియోలో జరిగిన పక్షం రోజుల షెడ్యూలుతాలూకు రషస్‌ను, అనేకులు చూచారు అందరు "భేష్, నాగేష్", "సింప్లీ సుపర్బ్", అంటూ దర్శకత్వాన్ని మెచ్చుకున్నారు.

"మొరటోడు" వర్ణచిత్రంలో సత్యనారాయణ ఎంత పేరు తెచ్చుకోగలరంటే... ఆనాటి "బంగారు పాప" చిత్రంలో రంగారావుగారు తెచ్చుకున్నంత.

ముఖ్య పాత్రలను జయసుధ, శుభ, రమాప్రభ, ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రాజబాబు, మోహన్‌బాబు పోషిస్తున్నారు. తెలుగు రంగానికి మరొక మాణిక్యాన్ని (నాగేష్) అందిస్తున్న సురేష్ అధినేతను అభినందించాలి.

తొమ్మిది చిత్రాల్లో ఈశ్వరరావు

దర్శకుడు దాసరిది మంచిచెయ్యి గాబట్టే, ఆయన ద్వారా పరిచయం అయిన నటీనటులు చిత్ర చిత్ర ప్రవర్ధమానమవుతున్నారు.

నేటి మురళీమోహన్, మోహన్‌బాబుగార్లు ఆనాడు దాసరిగారి దీవెనలతో తెర జీవితం ప్రారంభించినవాళ్ళే

"స్వర్గం ... నరకం" చిత్ర నాయకుడుగా ఈశ్వరరావును, దాసరి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు.

ఈరోజున ఈశ్వరరావుకు తొమ్మిది చిత్రాలు వచ్చాయి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని, అందరికీ పన్నె తేవడానికి ఈశ్వరరావు ప్రయత్నించాలి

— శ్రీనివాస్ ★

విజయవంతం అయ్యే చిత్రాలు

- రామానాయుడు

సరయిన పద్ధతిలో ప్రణాళిక ప్రకారం నిర్మాణం జరిగిస్తే తెలుగు చిత్రాల ఖర్చు కొంతవరకు తగ్గించవచ్చునని ప్రముఖ నిర్మాత శ్రీ డి. రామానాయుడు చెప్పారు. తన చిత్రం 'మొరటోడు', షూటింగ్ సందర్భంలో ఆయన విజయవాడకు వచ్చారు. చినకాకానిలో ఆయనను నేను కలుసుకొన్నప్పుడు ఎంతో స్నేహపూర్వంగా నాతో మాట్లాడారు. చిత్రాలమీద ఎక్సైజ్ లెవీ గురించి ప్రస్తావించి ప్రింటు ఖర్చు చాలా పెరిగిపోయిందని ఆయన చెప్పారు.



ఒక చిత్రం లక్ష్యం ప్రధానంగా ప్రేక్షకులకు ఆనందం కలిగించడమేనని, వారిని ఆకర్షించడమే లక్ష్యమని తనఅభిప్రాయమని శ్రీ రామానాయుడు అన్నారు. ఫలానా పద్ధతిలో కథ వుంటే లేదా చిత్రం వుంటే అది విజయవంతం అవుతుందనే సూత్రమేమీ లేదని, కేవలం వినోదం కలిగించే చిత్రాలనయినా ప్రేక్షకులు ఆదరించకపోవచ్చునని ఆయన అన్నారు. ఇంతకుముందు వచ్చిన ఇతివృత్తాలే కొద్ది మార్పులతో మళ్ళీ మళ్ళీ వస్తున్నాయి వాటిలో కొన్నయినా విజయవంతం అవుతున్నాయి. కారణం ఏమిటి? ఆ ఇతివృత్తాన్ని ప్రేక్షకులకు చూపించిన పద్ధతి, కథను నలుచుకొన్న (ట్రీట్‌మెంట్) పద్ధతి దాని విజయానికి కారణమని తాను అనుకొంటున్నానని శ్రీ రామానాయుడు వివరించారు. ఆ సందర్భంలో కథావస్తువు గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఒక కథ గురించి నలుగురైదుగురు రచయితలు చర్చించి ప్రజాభిమతానికి సన్నిహితంగా వుండేట్లు రూపొందించడం శ్రేయస్కరమని ఆయన చెప్పారు

అటు తరువాత చిత్రాలలోకి కొత్త నటీనటులను తీసుకొనటం గురించి ఆయన ప్రస్తావించి పూర్తిగా అనుభవజ్ఞులయిన పాత నటులతోనైనా చిత్రాన్ని నిర్మించాలి, లేదా పూర్తిగా కొత్త నటీనటులతోనయినా నిర్మించాలి; అంతేగాని కొంతమంది అనుభవజ్ఞులతో మరికొంతమంది కొత్తవారు నటించే చిత్రం దెబ్బతినే ప్రమాదం కలదని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు అందుకు ఉదాహరణలుగా కొన్ని హిందీ చిత్రాలను ఆయన పేర్కొన్నారు

వ్యాపారరీత్యా విజయవంతమైన చిత్రం అంటే బాగా డబ్బు సంపాదించిన చిత్రం విధిగా కళాఖండం కూడా అయివుండాలన్న సిద్ధాంతం యేమీ లేదని శ్రీ రామానాయుడు అన్నారు

— వి ఎస్ అవధాని ●



లక్ష్మీ జ్యోతి ఫిలింస్...

చిల్లరకొట్టు చిట్టెమ్మ

కలర్

నిర్మాత: ఆర్.యస్.రాజు

కథ-మాటలు: దాసం గోపాలకృష్ణ సంగీతం: రమేష్‌నాయుడు

తారకరామ... నవభారత్... శ్రీతారకరామ

THARAKARAMA

దోషిలాగా లోకుల కళ్లకు కన్పించేవిధంగా నిరూపించాను. అదిమరీ!...''

జానకి మాటలకు మధ్యలో అడ్డుకున్న పరంధామయ్య రుద్ధకంఠంతో —

''ఆనాడు అది చదువుకుంటానంటే చాంధాసన భావాలతో ఆడపిల్లకి చదువా? అని మానిపించాను. చిన్న వయస్సులోనే వివాహం చేశాను. మారుతున్న రోజులతోపాటు మనం కూడా మారాలి! అనేది నేను చాల ఆలస్యంగా తెలుసుకున్నానమ్మా! నేను చెయ్యలేని పని నువ్వు చేశావు. నీ ఋణం నేనుగాని పార్వతిగాని ఎప్పటికీ తీర్చుకోలేం! ఈ ఇంట పెద్ద ఆడదిక్కు లేని లోటు తీర్చావమ్మా!'' అన్నాడు.

''నా బాధ్యత అనుకున్నది నేను చేశాను. మామయ్యా! మీరిక ఏ విషయం గురించీ బాధ పడనవసరంలేదు!''

''నీమీద మోయరాని బాధ; బరువు పెట్టి నాకేమీ కానట్టే ప్రవర్తించుతున్నాను. నువ్వింత తెలివిగా ప్రవర్తించబట్టే మనిద్దరం బైట పడకుండా వుండగలిగాం! పెద్దదానివి! పార్వతి మంచి చెడులు నిర్ణయించేదానివి! తిట్టే అర్హత కూడా నీకున్నదమ్మా! నేను వున్నా లేకపోయినా పార్వతి బాధ్యత నీది!'' సంతృప్తిగా అన్నాడు.

''అలాగే మామయ్యా! ఏ లోటూ రాకుండా చూసుకునే బాధ్యత నాది!'' అడుగుల చప్పుడు వినిపించటంతో ఆ సంభాషణను మరో విషయం మీదకి మరలించింది జానకి.

ఆ తరువాత కొద్ది నెలలకే జగన్నాధం గోపాలం వేర్పుబోయారు. పరంధామయ్య గోపాలం దగ్గిరే వుంటాననటంతో తన పీడా వదిలిందన్నట్లుగా సుభద్ర ఎంతో సంతోషించింది. జానకి పరిరక్షణలో హాయిగా నిశ్చింతగా కాలం గడుపుతున్నాడు పరంధామయ్య! గోపాలం లేని సమయం చూసి పార్వతి గురించి యిద్దరూ చర్చించుకునేవారు! జానకి పనిమీదగాని; పేరంటానికిగాని బైటికి వెళ్లితే పార్వతి సంగతి ప్రస్థాపనగా తీసుకువచ్చేవారు అమ్మలక్కలు! అలాంటివాళ్లకి గట్టిగా జవాబు చెప్పి వాళ్ల నోరు మూయించేది. జానక్కి భయపడి ఎవరూ మరోసారి పార్వతి విషయం ఎత్తటం మానివేశారు. ఎదుట పార్వతి విషయం ప్రస్థావించకపోయినా చాటునయినా విమర్శించుకుంటూ వుండేవాళ్లు! వితంతువు అయిన పార్వతి లేచి వెళ్లిపోవటం అనేది చాలా తప్పుగా భావించేవారు. ఈ కారణంచేత పరంధామయ్య కుటుంబాన్ని చిన్నచూపు చూడటం మొదలుపెట్టారు. ఆ పల్లెటూరిలో ఎవరింటిలో పేరంటం జరిగినా ముందు పిలిచేది సుభద్రా జానకిలని! అలాంటిది రాను రాను అసలు పిలవటమే మానివేశారు!

జగన్నాధం పొలం వెళ్తున్నా వస్తున్నా అతని వెనుకనుంచి నవ్వేవారు. గోపాలం పంచాయతి తరపున గ్రామంలో ఏ తగవు తీర్చబోయినా ''తనిల్లు చక్కబెట్టుకోలేకపోయాడు గాని; పెద్దమనిషిగా తీర్పు ఇవ్వవచ్చాడని!'' గుసగుసలు పోయేవారు. గోపాల్నానికి ఎంతో బాధగా ఉండేది.

రాగబంధం

[22 వ పేజీ తరువాయి]

పార్వతి గుర్తువస్తేనేచాలు! మండిపడి పోతుండేవాడు!

సుబ్బయ్య మాష్టారి ద్వారా పార్వతి యోగక్షేమాలు జానకి తెలుసుకోవటం; తనకి సాధ్యమయినంత వరకూ ఆర్ధికంగా సుబ్బయ్య మాష్టారి ద్వారా పార్వతికి అందచేయటంలో జానకి తన పెద్దరికం నిలబెట్టుకునేది. మరో రెండేళ్లకు రామనాథం స్వంతంగా చిన్న వ్యాపారం పెట్టటం; ఆ సంవత్సరంలోనే మంచి లాభాలు చూపించటం; పార్వతి తొలుచూలు మగపిల్లవాడిని ప్రసవించటం; లాంటి విషయాలు జానకి విని సంతోషపడింది.

''పార్వతి లక్షణంగా పెళ్లి చేసుకుని పట్నంలో వుందని; తాను వాళ్లిద్దరిని చూశానని! ఒక మగపిల్లవాడు కూడానని!'' సుబ్బయ్య మాష్టారు పట్నం నుంచి వచ్చిన తరువాత కావాలనే గోపాలం చెవిన వేశాడు. చెల్లెలి మాట వింటూనే మండిపడ్డాడు గోపాలం.

''ఆ భ్రష్టురాలి సంగతి నాదగ్గిర ఎత్తవద్దు! మా యింటి గుమ్మందాటి బైటికి అడుగుపెట్టిననాడే అది చచ్చిపోయిందని!''

జవాబు చెప్పి విసురుగా ఇంటికి వచ్చి ఆ విషయం జానక్కి చెప్పి శాంతపడ్డాడు. సుబ్బయ్య మాష్టారు అలా ఎందుకు చెప్పారా? అని ముందు జానకి ఆశ్చర్యపోయిందిగాని; ఏదో కారణం వుంటేనేగాని మాష్టారు చెప్పరనుకుంది. లోలోపల సంతోషించినా పైకి మామూలుగాను; అదొక సాధారణ విషయం విన్నట్లుగా తల పంకించి వూరుకున్నది. పార్వతి అలా వెళ్లిపోయి వివాహం చేసుకోగల శక్తి వెనుక తన భార్యా, తండ్రి అన్న సంగతి గోపాలానికి తెలిసిననాడుఅతని మనస్థితి ఎలా వుంటుందో ఊహించటమేదుర్లభం.

పార్వతి విషయం నలుగురికీ తెలియటమే మంచిదనుకున్నాడు పరంధామయ్య! తన కూతురు ఏమీ తప్పు చేయలేదని; సలక్షణంగా వెళ్లి వివాహం చేసుకుని హాయిగా కాపురం చేసుకుంటున్నదన్న తృప్తి పరంధామయ్యకి వున్నది. ''రెండవ కాన్పులో పార్వతికి చావు పరిస్థితి కొద్దిలో తప్పిపోయిందని; యింక సంతానం లేకుండా ఆపరేషన్ చేశారన్న'' పిడుగులాంటి వార్త మాష్టారు తెచ్చేసరికి జానకి మనసు నిలువలేక పోయింది. మాతృమూర్తిగా ఆడబిడ్డని చూసుకోవాలన్న తపనకూడా కలిగింది. పార్వతిని ఏ విధంగా వెళ్లి చూడాలా? అన్న ఆలోచనతో నిరంతరం గడిపేది.

తనకి అనారోగ్యంగా వున్నదని నాలుగు రోజులు మంచం ఎక్కి చివరికి బస్తీకి వెళ్లి లేడీ డాక్టర్‌కి చూపించుకుని వస్తానని గోపాలాన్ని వప్పించి వెళ్లి హాస్పటల్‌లో వుండగానే పార్వతిని చూసింది. చాలాకాలం తరువాత వదినా ఆడబిడ్డ చూసుకోవటంతో యిద్దరికీ ఆనందాశ్రువులు పొరలిపోయాయి. దబ్బపండులాగా వున్న పసివాడిని చేతుల్లోకి తీసుకుని ముద్దాడింది జానకి.

అప్పుడే రామనాథం పెద్దకొడుకుని వెంట బెట్టుకుని పార్వతికి బ్రెడ్, కాఫీ తీసుకునివచ్చాడు జానకిని చూస్తూనే చేతులెత్తి నమస్కరించాడు వ్యాపార బాగోగుల గురించి చాలాసేపు ముగ్గురూ మాట్లాడుకున్నారు.

''ఈ యిద్దరిలో నీ అల్లుడెవరో ఎంచుకుని వెళ్లు వదినా?'' జానకి ప్రయాణం అవ్వాలని అనుకుంటుండటంతో;

''ఆలూ లేదు చూలూ లేదు! అల్లుడి పేరు సోమలింగం అన్నట్టున్నదమ్మా నీ మాట? నీ కసలు కోడలే లేదన్న సంగతి మర్చిపోయావు!'' అంది జానకి నవ్వుతూ;

''ఏమంత వయస్సు మించిపోయిందని అంత బాధ పడతావు? తప్పకుండా నీకు తొలి కాన్పులో ఆడపిల్లే పుడుతుంది సుమా!''

''గ్యారంటీ ఏమిటబ్బా??...''

''ఒకడినే అల్లుడుగా ఎంచుకోకండి అక్కయ్యగారూ? ఇద్దరు ఆడపిల్లల్ని కనండి! ఆ ఇద్దరూ వీళ్లిద్దరికి భార్యలయిపోతారు! మీరు సంబంధాల కోసం వెతికి వెతికి శమపడనవసరం వుండదు!'' అన్నాడు రామనాథం నవ్వుతూ; అలా మరో గంట నవ్వులతో ఛలోక్తులతో గడిచిపోయింది. ఆ సాయంత్రం బస్సుకే తిరిగి యింటికి వచ్చేసింది. అలా తరచూ కలుసుకుంటూ వుండగానే జానక్కి నెల తప్పటం; ఇంట్లోనుంచి కదలటానికి వీలులేకపోయింది. ఈ సంగతి తెలిసిన పార్వతి యెంతగానో సంతోషించింది ఆడపిల్ల పుట్టాలని; తన కోడలు కావాలని రామనాథం దగ్గిర పదే పదే అనేది పార్వతి. మరో ఆరు నెలలకి సుబ్బయ్య మాష్టారు గుండెనెప్పి అంటూనే మాట్లాడుతున్నవాడు అలాగే ప్రాణాలు విడిచాడు. అప్పటినుంచీ పార్వతి విషయాలు జానక్కి తెలియకుండాపోయాయి. ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినా ప్రమాదమని గ్రహించిన జానకి తనకి ఆడపిల్ల పుట్టిందని మాత్రం పార్వతికి చాటుగా ఉత్తరం వ్రాసి తెలియచేసి తన బాధ్యత తీరిందని అంతవరకే సంతోషించింది:

మరో రెండు సంవత్సరాలు కాలచక్రంలో కలిసిపోయాయి. పరంధామయ్యకి వయస్సు తెచ్చిన వ్యార్థక్యంవల్ల మంచంపట్టి అవసానదశకి చేరుకున్నాడు తను కష్టపడి పెంచి పెద్దచేసిన తన ముగ్గురు బిడ్డలూ సుఖంగానే కాపురాలు చేసుకుంటున్నారన్న తృప్తి ఆయన చివరి శ్వాస వరకూ వుంది. అంతకంటే ఏ తండ్రీ యింకేం కోరుకుంటాడు? పార్వతి మగపిల్లల నిద్దరిని తను చూడకపోయినా జానకి ద్వారా విని హర్ష పులకితుడై చివరి శ్వాస నిశ్చింతగా చిన్నకోడలి చేతుల్లో వదిలాడు

పరంధామయ్య అవసానదశలో పార్వతి వితంతువుగానే ఆ ఇంట వుండిపోయేది. పార్వతిని గురించి దిగులుతో ఎప్పుడో మరణించేవాడు కూతురిని చూపినప్పుడల్లా ''తన గుండెలపైన కుంపటి'' అని కుమిలిపోయేవాడు ఇప్పుడలా కాకుండా చిరునవ్వుతో —

''సుఖంగా జీవించమని'' ఆశీర్వదించుతునే కళ్లు మూశాడు. [ఇంకా వుంది]


ఉచితం
బినాకా టూత్‌బ్రష్



బినాకా టాప్ టూత్‌పేస్ట్ కొనండి. మరి భారతదేశపు అత్యధికంగా అమ్మకంగల టూత్‌బ్రష్ పొందండి. బినాకా ఎడల్ట్ స్టాండర్డ్ **ఉచితం.**

నదుపాయంతః పట్టణాలలోనే చిల్లరగా లభిస్తుంది సరుకు ఉన్నంతవరకే!
హైదరాబాద్, సికింద్రాబాద్, నిజామాబాద్, వరంగల్/
హనుమకొండ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు,
గుడివాడ, తెనాలి, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి,
కినాడ, విశాఖపట్టణం, విజయనగరం,
తాడేపల్లిగూడెం, భీమవరం, అమలాపురం, కర్నూలు, అనంతపూర్, తిరుపతి, శ్రీకాకుళం.

బినాకా టాప్ మీకు తాజాదనపు అనుభవాన్ని నమ్మకమైన సంపూర్ణపు నోటి రక్షణనిస్తుంది.



మాయాజాలం మతికట్టు



విద్య అనేది వినియోగాన్నిబట్టి వుంటుంది.

ఆనందం కావాలి– వినోదం అనుభవించాలి. వినోదింపజేసేవా రుండాలి. నరాలు సడలి దేహానికి హాయి కలుగుతుంది. కొంచెం సేపయినా బరువు బాధ్యతలను మరచిపోవడానికి ఏదో ఒక వినోదం అవసరం. ఎవరికి కావలసిన వినోదం వారు అనుభవిస్తూండడం మామూలే- సహజమే

ఆసక్తిగలవారికి విజ్ఞానానికి తోడు వినోదాన్ని కూడా అందించగల విద్య ''మతి కట్టు'' విద్య.

మాట వరుసకు వినోదాన్ని అందించే వింత చదరాల వింత చరిత్ర చూద్దాము.

వింత చదరాలు అన్ని దేశాలలోను చాలా ప్రసిద్ధి పొందాయి. వీటిని మొదట మన దేశంలోను, చైనా దేశంలోను కనుగొన్నారు.

ఈ చదరాల గళ్లలో ఏ పంక్తి సంఖ్యలు కూడినా ఒకే సంఖ్య రావటంచేత ఈ చదరాలలోని సంఖ్యలన్నీ చాలా శక్తివంతమైనవని నమ్మేవారు

రక రేకులమీదా, తాయెత్తులమీదా యీ చదరాలను గీసి ప్రజలను భయభ్రాంతుల నుంచి రక్షిస్తున్నట్లు ప్రవర్తించేవారిని కొన్ని ప్రాంతాలలోని పూర్వాచార పరాయణులు నమ్మేవారు. ఈ వింత చదరాలనే ఇంగ్లీషులో ''మాజిక్ స్క్వేర్సు''అంటారు

కార్నియల్ అగ్రిప్పా అనే యూరపు దేశస్థుడు శని, బృహస్పతి, కుజుడు, రవి, శుక్రుడు, బుధుడు, చంద్రుడు అనిపేర్లు పెట్టి కొన్ని చదరాలను తయారు చేశాడని తెలుస్తున్నది.

రెవ రెండ్ ఆర్. ఫాస్టర్ అనేయూరపు దేశస్థుడు మనదేశంలో 'నాసిక్' సమీపంలో కొన్ని రాగిరేకులపై ఈ చదరాలు గీయడాన్ని కనుగొన్నాడు.

ఎమాన్యుయల్ మెస్కో పోలస్ అనే వ్యక్తి. ఈ చదరాలను గురించి యూరపు వారికి తెలియ జేశాడు.

మాజిక్ స్క్వేర్సు

వెండి ప్లేట్లపై చెక్కిన ఈ చదరాలు ప్లేగునునివారిస్తాయని కూడా కొన్నిదేశాలలో నమ్మేవారు.

ఆల్బర్ట్ డ్యూరల్ అనే యూరపు దేశస్థుడు గీసిన (1వ చిత్రంలోసూచించిన) యీ చదరాన్ని దగ్గర ఉంచుకుంటే దుఃఖం పోతుందని నమ్మేవారు.

ప్రతి చదరంలోను, నిలువుగా గాని అడ్డంగా గాని, అయి మూలగా గాని గడులలోని సంఖ్యలను కూడితే ఒకమొత్తం వచ్చే చదరాన్ని 'వింత చదరం' అంటారు. ఈ చదరంలో ఒకసారి వాడిన సంఖ్యను మళ్ళీ వాడకూడదు.

చదరాలు రెండు రకాలు: 1.బేసిక్రమం చదరాలు. 2. సరిక్రమం చదరాలు.

ఉదాహరణకు 2వ చిత్రంలో సూచించిన మూడవ క్రమం చదరాన్ని చూడండి.

చదరంలో మూడు నిలువు వరసలు, మూడు అడ్డువరుసలు ఉన్నాయి. చదరంలో $3^2=9$ గడులున్నాయి ఈ తొమ్మిది గడులను 1 నుండి 9 వరకు గల అంకెలతో నింపారు. ఈ చదరంలో నిలువుగాగాని, అడ్డంగాగాని, అయిమూలగాగాని గడులలోని సంఖ్యలుకూడితే15రావడం గమనించవచ్చు.

16	3	2	13
5	10	11	8
9	6	7	12
4	15	14	1

(1)

ఒకసారి వాడిన సంఖ్య మరల చదరంలో వాడకుండడం, పంక్తి, సంఖ్యల మొత్తం ఒకేసంఖ్య వచ్చేట్లు సంఖ్యలను గడులలో అమర్చడం ఈ చదరాలలోని ప్రత్యేకత.

ఒక చదరంలో పంక్తిలోని వరుస సంఖ్యల మొత్తం ఎలా తెలుసుకోవాలో తెలుసుకుందాము.

పై చదరాలలోని గడులను 1, 2, 3, 4...అనే సంఖ్యల చేతనే పూరించి, పంక్తిలోని సంఖ్యల మొత్తం ఒకే సంఖ్య వచ్చేటట్లు గడులలో అమర్చడం జరిగింది.

చదరాన్ని 1, 2, 3, 4.అనే వరుస సంఖ్యలనేడపయోగించి నింపితే గడులలోని పంక్తి సంఖ్యల మొత్తం యీ క్రింది సూత్రం ప్రకారం కనుగొనవచ్చు.

ఉదాహరణకు : n-వ క్రమం చదరంలో n^2 గడులుంటాయి. యీ n^2 గడులను 1 నుండి n^2 వరకు గల సంఖ్యలతో పూరించవచ్చు. ఈ చదరం పంక్తి సంఖ్యల మొత్తం $= n\frac{(n^2+\ )}{2}$ అను సంఖ్య వచ్చేటట్లు అమర్చాలి.

అంటే 3వ క్రమం చదరంలో $3^2=9$ గడులున్నాయి. ఈ గడులను 1,2,3,4, 5, 6, 7, 8, 9 అనే అంకెలతో పంక్తి సంఖ్యల మొత్తం $= 3\frac{(3^2+1)}{2} = 3\frac{(9\ \ 1)}{2} = 15$ వచ్చేటట్లు అమర్చాలి

ఇట్లాగే మీరూ కొన్ని చదరాలను పూరించి చూడవచ్చు.

- భావరాజు కామేష్

4	9	2
3	5	7
8	1	6

(2)

హైదరాబాద్ నోట్ బుక్

ఎస్. వి. రమణారావుకు 'సంస్కృతి బంధు' బిరుదు :

గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ వరకాలపేట తారం అన్నట్టు ఎల్లాపెట్టినింపగల పటాలకే సన్మానం జరిగే ఈ రోజుల్లో తెరవెనుక వుండి సంస్థలకు సారథ్యంవహించే వారిని పట్టించుకునే దెవరు? కాని, దానికి విరుద్ధంగా మిత్రులు శ్రీ ఎస్.వి.రమణారావు [అనువాదశాఖడిప్యూటీ డైరెక్టర్]కు నేతాశాలలో, పూర్ణకుంభప్రత్యుత్థానంతో సన్మానం జరుగడం నామటుకు నాకు ఆశ్చర్యం కలిగింది. ఆగస్టు 28వ తేదీన పద్మాఆర్ట్స్ థియేటర్స్ ద్వితీయవార్షికోత్సవంలో ఈ సన్మానం జవహర్‌లాల్ భవన్‌లోని ఎంగ్రాప్రియదర్శిని హాలులో ప్రముఖసినీతార శ్రీమతి జమునారమణారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. దాదాపు 20 సాంస్కృతిక సంస్థలు శ్రీ రమణారావుగారి పూలమాలలతో, శాలువలు, నూతనవస్త్రాలతోనూ అలంకరించారు.

అంతర్జాతీయ తెలుగు సంస్థ మూడు పుస్తకాలు :

అంతర్జాతీయ తెలుగుసంస్థ తన కర్తవ్య నిర్వహణలో ఏమరక విదేశాలలోని తెలుగువారి కోసం మూడు పుస్తకాలు ప్రచురించింది. ఈ పుస్తకాలను సెప్టెంబర్ 8వ తేదీన వై.ఎం.సి.ఎ. హాలులో జరిగిన అంతర్జాతీయ తెలుగుసంస్థ ద్వితీయవార్షికోత్సవ సభలో రాష్ట్రసాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆవిష్కరించారు. ఈ మూడింటిలో ఒకటి మారిషస్ ఆంధ్రులు. దీనిని గతంలో ప్రపంచ హిందీ మహాసభకు మారిషస్‌వెళ్ళి, అక్కడి తెలుగు వారి స్థితిగతులను తెలుసుకొని వచ్చిన దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ నేమాని రాధాకృష్ణమూర్తి రచించారు. రెండవది బర్మాలో ఆంధ్రులు. మూడవది తెలుగు పండుగలు. దీనిని విదేశాలలోని తెలుగువారికి సుబోధంగా అంతర్జాతీయ తెలుగుసంస్థ పరిశోధనోద్యోగి శ్రీ లక్ష్మీనారాయణ రచించారు. ఆవిష్కరణోత్సవానికి అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు ప్రసంగిస్తూ, 1978 ఏప్రిల్‌లో కౌలాలంపూర్‌లో జరిగే ద్వితీయ ప్రపంచ తెలుగుమహాసభకు భారతదేశం నుంచి 300 మంది ప్రతినిధులు మాత్రమే వెళ్ళతారని, వారికి అక్కడ భోజనవసతి సౌకర్యాలు మాత్రమే మహాసభవారు సమకూర్చగలరని అన్నారు. నగరంలో ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న మారిషస్ పౌరుడు శ్రీ పి సూరయ్య తెలుగులో ప్రసంగిస్తూ, మారిషస్‌లో తెలుగువారికి ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్‌నుంచి పలువురు ఆంధ్రోపాధ్యాయులను పంపాలని కోరారు. బర్మాలో తెలుగువారు గ్రంథాన్ని శ్రీ దేవులపల్లి రామానుజరావు, మారిషస్‌లో తెలుగువారు గ్రంథాన్ని మారిషస్ నుంచి ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న శ్రీ సోమన్నసోమయ్య, పండుగలు పుస్తకాన్ని శ్రీ తిరుమల రామచంద్ర పరిచయం చేశారు.

ఇందిరా పార్కుకు ప్రారంభోత్సవం :

రెండేళ్ళక్రితం టాంక్‌బండ్ కింద అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ శంకుస్థాపన చేసిన 80 ఎకరాల ఇందిరా పార్కుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సెప్టెంబరు 11వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతూ జంటనగరాల సౌందర్యాభివృద్ధికి ఐదవ ప్రణాళికకాలంలో 15 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టదలచామని, దీనికోసం బృహత్ పథకం సిద్ధమైందని అన్నారు. ఆధునిక విద్యుద్దీపాలకు కోటి ఏభై లక్షలు వ్యయమౌతుందన్నారు. బెంగుళూరులో కబ్బన్‌పార్కు లాగా ఈ ఇందిరాపార్కు అభివృద్ధి చెయదలచామని అన్నారు. అధ్యక్షత వహించిన పురపాలక శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ, నగరమధ్యంలోని కాలువలలోకి డ్రైనేజీని అక్రమంగా కలుపుతున్న వారిపై చర్య తీసుకుంటామన్నారు. వెనుకబడిన వర్గాల శాఖామంత్రి శ్రీ కె లక్ష్మీనారాయణయాదవ్, కార్మికశాఖామంత్రి శ్రీ కె అంజయ్య ప్రసంగిస్తూ ఇందిరాపార్కును పరిశుభ్రంగా ఉంచుకోడం ప్రజల కర్తవ్యమన్నారు.


77 వ స్థాపనదినోత్సవం :

ఈ శతాబ్దం ఆరంభంలో 1901లో పుట్టి ఎన్నో జాతీయోద్యమాలకు ఆలవాలమైన శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయం 77వ స్థాపన దినోత్సవంలో పాల్గొన్నందుకు నన్ను నేనే అభినందించుకొన్నాను. ఈ సంస్థ డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి వంటి విద్యావేత్తలను, కావ్యకంఠ గణపతి ముని వంటి మహావాక్పతులను గౌరవించింది. త్వరలో అమృతోత్సవం [ప్లాటినం జూబిలీ] చేసుకుంటున్నది. సెప్టెంబర్ 1వ తేదీన ఆంధ్రభాషానిలయం హాలులో జరిగిన ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ ఆవ్వా సత్యనారాయణరావు అన్నట్టు 1901లో దాని రాబడి సాలుకు 760. నేడు 27 వేలు.

ఉ ప శ్రు తి :

'సిమిటిసాబ్, ఈసారి రమ్‌జాన్‌లో చాలమంది ముస్లిం యువకులు రోజా [ఒక్కపొద్దు] చేసేటట్టున్నారే? — అన్నారు ఒక ముస్లిం మిత్రునితో. ''చరలు మండిపోతుండె. ఇహముఖా, సరసుగా అని యువకులు కూడ చాలామంది రోజా చేసేటట్టున్నారు— అన్నారు మా మాటలు వింటున్న ఒక వృద్ధుడు

— తిరుమల రామచంద్ర.



శాంతి తీరం

(18వ పేజీ తరువాయి)

వస్తాడేమోనని భయపడింది గాని ఎందుకో మరి అతనూ రాలేదు.

పండుగనాడు బయలుదేరింది మాధవి, బాబు నెత్తుకుని.

హాల్లోనే వసంత, శ్రీనాథ్, కుమార్ కూర్చుని వున్నారు. శ్రీనాథ్, కుమార్ ఏదో చర్చించు కుంటున్నారు. వసంత వాళ్ల మాటలు వింటూ బాబిగాడికి కొత్తగా కొన్న చొక్కా జేబుమీద కుందేలు బొమ్మ ఎంబ్రాయిడరీ చేస్తోంది. మాధవి హాల్లో అడుగు పెట్టగానే ముగ్గురూ ఒక్కసారి తలెత్తి ఆమెకేసి చూశారు. ఇంటిదాకా

వచ్చికూడా తన దగ్గరకు రాకుండా వెళ్లిపోవటమూ, ఈ రెండు రోజులూ రాకపోనటముతో వసంతకు అనుమానంగానే వుంది 'కుమార్ మనసులో సంగతి కనిపెట్టలేదు కదా' అని. కానీ ముగ్గురూ చూడగానే మాధవి చిరునవ్వు నవ్వింది. వసంత మనసు కుదుట పడింది. కుమార్ ఆ నవ్వుకు మైమరచి పోయాడు. శ్రీనాథ్ వాత్సల్యంగా నవ్వుతూ "రామ్మా మాధవీ" అన్నాడు. బాబు తల్లి చేతుల్లోంచి దుమికి శ్రీనాథ్ ఒళ్లోకి ఎక్కాడు.

మాధవి శ్రీనాథ్ దగ్గరగా వెళ్లి చేతికి రాఖీ కట్టింది.

శ్రీనాథ్ సంతోషంగా నవ్వాడు.

"ఈ క్షణంలో నీవేం కోరుకున్నా ఇస్తానమ్మా. చివరకు వసంతనైనా సరే" అన్నాడు వసంతవైపు కొంటెగా చూస్తూ.

వసంత చిరుకోపం నటిస్తూ చూసింది భర్తవైపు. కుమార్ గలగల నవ్వాడు.

మాధవి అరక్షణం కుమార్‌కేసి చూసి, దగ్గరగా వెళ్లి నిలబడి "మీ చేయి ముందుకు చాపండి" అంది.

కుమార్ తెల్లబోయి చూశాడు.

అతని ఒళ్లోవున్న చేతిని చనువుగా అందుకుని గుప్పిట్లో వున్న మరో రాఖీ అతనికి కట్టింది.

శ్రీనాథ్ ముందుగా వింతగా చూసినా వెంటనే హాయిగా నవ్వేశాడు. వసంత జరగవలసిందేదో జరిగిపోయినట్లుగా మామూలుగా చూసింది. కుమార్ ముఖం వెలవెలబోయింది. వెంటనే రక్తం చిందేలా ఎఱ్ఱబడింది. అతని కళ్లలో క్షణంలో నీలినీడలు వ్యాపించాయి. ఏదో తట్టుకోలేని చిత్రహింసను అనుభవిస్తున్నట్లు పళ్లు గిట్టకరుచుకుపోయాయి. తన్ను తాను కంట్రోల్ చేసుకోలేనివాడిలా చటుక్కున లేచి "క్షమించండి" అంటూ ఎవరో తరుముతూన్నట్లుగా మేడపైకి పారిపోయాడు.

మాధవికీ, వసంతకూ ఇదేం వింతగా అనిపించలేదు. మామూలుగా చూస్తూండిపోయారు. వసంత మాధవిని అనుమానంగా చూసింది. 'కుమార్ ప్రవర్తనకు ఆశ్చర్యపోదేం!' అన్నట్లుగా. ఈ తతంగమేమీ తెలీని శ్రీనాథ్ మాత్రం తెల్లబోయి చూశాడు. "మాన్ ఆఫ్ మూడ్స్!" అంటూ గొణిగాడు కూడా.

* * *

మరునాడు మాధవి వచ్చేసరికి కుమార్ వూరికి వెళ్లిపోయాడని తెలిసింది. ఏదో గొప్ప భారం దిగిపోయినట్లుగా ఫీలయింది. అయితే ఏ కల్మషమూ లేకుండా నవ్వుతూ వచ్చిన అతని మనసులో కల్లోలం రేపినందుకూ, అంతులేని అశాంతిని తోడుచేసి అంపకం పెట్టినందుకూ మాధవీ మనసెంతగానో నొచ్చుకుంది.

వసంత, మాధవి హాల్లో కూర్చున్నారు. వసంత ఏదో మాట్లాడుతోంది. మాధవి పరధ్యానంగా వింటోంది. నిజానికామె ఆలోచిస్తోందంటే సమంజసంగా వుంటుంది.

ఆ రోజు వసంత, కుమార్‌ల సంభాషణ తను వినడం తటస్థించింది. వసంత హృదయంలో తన కెలాంటి స్థానం వుందో, తన సుఖశాంతులకోసం ఆమె ఎంతగా పరితపించిపోతోందో, కుమార్ కోరిక విని తానెంత కుమిలిపోతుందోనని ఎంత ఆదుర్దా పడిందో

శాంతితీరం

తన కర్థమైంది. ఎంత స్నేహమయి! ఎంత ప్రేమమూర్తి! నిజంగా తను వసంత స్నేహానికి తగిందేనా?

ఆలోచనల్లోంచి పులికిపడింది మాధవి. హాలుకు ఎడమవైపుగా వున్న గదిలోంచి మాటలు వినిపించాయి. అది... అది... అచ్చు నరేన్ గొంతులా వుంది! కానీ... ఎక్కడి నరేన్?!

"నా భార్యా? ఆమె... రాదులెండి" అంటున్నాడు కొంచెం బాధతో నిండిన స్వరంతో.

అబ్బ! ఎంత పోలిక! పాపం భార్యరాదని చెబుతున్నాడు బాధగా.

"ఎవరే వసూ?" అంది కుతూహలంగా.

"ఇంజనీర్. ఫారిన్ రిటర్న్డ్ అట. మన నర్సింగ్ హోంకు ప్లాన్ గీసిందీ, ప్రస్తుతం దగ్గరుండి కట్టిస్తున్నదీ ఆయనే. నీవు ఎక్స్‌కర్షన్‌కి వెళ్లినప్పుడొచ్చాడు. మనింట్లోనే బస కూడా ఏర్పాటు చేస్తే వుండకుండా బయటెక్కడైనా ప్రశాంతమైన చోట గది కావాలంటే మీ అన్నయ్య చీనితోటలోని విశ్రాంతి గది ఏర్పాటు చేశారు. ఏదో మాట్లాడేందు కొచ్చినట్లున్నాడు" వివరంగా చెప్పింది వసంత.

"భార్య రాదంటున్నాడేమిటి? ఆవిడకు ఘోషానా?!"


నవ్వుతూ "ఆవిడసలు ఈ వూరికే రాలేదు. ఆలశ్యమవుతుందేమో భార్యని కూడా తీసుకురమ్మని చెప్పారట మీ అన్నయ్య వాళ్లిద్దరికీ బాగా దోస్తీ కలిసిందిలే. ఆ మహాతల్లి ఎలాంటిదోమరి ఎప్పుడడిగినా "రాదు లెండి" అంటాడట. భార్యాభర్తలకు మనస్పర్థలున్నాయో ఏమిటో" అంది వసంత.

లోనుండి ఇద్దరి మాటలూ మంద్ర స్వరంలో వినిపిస్తూనే వున్నాయి. ఆ తీయని గంభీర స్వరాన్ని మాధవి మైమరచి వింటోంది.

"రా. అలా వెళ్లొద్దాం. మళ్లీ చీకటి పడుతుంది" బయల్దేర దీసింది వసంత. మాధవి బలవంతంగా లేస్తున్నట్లుగా లేచింది.

19

వారం రోజులు గడిచాక ఒకనాటి సాయంకాలం మాధవి రాలేదు. ఆ తర్వాత కూడా వరుసగా నాలుగైదు రోజులు రావటం మానేసింది. ఒక్కోసారి ఒకటి రెండు రోజులు మానుకోవటం మామూలే గానీ ఇలా ఎప్పుడూ జరగలేదు. చూచి ఆలశ్యం కావటమేకాక ఏం జరిగిందోనన్న అదుర్దాకొద్దీ వున్నపాటున మాధవిని చూడా లనిపించింది వసంతకు. తనే వెళ్దామను కుంది. కానీ తనకు రెండ్రోజులుగా ఒంట్లో నలతగా వుంటోంది. అదీగాక ఇప్పుడు స్కూల్ టైం. లక్ష్మిని పిలిచి "స్కూల్‌కు వెళ్లి మాధవిని మధ్యాహ్నం శలవు పెట్టి రమ్మన్నానని చెప్పు. ఒంట్లో బాగా లేదనికూడా చెప్పు" అంది.




మీ పిల్లలకు అమృతం
పుష్టికరమైన ఆహారం
మీ పైరుకు అమృతం
విజయ్
పిల్లలాగానే పైరు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైరకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోష పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.
మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17-17-17, విజయ్ 14-28-14, విజయ్ 24-24-0.
ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వా కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయ బడుతున్నాయి.
విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు
ఈ క్రింది వారిని సంప్రదించండి.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028
VIJAY
MADRAS FERTILIZERS
VIJAY
COMPLEX 24-24-0
VIJAY
COMPLEX 17-17-17
VIJAY
COMPLEX 14-28-14
VIJAY
UREA-N46
MADRAS FERTILIZERS LTD

లక్ష్మి అరగంటలో తిరిగి వచ్చింది.

"ఐదు రోజులుగా స్కూలుకు రావటం లేదు శలవుచీటీ కూడా పంపలేదు అన్నా రమ్మగారూ'' అని చెప్పింది.

వసంతకు కంగారు ఎక్కువైంది. ఓపిక చేసుకుని మాధవి ఇంటికేసి తనే బయలు దేరింది.

(ఇంకా వుంది)



తృప్తి



పింగంపల్లి సూర్యకుమారి

(గత సంచిక తరువాయి)

"ఓసే రంగి! వూరుకోయే. నాను తాగినా నంటే మడిసిని కానన్నయిసయం తెలిసీ నన్ను తొత్తు కొడుకుని సేత్తావుగందా! యిదో యిటు సూడే, మనకేంది లోటు సెప్పు? ఈ పొద్దు పేటుపారము మీన సింత కాయలు అమ్మినా ననుకో, మాపిటేల సెంటరుకాడ కూకుంటే, ఏ పెద్దోల్ల కాలి బూటన్నా మాలీసు సేసుకోవచ్చు రేపిటేల ష్టేసినికి లగెత్తి, ఆడ నిఫూయేత్తే, యే దొరబాబు పెట్టన్నాకూలికిమోత్తా! యిట్టా వత్తుండ డబ్బుతో తిని తాగి దరిజేగాతిరిగేత్తే యిట్టీరోజు గడిసిపోద్ది. లేని రోజంటావా. కడుపులో కాళ్లెట్టుకుని తొంగుంటే. ఆకాశంలో సెందురుడు యించక్కా, అందంగా అగుపిత్తాడు, నాదానివి గదూ? వూరుకోయే రంగే!"

చింత చెట్టు క్రింద, మోకాళ్ళలో తల పెట్టుకొని వెక్కి వెక్కి ఏడుస్తున్న చింపిరి బట్టల ఆడమనిషిని, భర్త కాబోలు సముదాయించటానికి ప్రయత్నిస్తున్నాడు.

వాళ్ళు వున్నది దాదాపు మూడు నాలుగు వందల గజాల కాళీ ప్రదేశం. అక్కడక్కడ రకరకాల చెట్లు జాట్లు విరబోసుకున్నట్లు, దట్టమైన ఆకులతో గుబురుగా వున్నాయి. ఆ చెట్ల మధ్య బొమ్మరిళ్ళలా తమాషాగా కట్టుకొన్న పాకల్లో, అదోతరహా మనుష్యులు వుంటున్నారు. ఆ ప్రదేశం రోడ్డువారగా వుంది.

ఆ రోడ్డు పక్క కాస్త ఎత్తుగా వున్న చోట, ఓబడ్డీకొట్టు పక్కగా, చిన్న బల్ల మీద కూర్చున్న గుర్నాధంగారు, ఆ దరిద్ర రాముడి నోటివెంట వచ్చిన మాటలకి, ఒక్కసారిగా అదిరిపడ్డట్టయ్యారు.

గుర్నాధంగారి అదృష్టమో, దురదృష్టమోగానీ, ఆయన వచ్చేసరికి బ్రాకెట్టు కొట్టు కట్టేసి వుంది, పక్క కొట్టులో వున్న వ్యక్తిని అడిగితే 'అంతకు అరగంట క్రితమే పోలీసులు వస్తున్నారని తెలిసి వాళ్లు కొట్టు మూసేసి వెళ్లిపోయారని' చెప్పాడు.

గుర్నాధంగారికిమొదట చాలానిరుత్సాహం అనిపించింది. కొద్ది సేపటికి అయినా వాళ్లు తిరిగి వస్తారేమో అనే ఆశతో, జీవితంలో ఏమిటేమిటో సాధించాలనే వెర్రి తపనతో పక్కనే వున్న బల్ల మీద చతికిల బడ్డారు.

అరగంట నుంచి ఆ చెట్టుకింద వాళ్ళ వేషభాషల్ని పీకలవరకు తాగి భార్యని యిష్టం వచ్చినట్టు కొట్టి, తిరిగి అనునయిస్తున్న ఆ మనిషి ప్రవర్తనని గమనిస్తూ కూర్చున్నారు. బ్రాకెట్టు వాళ్లు అయితే రాలేదుగానీ, ఆ వ్యక్తి మాటలతో గుర్నాధంగారి ఆవేశం క్రమంగా చల్లబడి, వివేకం లాంటిది ఆయన వెన్ను చరిచి హెచ్చరించటం మొదలుపెట్టింది.

'తాను అరగంట క్రితం చేసిన పని ఏమిటో, ఏం చేయాలని యింత దూరం వచ్చారో తలుచుకోగానే ఆయన మనసు పశ్చాత్తాపంతో దహించుకు పోతున్నట్టనిపించింది. భయంతో వణికి పోయింది. సిగ్గుతో, అభిమానంతో కృంగిపోతున్నట్టయింది.

ఎలా యింటికి చేరుకున్నారో కూడా ఆయనకే తెలియదు.

ఈ పదిరోజుల నుంచి సుశీలమ్మ భర్త మనసులో చెలరేగే అశాంతిని, వో కంట గమనిస్తూనే వుంది. ఆయన యింటికి ఆలస్యంగా రావటం ఎవర్నీ పలకరించక పోవటం, ఒంటరిగా పడుకొని దీర్ఘంగా ఆలోచించటం...యివన్నీ ఆవిడ దృష్టి నుంచి –దాటిపోలేదు యిప్పుడు కూడా ఏదో పోగొట్టుకున్న మనిషిలా భర్త రావటం గమనించి, గ్లాసుతో నీళ్లు తీసుకొని గది లోకి వెళ్లింది. ఆయన మంచానికి అడ్డంగా పడుకుని వున్నారు.

"మంచినీళ్ళు!" దగ్గరగా వచ్చి పలకరింపుగా అంది.

ఆయన పుడెక్కి వస్తున్న కళ్ళు విప్పా

ఆ తర్వాత లేచి వరాసంగా స్నానం అందు కున్నారు.

"ఎంత మొత్తుకున్నా నాకు కంఠ శోష మిగులుతోంది. అందుకే నాలుగు రోజుల క్రితం, రెండోదాని చేత మీరు రాసినట్టు, పెద్దదానికి 'రమ్మని' ఉత్తరం రాయించాను!" సుశీలమ్మ ఖాళీగ్లాసు అందు కుంటూ సాధింపుగా అంది.

గుర్నాథంగారు మరోసారిఉలిక్కిపడ్డట్టు చూసారు.

"ఎంతపని చేసావు సుశీలా!" అన్నారు భారంగా.

ఆ ఒక్క మాటతో "ఆ పని నేను చేయలేకేనా వూరుకున్నాను" అన్న భావం స్ఫురించినట్టయింది ఆవిడకి.

"నారు వేసినవాడూ నీరు పోయకపోడు లెండి" అంది సమర్థింపుగా.

"కానీ, సుశీలా! ఆ భగవంతుడే, పరి స్థితులను ఎరగా వేసి మనిషి పతనానికి కూడా అడ్డదారి చూపిస్తాడు." అన్నారు వేదనగా.

ఆయన మాటలు సుశీలమ్మకి ఏమాత్రం అర్థం కాలేదు.


"పోనీండి! అనుకున్నవి అనుకున్న ట్టుగా ఎప్పుడూ జరగవు. రేపటికి కావల సిన సరుకులన్నీ పెద్దాడితో తెప్పించాను!" అంది తన ధోరణిలో.

"సరుకులా? నేను డబ్బులు యివ్వ లేదుగా?" ఆయన తెల్లబోయి చూసారు.

"నాది సన్నది కాశికాయ గుళ్ల గొలుసు వుంది కదా? ఎన్నాళ్లనుంచో కాంతమ్మ గారికి దానిమీద మక్కువగా వుందట. ఆవిడే దాన్ని కొనుక్కున్నారు."

గుర్నాథంగారు క్షణకాలం అవాక్కయి పోయారు. ఆ వెంటనే ఆయన మొహం సిగ్గుతో బాధతో కృంగిపోయినట్టయింది.

"ఇన్నేళ్లలో ఒక్కరోజు అయినా నిన్ను సంతృప్తిగా సంతోషపెట్టిన రోజు గుర్తు రావటంలేదు సుశీలా! కనీసం నీ చేతులకి వో జత గాజులు అయినా చేయించలేని నిర్భాగ్యుణ్ణి. ఏదో అది మీ పుట్టింటివాళ్లు పెట్టింది. ఏ శుభకార్యాలకి అయినా వెళ్లే టప్పుడు, మెడలో పచ్చగా నిండుగా కని పించే వస్తువుని అమ్మేశావా?" అన్నారు


చేసిన పరీక్షల వలన తేలింది...
రుచికీ,
విటమిన్లకూ, పుష్టికీ
బిస్కట్ అంటేనే ఇది
బ్రిటానియా
గ్లూకోజ్-డి
బ్రిటానియా గ్లూకోజ్-డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే. విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్-డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనివి కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది!
బ్రిటానియా గ్లూకోజ్-డి-తియ్యటి రుచితో కూడిన శక్తి!
అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.
బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి
BRITANNIA
Glucose
BRITANNIA
Glucose-D
ఇప్పుడు ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో
లింటాస్-B3C.GL-10-140 TE

బాధగా కణతలు రుద్దుకుంటూ.

భర్త మొహం చూడగానే ఆవిడకి జాలేసింది. చప్పున దగ్గరకొచ్చి, చెదిరిన ఆయన జుట్టు ఆప్యాయంగా సవరించింది.

"ఎంత పిచ్చివారండీ మీరు! ఆ నగల్ని చూసుకోగానే మన కడుపులు నిండిపోతాయా? మన సమస్యలు తీరిపోతాయా" అంది అనునయంగా.

"అది కాదు సుశీలా!" ఆయన ఆరాటంగా ఏదో చెప్పబోయారు

"చాల్లెండి. ఇంక నాకేం చెప్పవద్దు. చూడండి! మొహం పీక్కుపోయి ఎలా వున్నారో? ఈ మాత్రం దానికేనా, ఇంత

పాడుచేసుకొని ఈ పది రోజుల నుంచి పిచ్చి మనిషిలా తయారయ్యారు'' అని విరు కోపంగా చూస్తూ సుశీలమ్మ అక్కడినుంచి వెళ్ళిపోయింది.

ఈసారి గుర్నాథంగారికి ఆవిడ ఎంద లింపులో చిరాకు, కోపం, సాధింపు లాంటివి కనిపించలేదు. ఆ అనునయానికి, ఈ పది రోజులుగా తను పోగొట్టుకున్న మనశ్శాంతి తిరిగి లభించినట్టు స్థిమిత పడ్డారు

ఆ రాత్రి భోజనానికి వెళ్ళబోయే ముందు గుర్నాథంగారికి హఠాత్తుగా డబ్బు విషయం గుర్తుకొచ్చింది. ఒక్క క్షణం పాముని జేబులో పెట్టుకున్నట్టు వణికి పోయారు. ఆ డబ్బు యింకా తన దగ్గరే వుంటే తన పతనాన్ని మరో విధంగా ప్రోత్సహిస్తుందోనని భయపడిపోయారు. దాదాపు అంపినట్టుగా పిలిచి భార్య చేతికి డబ్బు యిచ్చి 'జాగ్రత్తగా వుంచమని' హెచ్చరించారు.

* * *

తెల్లవారితే ఉగాది!

పండుగ రోజుకి గుర్నాథంగారి అల్లుడు కూడా వచ్చేశాడు. చీకటితోనే అందరి తల స్నానాలు మొదలయ్యాయి. గుర్నాథంగారి మూడో కూతురు తడిటల తుడుచుకుంటూ స్నానానికి తండ్రిని పిలవడానికి వచ్చింది.

కూతురు కట్టుకున్న తెల్లపూల వోణీ వైపు ఆయన ఆశ్చర్యంగా చూశారు. ఆచీర సుశీలమ్మది. క్రిందటేడు యిదే పండుగకి ఆయన దాన్ని ఆవిడకోసం తెచ్చారు. ఆవిడ ఈ చీర ఎక్కువగా వాడిన గుర్తు కూడా లేదు. ఒకవేళ కట్టినా చాలా పొదుపుగా వుంచుకుంటుంది. అందుకే ఏడాది అయినా కళ మాసిపోకుండా కొత్తచీరలా బావుంది. అయితే కొంగుపట్టి ఒకటి రెండు చోట్ల చినుగు పడినట్టు మాత్రం ఆయనకిగుర్తు!

''అమ్మే ఈ చీర వోణీలుగా చేసింది నాన్నా! ఇది మరో రెండు నెలలవరకు నేను జాగ్రత్తగా వాడుకుంటాను. అప్పటికి నా మిషను పూర్తి అవుతుందికదూ? ఈలోపల అమ్మ చెల్లాయికి కూడా పనిట వేయిస్తుంది అప్పుడు యిది దానికి యిచ్చి, చినుగు పట్టింది నేను యింట్లో వాడుకుంటాను.''

తండ్రి కళ్ళలో కదిలే ప్రశ్నకి సంజాయిషీగా సంబరంగా చెప్పింది ఆ పిల్ల.

ఆయన 'అలాగా' అన్నట్టు తల పంకించి పెరటివైపు వెళ్ళారు! ఆ తర్వాత స్నానం పూర్తిచేసి ముందు గదిలోకి రాబోతూ ఆగిపోయారు. పెద్ద కొడుకు ఏదో ఎస్సుతో కుస్తీ పట్టటం కనిపించింది.

''ఏమిట్రా వాసూ అది?'' అంటూ అడిగారు.

''పెన్ను నాన్నా! రెండో అక్కయ్య పాత డొక్కు పెన్ను. పెద్దబావగారు బాగు చేస్తానని చెప్పారు.'' తలెత్తకుండానే ఆ పెన్నుతో పోట్లాడుతూ సమాధానం యిచ్చాడు.

ఒక్క క్షణం ఏం మాట్లాడాలో ఆయనకి తోచలేదు.

ఆ రోజులో కరిగిపోయిన కాలం గిర్రున కదిలిపోతోంది.

మధ్యాహ్నం మూడు గంటలవేళప్పుడు ఆఖరి కొడుకు వో పుస్తకం తీసుకొచ్చి అంకెల భాగాహారం లెక్క అర్థంకావటం లేదని

తృప్తి

తండ్రిని అడిగాడు కొడుకు చేతిలోవున్న పచ్చ పెన్సిల్ ముక్క చూసి "ఎక్కడిదిరా యిది ?" అని అడిగారు.

"అన్నయ్య బండ పెన్సిల్ నాన్నా! వాడికి అంత పెద్దది అవసరం లేదటగా! నన్ను సగం విరుపుకోనిచ్చాడు. నువ్వు కొనవద్దులే నాన్నా! యిదే బోలెడన్ని రోజులు వస్తుంది నాకు !" కళ్ళు చక్రాల్లా తిప్పుతూ తన చిన్నారి చేతుల్తో అనున యిస్తున్నట్టుగా గారంగా తండ్రి గడ్డం పుచ్చుకుని అటు యిటు కదిలిస్తూ ముద్దుగా చెప్పాడు.

గుర్నాథంగారికి నోట మాట రాలేదు.

ఉదయమే సుశీలమ్మ 'ఖర్చులకి వుంచండి' అంటూ నాలుగు రూపాయలు ఆయనకి యిచ్చింది. ఆ డబ్బుతో చిన్న కూతురికి పుస్తకం వస్తుందేమో అని పిలిచి అడిగారు.

"ఎగ్జామ్స్ ఎలానూ దగ్గర కొచ్చాయి కదు నాన్నా! యిప్పుడు ఫుల్ రేటుపెట్టి కొత్త పుస్తకం తీసుకొన్నా రేపు అమ్మేటప్పుడూ వాళ్ళు ఆఫ్‌రేటుకికూడా తీసుకోరు. ఈ నాలుగు రోజులు మా ఫ్రండ్ పుస్తకంతో చదువుకుంటాను" అని చెప్పింది.

ఈ ఆర్థిక పరిస్థితుల్ని జయించలేని తన అసమర్థతకో లేక తన నిస్సహాయతని అర్థం చేసుకొన్న పిల్లల అవగాహనకో, ఆయన హృదయం సిగ్గుతో బాధతో ముడుచుకుపోయినట్టయింది.

నీళ్ళు నిండిన కళ్ళతో చప్పున ఆ పసివాడిని గుండెలకి హత్తుకుని, ఆర్తిగా ముద్దు పెట్టుకున్నారు.

యిన్ని విషయాల మధ్య, ఆయనకి మరో సంగతి తెలియకపోలేదు. నెలరోజుల క్రితం విరిగి మూలపడిన భార్య ముక్కుపుడక తన మనవడి- చిటికినవేలికి ముద్దుటుంగరంగా రూపుదిద్దుకుంటుందని గ్రహించారు.

ఆ రోజు ఆఫీసరుగారు రమ్మన్న సంగతి గుర్నాథంగారికి గుర్తుకు వచ్చింది. కొడుక్కి లెక్కలు చెప్పి పంపించి, బట్టలు వేసుకొని బయలుదేరారు. తలుపుమూల వున్న చెప్పులు వేసుకోబోతూ ఒక్కక్షణం ఆగారు! వూడ్చిన చెత్త పక్కగా వుండచుట్టిన కాగితాలు తీసి విప్పారు. అవి చూస్తూనే ఆయన ఒళ్ళు జలదరించి నట్టయింది. వెంటనే వాటిని ముక్కలు చేయబోయారు.

"అయ్యో! అదేమిటండీ? లాటరీ టిక్కెట్లులా వున్నాయి !" అప్పుడే లోపలి కొచ్చిన సుశీలమ్మ కంగారుగా అడిగింది.

"అవును !" అంటూనే చిన్న చిన్న ముక్కలుగా చించేసారు.

"నిన్ననే డ్రా !... అంటే... ఫలితాలు ఈరోజో రేపో వేయొచ్చు. అయ్యయ్యో!" అంటూ ఆవిడ లబలబలాడింది.

"మన ఫలితాలు యింకా దారుణం సుశీలా!" అంటూ గుర్నాథంగారు తిరిగి మంచంమీద కూలబడి తిరిగి ఆ కాగితం ముక్కలకి అగ్గిపుల్ల వెలిగించేశారు.

సుశీలమ్మకి భర్త ధోరణి అర్థంకాలేదు. ఆయన నిన్న జరిగిన సంఘటన అంతా వివరంగా చెప్పారు. భార్య కూడా క్షణకాలం విస్తుపోయింది.

"జరిగినదేదో జరిగిపోయింది! వాళ్ళ డబ్బు పూర్తిగా యిచ్చేసే వాళ్లంగా! ఎందుకంత తొందరపడి వీటిని మసి చేశారు!" సుశీలమ్మ కాస్త అసంతృప్తిగా, సాధింపుగా అంది.

ఆయన వేదాంతిలా, గంభీరంగానవ్వారు. "పిచ్చిదానా! ఈలక్షలు, లక్ష్యాలుమనకి వద్దు. అవి తెచ్చే ఆడంబరాలు, అతిశయాలు అనర్థాలు అసలే వద్దు. పరిస్థితుల ధాటికి తట్టుకొనే శక్తిని యిచ్చే తృప్తిని మించిన సంపద మరేదీ మనకి వద్దు!" అన్నారు నిశ్చలంగా.

ఆయన మాటల్లోని దృఢ విశ్వాసం, ఆవిడ అసంతృప్తిని మంచులా కరిగించేసి నట్టయింది. గుర్నాథంగారికి ఎందుకో ఎన్నడూ లేనంత నిశ్చింత కలగసాగింది. పచ్చగా, నిండుగా, పిల్లలతో కళకళలాడుతున్న ఆ వాతావరణాన్ని విడిచి ఎక్కడికో దూరంగా వెళ్లాలని అనిపించలేదు. అందుకే ఆఫీసరుగారి యింటికి వెళ్లే ప్రయత్నం విరమించుకున్నారు.

ఆ రాత్రి గుర్నాథంగారు పెరట్లో పడక కుర్చీ వాల్చుకుని, దానిలో వెనక్కివాలి పడుకున్నారు. కట్టుకున్న భార్య దగ్గర నుంచి, కన్న బిడ్డల వరకు... వాళ్ళు చూపించిన సామరస్యం తలుచుకొంటుంటే, ఆయన మనసు ప్రఫుల్లమవసాగింది.

'ఏవేవో అవసరాలు తన ప్రాణంమీద కొచ్చి, విరుచుకు పడుతున్నాయని భయపడ్డాడుగానీ అవి సరిపెట్టుకోలేనివిమాత్రం కావన్నమాట. హఠాత్తుగా గుర్నాథంగారికి నిన్న చింతచెట్టుక్రింద తను చూసిన దంపతులు గుర్తుకొచ్చారు. ఆ వెంటనే ఆఫీసరు ఆయన భార్యకూడా కళ్లముందు కదిలారు.

'జీవితం విలువ తెలియని వాళ్ళు ఒకరు, తెలిసీ నిర్లక్ష్యం చేసేది మరొకరు. ఒక్కో మెట్టు పైకి రావాలన్న ఆలోచన వుండదు. క్రిందివాళ్ళకి. పర్వతంలా ఒకేసారి పెరిగిపోవాలన్న ఆశ పెద్దవాళ్ళకి.

కానీ, అటు క్రింది వాళ్లని అనుసరించలేక, యిటు పైవాళ్లని అందుకోలేక ఆర్థిక పరిస్థితుల వత్తిడికి నలిగిపోయేది తనలాంటి మధ్యతరగతి మనిషి' ఆ లోపం ఎక్కడ వుందో యిప్పుడు ఆయనకి పూర్తిగా అర్థమవుతోంది. ఆయన మనసు దానికి పరిష్కారాన్ని కూడా ఆలోచించింది.

'పెద్దకూతురు పెళ్లికి తీసుకున్నలోను యింకా పూర్తిగా తీరనేలేదు. రెండో కూతురి పెళ్లి ఎలా చేయాలా అని నిన్నటి వరకు మదనపడేవారు. కానీ, ఈరోజు అలా కాదు. తిరిగి లోను తీసుకుని ఆ సంబంధమే ఖాయపరుచుకోటానికి గుర్నాథంగారు నిశ్చయించుకున్నారు.

'ఎలా లేదన్నా మరో ఐదేళ్ళ వరకుతనకి సర్వీసు వుంది. అప్పటికి ఈలోన్లు పూర్తిగా తీర్చివేయగలడు! యింకా తన రెక్కల్లో శక్తి వుంది. శ్రమపడి మిగతాపిల్లల బాధ్యత కూడా సక్రమంగా నెరవేర్చగలడు. కొడుకుల్ని చదివించగలడు. చదివించలేక పోయినా బాధలేదు. తన బిడ్డలకి పరిస్థితుల్ని అర్థం చేసుకోగల జ్ఞానం వుంది' అనుకున్నారు.

ఆ వూహ రాగానే, గుర్నాథంగారు నిశ్చింతగా నిట్టూర్చారు!

గమనిక

గేయాలు పంపేవారు వాటిలో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

వా ర ఫ లం

—మహేష్—

14–10–1977 శుక్రవారం మొదలు
20–10–1977 గురువారం వరకు

మేషం:— ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యాపారాలలో నష్టం వస్తుంది. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాలలో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు :— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారంఆఖరులో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. పాటివారిలో గౌరవం లభిస్తుంది.

మిథునం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు :— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పాటివారితో వాదప్రతివాదాలు తగవు. భాగస్వాములతో చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

సింహం:— మీ మంచితనమే మీకు ఇబ్బంది కలిగించగలదు. పాటివారిలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు :— పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

28-10-'77
సంచికలో
కొత్త సీరియల్
ప్రారంభం!

తుల :— రావలసిన డబ్బు అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో పాటివారిపోటీ పెరుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— ప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో పాటివారి పోటీ తగ్గుతుంది. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

ధనుస్సు:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు :— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం:— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుండదు. నూతన విషయాలను తెలుసుకొంటారు.

కుంభం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారంఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు :— బంధుమిత్రులను కలుసుకొంటారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.


మీనం:— వృత్తివ్యాపారాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు :— ఆరోగ్యం బాగుంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

అవీ...ఇవీ...అన్నీ

ప్రవాసాంధ్ర భారతి

మైసూరు, బెంగుళూరు, మద్రాసు మొదలైన పరరాష్ట్ర ప్రాంతాలలో ఉండే సాహిత్యాభిలాషులు ఇరవైమంది చేరి పై సంస్థను స్థాపించుకొన్నారు. ముఖ్యంగా సాహిత్య, సాంస్కృతిక విషయాలమీద సదస్సులను జరపడం, అచుంబితాలైన విషయాలను గురించిన గ్రంథాలను ప్రచురించడం పై సంస్థ ముఖ్యఆశయాలు. పై సంస్థకు అధ్యక్షులు సంగీత సాహిత్య మర్మజ్ఞులు డా. రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు, కార్యదర్శి డా. ఆర్వీ యస్. సుందరం కోశాధికారి డా. శివలంకరామచంద్రమూర్తి, సంచాలకుడు శ్రీ కె విద్యాసాగర్.

11—9—77 తేదీనాడు మైసూరులోని కన్నడ అధ్యాయనసంస్థ సభాభవనంలో ప్రవాసాంధ్ర భారతి వారు జానపదసాహిత్యసదస్సు ను జరిపారు. బెంగుళూరు విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధ్యక్షులు డా. తంగిరాలసుబ్బారావు 'కాటమరాజుకథలు —కొన్ని భాషావిశేషాలు అనే విషయాన్ని గూర్చి మాట్లాడారు డా. ఎస్.ఎస్ దక్షిణామూర్తి తెలుగు —హిందీ సామెతలను గురించి డా. ఆర్వీయస్. సుందరం జానపదులపనిపాటలను గురించి ప్రసంగించారు. ఆనాటి సభకు అధ్యక్షత వహించిన వారు తెలుగు మాతృభాషగా కలిగి, కన్నడ ఆచార్యులుగా విశ్రాంతులైన ప్రొ. కె.వెంకటరామప్పగారు.



వర్తమానం

యిందూరు భారతి, తొమ్మిదవ ప్రచురణ వర్తమానం కవితా సంపుటి మా కార్యాలయం చేరింది. రచన: శ్రీ డి. వి. సుబ్బారావు 60 పేజీలు గల ఈ పుస్తకం వెల మూడు రూపాయలు ప్రతులకు: యిందూరుభారతి. అశోక్‌వీధి, నిజామాబాద్

తెలుగు వెలుగు

భారత్ హెవీఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రామచంద్రపురం, హైదరాబాదు సాహితీసంస్థ శ్రీ ఆకెళ్ళ అచ్యుతరామం అధ్యక్షతన వెలువరించిన తృతీయ విశేషసంచిక. ఈ సంచికలో పలువురు ప్రముఖులు వ్రాసిన కవితలు, వ్యాసాలు, కథలు ఉన్నాయి. 44 పేజీలు, వెల తెలియదు వివరాలకు తెలుగు వెలుగు [రిజిస్టర్డ్], బి హెచ్ ఇ ఎల్ రామచంద్రపురం, హైదరాబాదు—32.

డాక్టర్ సాహిబ్ కె. మిత్రా విద్యావిషయిక పరిశోధన, శిక్షణలకు సంబంధించిన జాతీయ మండలికి డయిరెక్టరుగా ఆగస్టు 19 నుంచి నియమింపబడ్డారు.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



దేనితోనూ సరిపోల్చలేని ఆ లావణ్యం.
మృదువైన. సుకుమారమైన. సహజ సౌందర్యం.
LUX
అవునుమరి ! లక్స్ సుప్రీమ్‌తో మీలావణ్యం తొణికిసలాడుతుంది, మీలో కలిగే అనుభూతి అదే, మనోహరమైన పరిమళం. సమృద్ధియైన, మెత్తటి నురుగు. మీ చర్మంపై పట్టులాగా మెత్తగా పరుచుకుంటుంది. లక్స్ సుప్రీమ్‌లోని బ్యూటీ క్రీమ్ మీ లావణ్యానికి కోమలత్వాన్ని, మృదుత్వాన్నీ, సహజ సౌందర్యాన్నీ ఇస్తుంది.
LUX
SUPREME
పేరు తిరిగి ఇంక మరేదీ వాడలేరు